విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ అభివృద్ధి పనులలో కలిసి పని చేయకూడదా అంటూ పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు.కలిసి పనిచేయడం తప్పులేదు కానీ అది ఆ అభివృద్ధికి కృషిచేసిన వారికికాకుండా అధికారం చెలాయిస్తున్న వారిఖాతాలో వేసుకుంటున్న వైనం ఎంపి గుర్తెరగాలి. ఉదాహరణకు కనకదుర్గమ్మవారధి, బెంజ్‌సర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణం ఘనత మాదే అని పాలకపార్టీ ప్రచారం చేసుకుంటు న్నది నిజంకాదా?మీరుకలిసిపనిచేస్తున్న అధికారపార్టీనేతల నేపథ్యం, విలువ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. ఏ పిట్టలదొరకు టికెట్ ఇచ్చినా అభ్యంతరం లేదంటున్నారు. పార్టీ జెండా లేకపోతే అందరూపిట్టలదొరలే? మీ మీదకొవిడ్ నిబంధనలు ఉల్లంఘించారన్న నెపంతో కేసు నమోదు చేసింది నిజంకాదా? పెద్దవారైనా,చిన్నవారైనా ఇచ్చిన గౌరవం నిలుపుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఉపాధ్యాయ బదలీల్లో కౌన్సెలింగ్ చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం టీచర్లబదలీలు చేపట్టింది. దీనిలో భాగంగా అప్లికేషన్స్ ప్రక్రియ,పాయింట్స్‌పై అభ్యంతరాలు స్వీకరణ పూర్తిచేసింది. తర్వాత ఫైనల్ సీనియారిటీ లిస్ట్స్ విడుదలచేయడం, వెబ్‌ఆప్షన్స్ ప్రక్రియచేపట్టాల్సి ఉంది.వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ కంపల్సరీ బదలీకి అవుతున్న ఉపాధ్యాయులకు కష్టంతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ఎందుకంటే టీచర్ల బదలీలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా జరుగుతున్నాయి. సాధారణంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు మూడువేలకు పైగా సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఖాళీలు ఉంటున్నాయి. ఈ తరుణంలో తప్పనిసరి బదలీ కావాల్సిన ఎస్జీటీ టీచర్స్‌వెబ్ ఆప్షన్స్ ద్వారా మూడువేలకుపైగా ఇవ్వడం తలకిమించిన భారం అవుతున్నది. దీంతో సగటు ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి, మానసిక ఆందోళనకు, ఆవేదనకు గురవుతున్నారు.

-వాసిలిసురేష్, నెల్లూరుజిల్లా

### ఆర్థికవృద్ధిరేటు గతంకంటే ఎక్కువే!

జాతీయ గణాంక కార్యాలయం గత ఆర్థిక సంవత్సరంలో మన దేశ ఆర్థికవృద్ధి రేటు ఏడు శాతంగా ఉంటుందని వేసిన అంచనాలకు మించి 7.2 శాతం వృద్ధిని సాధించిందని, అంతేకాకుండా మనదేశం ప్రపంచంలోనే అత్యంత వేగవంత వృద్ధిని నమోదు చేస్తున్న వర్ధమాన దేశంగా మారిందని ఇటీవల విడుదలచేసిన అధికారగణాంకాలు స్పష్టంచేశాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు డోకాఉండదని ధీమా వ్యక్తం చేశారు.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

# అంతులేని ప్రమాదాలు..అడ్రస్‌లేని 'భద్రత'

**ప్రమాదాల నివారణకు పటిష్టమైన తక్షణ చర్యలు అవసరమని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2011-2020 వరకు అంతర్జాతీయరోడ్డు భద్రతా కార్యాచరణ దశాబ్దంగా ప్రకటించి కొన్ని కార్యక్రమాలు చేపట్టింది. వివిధ శాఖల మధ్య సన్నిహిత సమన్వయసహకారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పక్షాల క్రియాశీలభాగస్వామ్యం ద్వారా ఈ ప్రమాదాలకు చాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్, నెదర్లాండ్స్ తదితర దేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చట్టాలను కఠినంగా అమలు చేస్తూ ప్రమాదాలను చాలావరకు నియంత్రించగలిగారు. ప్రమాదాలకు గురైనవారు మృత్యువాతపడకుండా సకాలంలో వైద్యసహాయం అందించేలా స్వీడన్‌లో 1997లో ప్రారంభించిన 'విజన్ జీరో' లక్ష్యసాధనలో చాలావరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు. కానీ భారత్‌లో మాత్రం మరణాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది.**

దామెర్ల సాయిబాబా

రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగివస్తాడనే నమ్మకం లేకుండాపోతున్నది. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. ఆ రహదారులే మృత్యువుకు చిరునామాలుగా మారుతుంటే ఏమని చెప్పుకోవాలి? దేశంలో ప్రతి యేడాది దాదాపు లక్షాయాభైవేల మందికిపైగా మృత్యువాతపడుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. రోజూ సరాసరి 1130 ప్రమాదాలు జరుగుతుంటే 422 మంది మరణిస్తున్నారు. ప్రతి గంటకు జరుగుతున్న 47ప్రమాదాల్లో 18 మంది మరణిస్తున్నట్లు అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. 2021 సంవత్సరంలో మొత్తం నాలుగు లక్షల పన్నెండువేలకుపైగా ప్రమాదాలు జరిగితే దాదాపు లక్షాయాభైనాలుగువేల మంది మృత్యువాతపడ్డారు. మరో మూడు లక్షల ఎనభైఐదువేల మంది వరకు క్షతగాత్రులయ్యారు. ఇక 2022 సంవత్సరంలో నాలుగు లక్షలకుపైగా ప్రమాదాలు జరిగితే లక్షాయాభైఐదువేల ఆరువందల మందికిపైగా అసువులు బాశారు. ఇలా ప్రమాదాల్లో మరణించేవారి సంఖ్య, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య వింటుంటే ఆవేదనేకాదు ఆందోళన కలుగుతుంది. ఇక దేశంలోనే ప్రమాదాల్లో తెలుగురాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. ప్రమాదం జరగని రోజంటూ లేకుండాపోతున్నది. తాజాగా మొన్న గురువారం తెల్లవారుజామున తిరుపతి సమీపంలో ఏర్పేడు మండలం మేర్లపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ కుమారుడు ఐదేళ్ల మనవరాలు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామానికి చెందిన ఆ కుటుంబం పిల్లలకు పుట్టెంట్రుకలు తీయించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది.ఇక ఖమ్మం జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇంకో ముగ్గురు చనిపోయారు. హైదరాబాద్ నుండి వైరామండలంలోని స్వగ్రామం ముప్పలమడుగు వెళ్తుండగా మరో కొన్నినిమిషాల్లో సొంత ఇంటికి చేరుకుంటున్న సమయంలో ప్రమాదానికి గురై దంపతులతోపాటు ఐదేళ్ల కుమారుడు కూడా మృతిచెందాడు. ఇక రంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు మృతిచెందారు. పెనుబల్లి మండలం పిఎం బంజర వద్ద జరిగిన లారీప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లాడవద్ద జరిగిన ఆటో ప్రమాదంలో పద్నాలుగేళ్ల చింతలపల్లిసాయి ప్రాణాలు వదిలాడు. మొన్న ఒకటే రోజు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ప్రమాదాల్లో పదిహేను మందికిపైగా మరణించగా మరో డజన్ మందివరకు గాయపడ్డారు. అంతకుముందు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ సమీపంలో జరిగిన ప్రమాదంలో సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన నలుగురు అన్నదమ్ములు మృతిచెందారు. ఇక పటాన్ చెరువు దగ్గర మరో ప్రమాదంలో కాళ్లపారాణి ఆరకముందే పెళ్లికూతురుతోసహా మరొక మహిళ ప్రాణాలు కోల్పోయారు. అయితే ప్రమాదాల నివారణకు అడపాదడపా ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఎవరైనా ముఖ్యులు చనిపోయినప్పుడు పెద్దసంఖ్యలో పేదప్రజలు, కూలీనాలిజనాలు రహదారి ప్రమాదాలకు గురై మరణించినప్పుడు ఈ రోడ్డు ప్రమాదాల గూర్చి చర్చించడం, చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోయింది. అధికశాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనంలో తేలింది. కొందరు డ్రైవర్లు మద్యంసేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల కూడా ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. మరోకపక్క రహదారుల్లో మద్యంషాపులు పెట్టి అమ్మేందుకు పాలకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. దీనివల్ల పాలకులు ఆశించిన మేరకు ఆదాయం పెరుగుతుండవచ్చు కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఒకరు కాదు, ఇద్దరు కాదు పదులు, వందలు కాదు, వేలసంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ పదేళ్లలో పది, పది హేను లక్షలమంది మృత్యువాతపడ్డారంటే ప్రమాదాలు ఏస్థాయిలో ఉన్నాయో, ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నాయో చెప్పకనే చెబుతున్నాయి.

### ఒక్క మాట

కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంతఊరట కల్పించినా ఆలోటు తీర్చలేం, పూడ్చలేం. ప్రమాదాలకు గురై అసువులు వీడిన వారి శవాలను తీసుకువెళ్లే ఆర్థికస్తోమత లేక బంధువులు అక్కడికక్కడే ఖననం చేసిన సంఘటనలు కోకొల్లలు. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోని వారెందరో ఉన్నారు. ఈప్రమాదాల నివారణకు పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడంలేదేమోననిపిస్తున్నది. రోడ్డురవాణా విభాగంలో ఎన్ని చర్యలు తీసుకున్నా దళారుల ప్రమేయాన్ని పూర్తిగా నిరోధించలేకపోతున్నారు. ప్రభుత్వ విధానంలోనే ప్రజాసంక్షేమం కంటే ఆదాయమే పరమార్థంగా ఉన్నదేమోననిపిస్తున్నది. ఎవరు ఎలా పోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా,ఎన్నిలక్షల కుటుంబాలు వీధినపడినా ధనార్జనే ధ్యేయంగా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు నిబంధనలు ఉల్లంఘించినా, కాలం చెల్లిన వాహనాలతో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఇష్టానుసారంగా తిప్పుతున్నా తమకు డబ్బుకడితే చాలన్నట్లు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే, మహాఅయితే జరిమానా చెల్లిస్తే చాలు అనే ధీమాతో వాహనచోదకులు బరితెగిస్తున్నారు. ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టే పాలకులు నిర్లక్ష్యంగా వాహనాలను నడిపేవారి నుంచి జరిమానాలు వసూలు చేయాలని అధికారులకు లక్ష్యాలు నిర్ణయిస్తుంటే ఏమనుకోవాలి? ప్రమాదాలు జరగకుండా చూడడం కంటే నిబంధనలను ఉల్లంఘిస్తున్నవారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడిని ఇబ్బడిముబ్బడిగా పెంచడం లక్ష్యంగాఉన్నట్లు కన్పిస్తున్నది. అంతేకాదు నెలనెలా ఎన్నికేసులు పెట్టాలి? ఎంత డబ్బు వసూలు చేయాలో లక్ష్యాలు నిర్ణయిస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయికిపోయిందో అర్థంచేసుకోవచ్చు. సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు. ఇక్కడ ప్రమాదాల నివారణకు అందుకు కారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోగా, అటువంటి వాహనాలకే పర్మిట్లు, లైసెన్సులు జారీ అవుతున్నాయి. యేడాది యేడాదికి ప్రమాదాలు పెరిగి పోతుంటే కమిటీలు, సమావేశాలు, చర్చలంటూ కాలం గడుపుతున్నారేతప్ప పటిష్టమైనచర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గతంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ పోలీసుఅధికారి నేతృత్వంలో రోడ్‌సేఫ్టీ ఆథారిటీని ఏర్పాటు చేశారు. కానీ ఈ విభాగానికి కనీస అవసరాలను కూడా పట్టించుకోలేదు. నిధులు, విధులు, చివరకు సిబ్బందిని కూడా కేటాయించకపోవడంతో ఆ ఆథారిటీ కేవలం అలంకారప్రాయంగా మిగిలిపోయింది. రోడ్డు ప్రమాదాలు భారతదేశంలోనేకాదు యావత్ ప్రపంచంలో కూడా ఈ ప్రమాదాలు కలవరపరుస్తున్నాయి. ప్రమాదాల నివారణకు పటిష్టమైన తక్షణచర్యలు అవసరమని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2011-2020 వరకు అంతర్జాతీయరోడ్డు భద్రతా కార్యాచరణ దశాబ్దంగా ప్రకటించి కొన్నికార్యక్రమాలు చేపట్టింది. వివిధ శాఖల మధ్య సన్నిహిత సమన్వయసహకారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పక్షాల క్రియాశీలభాగస్వామ్యంద్వారా ఈ ప్రమాదాలకుచాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ నెదర్లాండ్స్ తదితర దేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చట్టాలను కఠినంగా అమలు చేస్తూ ప్రమాదాలను చాలావరకు నియంత్రించగలిగారు. ప్రమాదాలకు గురైనవారు మృత్యువాతపడకుండా సకాలంలో వైద్యసహాయం అందించేలా స్వీడన్‌లో 1997లో ప్రారంభించిన 'విజన్‌జీరో' లక్ష్యసాధనలో చాలావరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు.కానీభారత్‌లో మరణాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. నిత్యం రహదారులు రక్తసిక్తమవుతూ అనేక కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. వేలాది మంది అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులీడుస్తున్నారు. కుటుంబ యజమాని చనిపోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలాఉంటుందో ఊహించుకోవచ్చు. రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడంమాని మానవతాదృష్టితో ప్రమాదాలనివారణకు త్రికరణశుద్ధిగా నడుంకట్టాలి. ●

# ఆదాయంలో ఎపిని అధిగమించిన తెలంగాణ!

శిరందాసు నాగార్జున

రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణ అనేక విధాల లాభపడుతోంది. రాజకీయ, పరిపాలన, ఆర్థిక కారణాలు ఏవైనా కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం బాగా వెనుకబడిపోతోంది. అభివృద్ధి, విదేశీ పెట్టుబడులు, పారిశ్రామిక, సాఫ్ట్‌వేర్ రంగాలలో తెలంగాణ దూసుకుపోతోంది. ఎపి మాత్రం రోజురోజుకు దిగజారిపోతోంది. ఓపక్క తెలంగాణలో అనేక కొత్త పరిశ్రమలు వస్తుంటే, ఎపిలో మాత్రం కొత్త పరిశ్రలు రాకపోగా ఉన్న పరిశ్రమలుకూడా తరలిపోవడం లేదామూతవేయడం జరుగుతోంది.ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో అనేక మార్పు వచ్చాయి. వనరులు, జనాభా, నైపుణ్యం, కలిగిన మానవ వనరుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌పై చేయిగా ఉంది. విభజన తర్వాత మొదటిసారిగా ఆదాయంలో తెలంగాణ ఎపిని అధిగమించింది. జిఎస్టీ, సేల్స్, ట్యాక్స్, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం ఎపి ఆర్థిక వ్యవస్థకు ప్రధాన వనరుగా ఉంది. తెలంగాణతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో ఎపిలో అవి బాగాతగ్గాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎపి కంటే తెలంగాణ ఆదాయం రూ. 1077 కోట్లు పెరిగింది. 2021-22తో పోల్చితే 2022-23 తెలంగాణ ఆదాయం రూ. 31,881 కోట్లు పెరగగా, ఎపి ఆదాయం రూ. 5,730 కోట్లు మాత్రమే పెరిగింది. దీంతో ఎపికి మించి తెలంగాణ 1,077 కోట్లఆదాయం అధికంగా సంపాదించింది. 2022-23లో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎపికి రూ. 36,048 కోట్లు గ్రాంట్లు అందగా, తెలంగాణకు రూ. 13,179 కోట్లు మాత్రమే వచ్చాయి.అంటే తెలంగాణ కంటే ఎపికి రూ. 22,869 కోట్లు ఎక్కువ గ్రాంట్ వచ్చింది. అయినప్పటికీ ఆదాయంలో తెలంగాణ మొదటిసారిగా ఎపిని అధిగమించింది. అనేక కారణాల వల్ల ఎపిలో జిఎస్టీ, సేల్స్‌టాక్స్, రిజిస్ట్రేషన్ వంటి రాబడులు తగ్గాయి. 2021-22లో జిఎస్టీ రూపంలో తెలంగాణకు రూ.34,489 కోట్లు రాగా ఎపికిరూ. 34262 కోట్లువచ్చాయి.అలాగే 2022-23లో తెలంగాణ జిఎస్టీ ఆదాయం రూ. 41,888 కోట్లకు పెరిగింది. ఎపి జీఎస్టీ ఆదాయం మాత్రం రూ. 38,840కోట్లకు మించలేదు. సేల్స్‌టాక్స్ రాబడిలో కూడా ఎపి వెనుకబడిపోయింది. గత ఆర్థిక సంవత్సరంలో పెట్రోల్, డీజిల్ మద్యంపై విక్రయ పన్ను ద్వారా తెలంగాణకు 29,604 కోట్లు రాగా ఎపికి రూ.18,004 కోట్లు మాత్రమే వచ్చాయి. 2021-22లో ఎపికి వచ్చిన సేల్స్‌ట్యాక్స్‌కంటే ఇది రూ.2,900 కోట్లు తక్కువ. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాలద్వారా తెలంగాణ రూ.18,470 కోట్ల ఆదాయాన్ని ఆర్జించగా ఎపి రూ.14,798 కోట్లు మాత్రమే ఆర్జించింది. తెలంగాణతో పోలిస్తే స్టాంపుల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో కూడా ఎపి వెనుకబడిపోయింది. 2022-23లో రిజిస్ట్రేషన్ల ద్వారా ఎపికి రూ.8,022 కోట్లు రాగా తెలంగాణకు రూ. 14,228 కోట్లు వచ్చాయి. 2021-22తో పోలిస్తే తెలంగాణ రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.2వేల కోట్లు పెరగ్గా, ఎపి ఆదాయం రూ.400కోట్లు పెరిగింది. ప్రభుత్వ భూములు అమ్మి ఆదాయం సమకూర్చుకోవాలని ఎపి ప్రభుత్వం భావించి 2021లో మిషన్ ఎపి బిల్డ్‌ను ప్రారంభించింది.అయితే హైకోర్టు అడ్డు చెప్పడంతో ఎపి ప్రభుత్వం ఆ ఆలోచనను విరమించుకుంది. దీంతో ఎపి ప్రభుత్వం ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో తాకట్టుపెట్టి అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తీసుకుంది. విదేశీ పెట్టుబడులకు సంబంధించి కేంద్రప్రభుత్వ రంగసంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్‌ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీఅండ్ ఇంటర్నల్ ట్రేడ్‌నివేదిక ప్రకారం 2019 అక్టోబరు నుంచి 2022 డిసెంబరు వరకు తెలంగాణ 7వస్థానంలో ఉంటే ఎపి 14వస్థానంలో ఉంది. మిగిలిన పొరుగు రాష్ట్రాలు కర్ణాటక 2వస్థానంలో, తమిళనాడు 5వస్థానంలో ఉన్నాయి. తీర ప్రాంతంలో ఉన్న రాష్ట్రం ఈ స్థితిలో ఉండడం బాధాకరం. రాష్ట్రంలో నైపుణ్యత కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. అయినా పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడిదారులు రాష్ట్రానికి ఎందుకు రావడం లేదు. ఉన్న పరిశ్రమలు ఎందుకు మూతపడుతున్నాయి? ఎందుకు తరలిపోతున్నాయి? ఆదాయం లో ఎందుకు ఇంత వెనుకబడిపోతున్నామో ఆలోచించాల్సిన అవసరం అందరికి ఉంది. ●

# చరిత్ర సృష్టిస్తున్న నారీమణులు

బి. లలితానంద ప్రసాద్

ఇటీవల ప్రకటించిన జాతీయ సివిల్ సర్వీసుల్లో అత్యున్నత నాలుగు స్థానాల్లో మహిళలు ఉండడం దేశానికి ఎంతో గర్వకారణం. ఇది వరుసగా రెండో సంవత్సరం ఇలా రావడం మరింత మహదానందం కలిగిస్తుంది. గత శతాబ్దంలో సాహిత్యపరంగా సామాజికంగా అస్తిత్వ ఉద్యమాలు ఆరంభానికిముందు రచయితలు విరివిగా కాల్పనిక నవలలు రాస్తుండేవారు. అవి ఎంతో ప్రాచుర్యం పొంది పాఠకుల సంఖ్య విపరీతంగా పెరగడం అందరికీ తెలిసిందే. అప్పట్లో అమ్మాయి పుడితే మరో రచయిత్రి పుట్టిందని అనేటంతగా, పైగా అప్పటి యువకుల్ని బాలికలతో పోల్చి ఎద్దేవా చేస్తున్నట్లు జోకులు వస్తుండేవి. ఆమె నవలలు రాసి బతుకుతుంది. నీవు ఎలా బతుకుతావురా? లాంటివి. ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా తాజాగా ఓ కార్టూన్లో పాప పుడితే హాస్పిటల్ వారు ఐఎఎస్, ఐపిఎస్ తండ్రి అయ్యారనే చెప్పడం ఇప్పటిపరిస్థితికి అద్దం పడుతుంది. ఈ సందర్భంగా సుధామూర్తి గారి మాటలు వాస్తవాలని ధ్రువీకరించాయి. 'నేను మూర్తి గారిని పారిశ్రామికవేత్తను చేస్తే మా అమ్మాయి ఏకంగా తన భర్తని బ్రిటన్ ప్రధాని చేసింది. ఆమాటలు వారి వ్యక్తిత్వ ఔన్నత్యానికి, అపార ఆత్మవిశ్వాసానికి ప్రతీకలు. ప్రతి మగవాడి విజయం వెనుక కూడా మహిళలు ఉంటారు అనడానికి ఇలాంటివి ఎన్నో తిరుగులేని దాఖలాలు. మహాదార్శనిక రచయిత గురజాడ 'ఆధునిక స్త్రీ చరిత్రను తిరగరాస్తుంది' అనేది ఆయా రూపాల్లో ఇప్పుడిప్పుడే సాక్షాత్కరిస్తుంది. మనదేశానికి సంబంధించి ఇదంతా ఇంచుమించు గత రెండు శతాబ్దాల్లో ఎందరెందరో మహోన్నత సంస్కర్తల కృషి ఫలితం. దాదాపు అన్ని మతాలు స్త్రీలపై పలు రూపాల్లో ఆంక్షలు పెట్టడంలో అప్పటికీ, ఇప్పటికీ, దుర్మార్గంగా, కిరాతకంగా పోటీపడుతూనే ఉన్నాయి. అయినా నాగరికులు అనుకునే పశ్చిమ దేశాల కన్నా ఎంతో ముందుగానే ఆసియా దేశాల్లో గోల్డామీర్, సిరిమావో బండారునాయకే, ఇందిరాగాంధీ, బెనజీర్ భుట్టో, షేక్‌హసీనా లాంటివారు ఆయా దేశాల్లో ప్రభుత్వాధినేతలయ్యారు. ప్రపంచా నికి తమ సామర్థ్యాన్ని నిరూపించారు. పైగా కొన్ని పాశ్చాత్య దేశాల వారి కన్నా ముందుగానే ఇక్కడ మహిళలకు ఓటు హక్కు లభించింది.నిజానికి ఈ స్వల్ప ఒకటిన్నర రెండు శతాబ్దాల కాలం కన్నా తొలినుండి స్త్రీలకు తగినంతగా స్వేచ్ఛ,విద్య, సమానస్థాయి లాంటివి ఇచ్చి అన్నివిధాలా ప్రోత్సాహం ఇచ్చిఉంటే మనదేశంతో పాటు ప్రపంచమంతా కూడా ఊహించలేనంతగా ఉన్నతత్వాన్ని మహిళాశక్తి సాధించగలిగి ఉండేది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. మన పాలనా వ్యవస్థలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అత్యున్నత స్థానాలను ఐఎఎస్, ఐపిఎస్ ఎంపికైన మహిళలు 2018నుండి ఇటీవల ఫలితాలవరకు గణనీయంగాఉన్నారు. గతంలోని వారు 24 శాతం నుంచి 24 శాతానికి పెరిగారు. ఇది



ఎంతో ఆహ్వానించదగిన అత్యంత అవశ్యకత పరిణామం. మనతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలలో తగినంత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం కలిగి ఉండటానికి వారి భాగస్వామ్యం తప్పనిసరిగా పరిగణించాల్సి ఉంది. అది బహుళ ప్రయోజనాలకు దారితీస్తుందని నిష్పాక్షిక విజ్ఞులు అందరూ విశ్వసిస్తున్నారు. అన్ని రంగాలలో వారు మరింతగా రావాలని కోరుకుంటున్నారు.అయితే వాస్తవానికి మనదేశంలో అన్ని రంగాలలో వివిధ స్థాయిల్లో పలు హోదాల్లో సమానవకాశాలు పొందటానికి మహిళలు బహుదూరంలో ఉన్నారు. అందునా ప్రభుత్వరంగ ఉన్నతస్థానాల్లో మరింతగా ఇందుకు ఉదాహరణగా గత 70 సంవత్సరాలలో మనకు ఒక్క మహిళా కేబినెట్ సెక్రటరీ లేరు. మార్పుదిశగా పవనాలు ఏమాత్రమైనా ఈ శతాబ్దంలోనే ఆరంభమయ్యాయి. 2001లో తొలిసారిగా ఫారెన్ సెక్రెటరీగా ఓ మహిళ నియమితులయ్యారు. అలాగే తొలిఫైనాన్స్ సెక్రెటరీ 2011లో ఓ మహిళా అధికారిని నియమించారు. ఇదిలా ఉంటే 2021లో యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పౌర పాలనలో జెండర్ సమానత్వం గ్లోబల్ రిపోర్టు ప్రకారం మనదేశంలో ఉన్నత న్యాయస్థానాల్లో మహిళలు ఉన్నది కేవలం 12 శాతం. అదే సింగపూర్‌లో 29 శాతం. ఆస్ట్రేలియాలో 40 శాతం. స్వీడన్లో 53 శాతం. ఇక దశాబ్దాలు గడుస్తున్నా ఎన్ని ప్రభుత్వాలు మారిన పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకి అతిగతిలేకపోవడం మన శాసనకర్తల చిత్తశుద్ధికి నిదర్శనం. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాల ప్రకారం వీటిలో ఉత్తమ ఫలితాల సాధనలో అనంతర ఎంపిక,మరింత పైస్థాయికి చేరడం అసాధ్యమేమీ కాదని వీరంతా నిరూపించారు. ఈ సివిల్స్ ద్వారా సాధించినస్థానాలు, ఉన్నత పదవులు రాజకీయాల్లో వారిలాగా తాత్కాలికమైనవి కావు. వారికి సుదీర్ఘకాలం ప్రజలందరికీ సేవ చేసుకునే అవకాశం లభిస్తుంది. వారి చిత్తశుద్ధి, అంకితభావంపైన ఏ దేశం భవిష్యత్తు అయినా ఆధారపడి ఉంటుంది. పైపెచ్చు వీరికి రిజర్వేషన్ ద్వారా రాజకీయపదవులు పొందిన మహిళలకు నిరంతరం వెన్నంటి ఉండే వారి కుటుంబ సభ్యులు లేక నియమించిన పెత్తందార్లు లాంటి మగవారి బెడద,జోక్యం ఉండదు.వారిని వారి పదవిని నామవాశిష్టం చేయడం అంతకన్నా ఉండదు. ఎవరి వల్లకాదు. ఈ రీత్యా ఈ స్థానాల్లోకి మరింతగా మహిళలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం మహిళలకు సంబంధించిన మొత్తం బ్యూరోక్రసీకి సంబంధించి అగ్రరాజ్యమైన అమెరికా, చైనాలతో పోలిస్తే పూరించాల్సిన వెకెన్సీలు ఎన్నోఉన్నాయి. గత సంవత్సరం పార్లమెంటరీ కమిటీ రిపోర్టు ప్రకారం విధుల నిర్వహణకు అవసరమైన నిర్దేశిత ఐఎఎస్‌ల కన్నా ఉన్నవారు జమ్మూకాశ్మీర్‌లో 57శాతం, జార్ఖండ్‌లో 37 శాతం తక్కువగా ఉన్నారు. ఇలాగే ఇతర రాష్ట్రాల్లోనూ పరిస్థితి నెలకొనిఉంది. ఒకపక్క ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిఉండి మరోపక్క ఎంతో వైవిధ్యభరిత సంక్లిష్ట సమాజంలో ఇంకోపక్క వేగంగా పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థలో సమాంతరంగా పలు రూపాల్లో వివిధ రుగ్మతలను ఎదుర్కొంటున్న వ్యవస్థలో బ్యూరోక్రసీ తగినంతగా లేనప్పుడు, ఉన్నది సమర్థవంతంగా పనిచేయనప్పుడు ఆ జాతి యావత్తు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. వీటిని పరిగణనలోకి తీసుకుని తక్షణం సరిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 3 జూన్, 2023




# శ్రీకర ఆన్‌లైన్ సర్వీసెస్ ఐటీ డెవలప్మెంట్ కార్యాలయం ప్రారంభం

## ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

నగరంలోని డాబాగార్డెన్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకర ఆన్‌లైన్ సర్వీసెస్ ఐటీ డెవలప్మెంట్ కార్యాలయాన్ని మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆన్‌లైన్ సేవలను అందించి అభివృద్ధి పధంలో సాగాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లు సుధాకర్ చౌదరి శివకుమార్‌లను అభినందిస్తు విక్రమాదిత్య కింగ్ శ్రీపరం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాది మాయాఫెస్టో, మోసఫెస్టో

**ఎంపీ విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల కోసం ముందుగా ప్రకటించినది మేనిఫెస్టో కాదని అది మోసఫెస్టో, మాయాఫెస్టో అని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. రుణమాఫీ సంగతి దేవుడెరుగు డ్వాక్రా రుణాల వడ్డీ మాఫీలే ఎగ్గొట్టి, కాల్ మనీ గ్యాంగ్స్‌తో వేధించిన వాళ్ళు, 18 ఏళ్ళు దాటిన మహిళలందరికీ 15 వందల ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు.

### వైద్య విద్యలో నూతన అధ్యాయం

రాష్ట్ర వైద్య విద్యారంగంలో నూతన అధ్యాయం ప్రారంభమైందని, ఈ ఏడాది ఏకంగా 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభం కానున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు మచిలీపట్నం, ఏలూరు, నంద్యాల, రాజమండ్రి, విజయనగరం మెడికల్ కాలేజీలకు ఎంసీఐ అనుమతి లభించిందని చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీలు ప్రారంభంతో రాష్ట్రంలో ఒకేసారి 750 మెడికల్ సీట్లు పెరగనున్నట్లు తెలిపారు. అలేగే రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ రాష్ట్రంలో వైద్యరంగం అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 16 వేల కోట్లు పైగా ఖర్చు చేసిందని విజయసాయిరెడ్డి తెలిపారు.

### వైఎస్సార్ యంత్రసేవా పథకంతో రైతులకు మరింత ప్రోత్సాహం

వైఎస్సార్ యంత్రసేవా పథకం కింద రూ. 361.29 కోట్లు విలువ గల 2562 ట్రాక్టర్లు, 100 కంబైన్ హార్వెస్టర్లు అందించడంతో రైతులకు మరింత ప్రోత్సాహం లభించిందని అన్నారు. ఈమేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం గుంటూరులో జెండా ఊపి ప్రారంభించారని అన్నారు. అలాగే రూ.125.48 కోట్లు సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు.

# వైసీపీ నాలుగేళ్ల పాలనతో అన్ని వర్గాలకు మేలు

## గాజువాకలో మహాబైక్ ర్యాలీ - ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి







గాజువాక, జూన్ 2, ప్రభాతవార్త

వైసీపీ పార్టీ 4ఏళ్ల పాలన పూర్తయిన సందర్భంగా గాజువాకలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి పైగా బైకులు, కార్లతో భారీ ర్యాలీ చేపట్టారు. బీసీ రోడ్డు టీఎన్నార్ ఫంక్షన్‌హాల్ వద్ద స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కొత్త గాజువాక, ఆటోనగర్, బీహెచ్‌పీవీ మీదుగా తిరిగి పాత గాజువాక చేరుకొని అక్కడ నుంచి బీసీ రోడ్డు పార్టీ కార్యాలయం వరుకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనతో 40ఏళ్ల అభివృద్ధిని చూపిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పాలనను చూపి ఓర్వలేక చంద్రబాబు తన అనుకూల మీడియాతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా జనం చంద్రబాబునాయుడును నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, తిప్పల వంశీరెడ్డి, ఇమ్రాన్, నర్సింహపాత్రుడు, సుజాత, గుడివాడ అనూష, ఉరుకూటి చందు, మార్టుపూడి పరదేశి, గుడివాడ లతీష్, బోగాది సన్యాసిరావు, గొందేశి మహేశ్వరరెడ్డి, రోజారాణి, బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, ప్రగడ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

# గీతం వర్సిటీలో డిఎస్‌టి సాంకేతిక విజ్ఞాన కేంద్రం ప్రారంభం

## హాజరైన పరిశ్రమల నిపుణులు






7లో

# కేజిహెచ్‌కు వచ్చే రోగులను ప్రైవేట్ క్లినిక్స్‌కి తరలిస్తే కఠిన చర్యలు

- వైద్యులు పూర్తిస్థాయిలో సేవలు అందించాలి
- విభాగాధిపతులకు కేటాయించిన నిధులను వినియోగించాలి

: కేజీహెచ్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్ డా.ఎ మల్లికార్జున



6లో

# విశాఖ భూ కుంభకోణాలపై సిట్ నివేదికను బహిర్గతం చేయాలి

## గవర్నర్‌ను కలిసిన ఎంపీ జీవీఎల్



7లో

# నారా లోకేష్ పాదయాత్రపై కోడిగుడ్లు విసిరిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - చంద్రబాబు మేనిఫెస్టోకు అపూర్వ స్పందన : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



జగదాంబ, జూన్ 2, ప్రభాతవార్త

కడప జిల్లాలో అట్‌ది రేటాఫ్ నారా లోకేష్ యువగళం పాదయాత్రకు లభిస్తున్న అపూర్వ స్పందనను చూపి ప్రొద్దుటూరులో లోకేశ్ యువగళం పైకి కోడిగుడ్లను విసరడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మహానాడు సూపర్‌సక్సెస్, చంద్రబాబు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అన్ని వర్గాలు ప్రజల నుంచి అపూర్వ స్పందన రావడంచూసి ఓర్వలేని వైసిపి నాయకులు ఇలాంటి ఆకతాయి పనులకు పాల్పడుతున్నారు, పోలీసుల సమక్షంలోనే కోడిగుడ్డు విసురుతున్న వ్యక్తిని చూసి పోలీసులు చూస్తు ఉండిపోయారు. అధికారం మిగతా 7లో

# నేడు భగవద్రామానుజం విగ్రహావిష్కరణ

- వేంపాడుకు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజం 'జీయర్ స్వామి' రాక - ఘనంగా ఏర్పాట్లు

వార్త 12లో





# మరణం లేని మణికంఠ

- తానుజీవం కోల్పోయినా పదిమందిలో జీవించాలన్న
- మంచి ఉద్దేశ్యంతో అవయవదానం...
- 5 కిలోమీటర్ల పొడవునా మణికంఠ అంతిమయాత్రలో గ్రామస్తులు





7లో

# క్రీడలతో బాలబాలికలకు మంచి భవిష్యత్తు

- విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ
- పోలీస్ బ్యారెక్స్‌లో ప్రారంభమైన జిల్లా బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలు




11లో

# ఏపీ ఫైబర్ నెట్‌లో ఫస్ట్ డే ఫస్ట్ షో లాంచ్ ఈవెంట్

## ముఖ్యఅతిధిగా మంత్రి అమర్నాథ్




విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

ఏపీ ఫైబర్ నెట్ ఆధ్వర్యంలో ఫస్ట్ డే ఫస్ట్ షో కార్యక్రమాన్ని ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఘనంగా ప్రారంభించారు. విశాఖ నగరంలో ప్రముఖ హోటల్ నందు ఏపీ మిగతా 7లో

# ఏపీపీఎస్సీ రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు



6లో

# పదిలో అత్యధికమార్కులు సాధించిన దాత్రికి ఘనసన్మానం

## హాజరైన పలు రాజకీయ పార్టీల ప్రముఖులు -సీనియర్ సుప్రీం కోర్టు న్యాయవాది



పాయకరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త

10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గోళ్ళదాత్రిని సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది వంకానారాయణరావు, సీనియర్ రాజకీయనాయకులు తోటనగేష్ ఆధ్వర్యంలో పలువురు రాజకీయనాయకులు శుకృవారం ఘనంగా సన్మానించి షీల్డు అందచేసారు. పాయకరావుపేట, తుని జంటపట్టణాల్లో సిద్దార్ధప్రవేట్‌స్కూల్లో 10వతరగతి చదివిన దాత్రి 600మార్కులనుగాను 588సాధించి ప్రధమస్థానం సాధించింది. ఈ నేపధ్యంలో ప్రముఖులంతా హాజరై శాలువా పూలమాలతో సత్కరించి దాత్రికి షీల్డు అందచేసారు. ఈసందర్భంగా బీజేపిపార్టీ సీనియర్ నాయకులు తోటనగేష్ మాట్లాడుతూ పాయకరావుపేటకు చెందిన గోళ్ళదాత్రి పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించి పాయకరావుపేట పేరుప్రతిష్ట జిల్లాస్థాయిలో నిలబెట్టిందని అన్నారు. భవిష్యత్‌లో మరింత ఉన్నతచదువులు చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇలా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్ధులు ఎవరైనా ఉంటే కులాలకు అతీతంగా మనమంతా ప్రోత్సహించి ముందుకు నడిపించాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సీనియర్ న్యాయవాది వంకానారాయణరావు మాట్లాడుతూ గోళ్ళదాత్రి చిన్నతనంనుంచి తనకు తెలుసునని ఆమె తెలివితేటలు చిన్నతనంలోనే గుర్తించి మంచి విద్యావంతురాలు అవుతుందని అనుకున్నానని అన్నారు. తాను అనుకున్న విధంగానే పదోతరగతిలో మంచిమార్కులు సాధించిందని దాత్రిని ప్రత్యేకంగా అభినందించారు. దాత్రి ఎంబిబిఎస్ చదవాలనే కోరిక నేరవేరాలని అన్నారు. అదేవిధంగా వైసిపి మండలపార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, టిడిపి మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, కాంగ్రెస్‌పార్టీ అధికారప్రతినిది జగతాశ్రీనివాస్, యాళ్ళవరహాలబాబు తదితర రాజకీయ ప్రముఖులు దాత్రి మంచిఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఈవో జివివిసత్యనారాయణ, జూరెడ్డిప్రసాద్, కేశనకుర్తిసత్తిబాబు, గోళ్ళవెంకటేశ్వరరావు, గోళ్ళనారాయణస్వామి, కంభంపాటివెంకటరమణ, గొంతినచలం, ఇంజరపుసూరిబాబు, తగ్రసత్యనారాయణ పాల్గొన్నారు.

# వెంకటనగరం ప్రాధమిక పాఠశాలలో జన్‌భాగీదారీ ప్రదర్శన

పాయకరావుపేటరూరల్, జూన్ 2 ప్రభాతవార్త



జన్‌భాగీదారీ ప్రదర్శన 2వతేదీ శుకృవారం పాయకరావుపేట మండలం వెంకటనగరం ప్రాధమిక పాఠశాలలో నిర్వహించారు. ఉపాధ్యాయులు అలాగే విద్యార్దులు టిఎల్‌ఎం ప్రదర్శన చిత్రలేఖనం పోర్ట్‌ఫోలియో ఫైల్సు తయారీ వంటి కార్యక్రమాలు చేసారు. జన్‌భాగీదారీ ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా పునాదినైపుణ్యత సంఖ్యాశాస్త్రనైపుణ్యాలను అభివృద్దిచేయడం ఇందుకు గాను ప్రతిప్రాధమిక పాఠశాలలలో జూన్1 నుంచి 15వ తేదీ వరకూ ఉపాధ్యాయులు విద్యార్దులు కలిసి పలు కృత్యాలుచేసి వాటిని రాష్ట్రస్థాయిలో ఉన్న గూగుల్ ట్రాకర్‌కు అప్లోడ్‌చేయాలన్న ఇంకా అనేక కార్యక్రమాలపట్ల అనకాపల్లి డిఈవో ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయులు హరికృష్ణ, చంద్రిక విద్యార్దులు పాల్గొన్నారు.

# నక్కపల్లి ప్రభుత్వకళాశాలకు సింగిల్ మేజర్ సబ్జెక్టులలో

## 4 కొత్త కోర్సులతో ప్రతిపాదనలు



నక్కపల్లి, జూన్ 2 ప్రభాతవార్త

నూతన జాతీయవిద్యాపాలసీ 2020 సిపార్సులకు అనుగుణంగా కళాశాల విద్యాశాఖ కమీషనర్ డాక్టర్ పోలాంభాస్కర్ నక్కపల్లి ప్రభుత్వకళాశాలకు సింగిల్ మేజర్‌సబ్జెక్టులలో 4 కొత్తకోర్సులతో ప్రతిపాదనలు పంపారు. 2023-24 విద్యాసంవత్సరానికి గణిత కంప్యూటర్ సైన్సు, కెమిస్ట్రీ కంప్యూటర్ సైన్సు, బాటనీ కంప్యూటర్ అప్లికేషన్లు బికాం కంప్యూటర్సు కాంబినేషన్లలో ఆన్సర్సు డిగ్రీకోర్సులు రానున్నట్లు తెలిపారు. జిఓ ఎంఎస్ ద్వారా కళాశాలలకు పర్మినెంట్ అధ్యాపకపోస్టులను ప్రభుత్వం మంజూరుచేసి ఉన్నదని దీంతో అధ్యాపకుల కొరత తీరిపోయిందన్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి మొదటిసంవత్సరం డిగ్రీఅప్లికేషన్లు కళాశాల ఆఫీసునందు సంప్రదించాలని ప్రిన్సిపాల్ మట్లిశివయ్య ఈసంధర్భంగా తెలియచేసారు.

# అప్పన్నకాలనీలో ఫ్రైడే డ్రైడే

గాజువాక, జూన్ 2, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు అప్పన్నకాలనీలో ఫ్రైడే డ్రైడే, ఆర్‌జీబీ కాంపెయిన్ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ హాజరయ్యారు. వార్డులో ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్సీ సింహాచలం, సీఎంహెచ్ఓ నరేష్‌కుమార్, ఏఎంఓహెచ్ కిరణ్‌కుమార్, రామారావు, మలేరియా ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ వడ్డాది శ్రీనివాసరావు, మలేరియా అసిస్టెంట్ కె.అప్పలరాజు, ఆర్.విష్ణుకుమార్, సచివాలయం సెక్రటరీలు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరువర్గాల బాహా బాహీ - సభలో ఇతరులు ప్రవేశంతో తీవ్రఉద్రిక్తత



మాకవరపాలెం జూన్ 2 ప్రభాతవార్త

మాకవరపాలెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో టిడిపి వైసిపి సభ్యులు మధ్య చర్చ తీవ్రస్థాయికి చేరి మాటలయుద్ధంతో అప్రాంతమంతా దద్దరిల్లింది. ఈమేరకు శుక్రవారం మండల ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అధ్యక్షతన ఎంపిడిఒ అరుణశ్రీ అధ్వర్యంలో జరిగిన సమావేశం కాస్త రసాబసాగా సాగింది. ముందుగా వ్యవసాయాధికారి చిరంజీవి విద్యుత్‌శాఖ ఇంజనీర్ బాలకృష్ణ తదితరులు శాఖపరంగా నివేదికలు చదివి సభలో వినిపించారు. ఈక్రమంలో తహశీల్దార్ ప్రసాదరావు రెవిన్యూ పరమైన విషయాలు చర్చిస్తున్న సమయంలో బూరుగుపాలెం ఎంపిటిసి సభ్యులు సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు అనర్హత్ నిర్వాసిత రైతులకు రెండు సెంట్లు భూమి ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏమిటని ప్రశ్నించారు.



అదే భూములపై కొంతమంది కోర్టులో కేసువేసారని న్యాయపరమైన చిక్కులు కారణం ఇవ్వలేదని తహశీల్దార్ బదులిచ్చారు. అధికారులు కావాలనే నిర్వాసిత రైతులకు అన్యాయం చేస్తున్నారని, అదే భూమిపై కేసులు వేసేలా అధికారులే పరోక్షంగా సహకరిస్తున్నట్లు యర్రాపాత్రుడు ఆరోపించారు. యర్రాపాత్రుడు మరో సమస్యను సభలో లేవనెత్తడంతో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. కొండల అగ్రహారంలో కోనేరు - చెరువు ఆక్రమదారుల వ్యతిరేకంగా తీర్పు ఇచ్చినట్లు పాత్రుడు తెలిపారు. కోర్టు ఆదేశాలు సైతం అమలు చేయకుండా పలుమార్లు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, దీనికి సమాధానం చెప్పాలన్నారు. దీంతో సభలో ఉన్న కొండల అగ్రహారం సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియ్యమ్మ స్థానిక ఎంపిటిసి సభ్యులు సభలో తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తపరిచారు. కొండల అగ్రహారంలోని కోనేరు చెరువు సమస్యను యర్రాపాత్రుడు ఎందుకు ప్రశ్నించాలని వారు అభ్యంతరం వ్యక్తపరిచారు. దీంతో టిడిపి వైసిపి మధ్య వాగ్వవాదం తీవ్రస్థాయి జరిగి గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎంపిపి కలుగజేసుకొని పరిస్థితి చక్కదిద్దే ప్రయత్నం చేసారు. ఇదే క్రమంలో సభలో సభ్యులు కానివారు సైతం వచ్చి వాగ్వవాదానికి దిగడం పట్ల టిడిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తపరిచారు. ఎంపిటిసి సభ్యులు మండలంలో మరోప్రాంతానికి చెందిన సమస్య ఎందుకు ప్రశ్నించకూడదో ఎంపిడిఒ తెలియజేయాలని డిమాండ్ చేసారు. సభలో జరిగిన వాగ్వాదం కారణంగా సభ బయటకూడా కొండల అగ్రహారం టిడిపి వైసిపి వర్గాల తీవ్రస్థాయిలో వాగ్వవాదం జరిగింది.కార్యక్రమంలో వైస్.ఎంపిపిలు రుత్తల లక్ష్మి రాజారావు ఎంపిటిసి సభ్యులు అర్.వై.పాత్రుడు పలువురు ఎంపిటిసిలు సర్పంచ్‌లు అన్ని శాఖల అధికారులు హాజరకాగా విద్యాశాఖ నుంచి కనీస ప్రాతినిధ్యం లేకపోవడం శోచనీయం.

# ఘనంగా కామదేనువు అమ్మవారి పండుగ మహోత్సవం

మాకవరపాలెం జూన్ 2 ప్రభాతవార్త



శెట్టిపాలెంలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ కామదేను అమ్మవారి పండుగ అత్యంత వైభవంగా జరిగింది. ఈమేరకు శుక్రవారం మండలంలోని శెట్టిపాలెంలో సర్పంచ్ అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు సహకారంతో అత్యంత సాంప్రదాయ పద్ధతిలో పండుగను నిర్వహించారు. ముందుగా గణపతిపూజ కుంకుమపూజ పుణ్యావచనం రక్షాబంధనం మండప అవాహనం అంకురార్పణ లక్ష్మీగణపతి పూజ గణపతి హోమదేవిపూజ కార్యక్రమాలు జరిపించారు. కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ అల్లురామునాయుడు తహశీల్దార్ ప్రసాదరావు గ్రామపెద్దలు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది.

# గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పై ఈవో సమావేశం

పెందుర్తి జూన్ 2, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానంలో ఆషాడ పున్నమి సందర్భంగా వచ్చే నెల 2,3 తేదీలలో జరగనున్న సింహగిరి, ఆలయ ప్రదక్షిణ వేడుక నిర్వహణ పై శుక్రవారం సింహగిరిపై సమావేశం జరిగింది. ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులతో పాటు దేవస్థానం విభాగాధిపతులలో ఈవో వి.త్రినాద్‌రావు సమావేశమై సుధీర్ఘంగా చర్చించారు. చందనోత్సవం వైఫల్యం నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవస్థానం ప్రతిష్ట దెబ్బ తిన్న నేపధ్యంలో రానున్న గిరి పున్నమి ఏర్పాట్లు పగడ్బంది ప్రణాళికలు వేయడంపై సమాలోచన చేశారు. ఆషాడ పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో నిర్వహించే వైదిక కార్యక్రమాలు, తుది విడత చందన సమర్పణ, పుష్పరధం గిరి ప్రదక్షిణ అంశాలను చర్చించారు. రధంతో పాటు దేవాలయం ప్రత్యేక పుష్పాలంకరణ, రధం ముందు సాంస్కృతిక కార్యక్రమాలు, కోండ చూట్టూ స్టాల్స్ ఏర్పాటు జివిఎంసి నేతృత్వంలో పారిశుధ్యంలో వాటర్ సరఫరా, పుష్పరధం తిరిగే మార్గంలో సర్వీసు వైర్లు తోలగించడం పై సమావేశంలో చర్చించారు. వేడుకలో ప్రభుత్వ శాఖల భాగస్వామ్యం కోరుతూ లేఖల రాయడం, మేడికల్ క్యాంప్‌లు భక్తులకు విశ్రాంతి మండపంలో ఏర్పాటు, క్యూలైన్లు పై షామియానాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం, ఉచిత ప్రసాద వితరణ చేయాలని, గిరి ప్రదక్షిణలో పాటు పున్నమి నాడు ఆలయ ప్రధక్షిణ చేసే భక్తులకు మార్గనిర్దేశం చేసే అంశాలపై తీసుకునే చర్చలు చర్చించారు. దేవాలయ శాఖ సిబ్బంది డిప్యూటేషన్ సిబ్బంది కి డ్యూటీలు కేటాయించడంపై చర్చించారు. తోలిపావంచాల వద్ద కోబ్బరి ముక్కలు తరలింపు, భద్రతకు సంబందించి బందోబస్తు, సిబ్బంది భోజన ఫలహారం అందజేత వంటి అంశాన్ని చర్చకు వచ్చాయి. సింహగిరికి ఉచిత ఫలహారం అందజేత వంటి అంశాలన్ని చర్చకు వచ్చాయి. సింహగిరిపై ఉచిత బస్సు సౌకర్యాము ఆర్టిసి బస్సులు నిర్వహణ, టాయిలెట్స్ ఏర్పాట్లు విషయమై పర్యవేక్షణ సూచనలు సలహాలు తీసుకున్నారు. మాధవదార వద్ద బందోబస్తు డ్రోన్ కెమెరా, ఏర్పాటు అంశాలను క్షేత్రస్థాయిలో చర్చించారు. సమావేశంలో డిప్యూటి కమిషనర్ సుజాత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు శ్రీనివాసరాజు ,రాంబాబు, సహయ కార్యనిర్వహణ అధికారలు వై.శ్రీనివాసరావు, ఆనంద్‌కుమార్ జంగం శ్రీనివాస్ నరసింహరాజు, పర్యవేక్షకులు పాలూరి. నర్సింగరావు, త్రిమూర్తులు, డిఈ నాగేశ్వరరావు, ఏఈ హరి తదితరలు పాల్గోన్నారు.

# అడవిపందుల లక్ష్యంగా అక్రమ విద్యుత్‌వైర్లు

## విద్యుద్ఘాతంతో రూ.లక్ష గేదె మృతి-లబో దిబో మంటున్న రైతు

కొయ్యూరు, జూన్2, ప్రభాతవార్త



అడవిపందులను వేటాడమే లక్ష్యంగా అక్రమంగా ఏర్పాటుచేసిన విద్యుత్‌వైర్లు తగిలి, విద్యుద్ఘాతంతో రూ.1లక్ష విలువైన పాడిగేదె మృతిచెందడంతో బాధితరైతు లబోదిబోమంటున్న సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చీడిపాలెం గ్రామానికిచెందిన కోనాపార్వతి అనే నిరుపేదరైతుకు చెందిన ఈ సోమవారం చీడిపాలెం, కాకరపాడు గ్రామాలమధ్యగల జీడిమామిడితోటల వద్దగల విద్యుత్‌స్థంభంవద్ద అడవిపందులను వేటాడే లక్ష్యంతో ఏర్పాటుచేసిన విద్యుత్‌వైర్లు తగిలి మృతిచెందింది. దీనితో బాధితురాలు కోనాపార్వతి తాను జీవనోపాధి కోల్పోయానంటూ లబోదిబోమంటూ దీనికి కారణమైన కాకరపాడుకు చెందిన వ్యక్తిపై చర్యతీసుకోవాలంటూ పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఇదిలా ఉండగా ఇటువంటి అక్రమవిద్యుత్ కనక్షన్‌లవల్ల మనుష్యలకు కూడా ప్రాణహాని జరిగే ప్రమాదముందని, ఇటువంటి చర్యలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

# పాడేరు జనసేన సమావేశానికి మండల జనసైనికులు



కొయ్యూరు, జూన్2, ప్రభాతవార్త

శుక్రవారం పాడేరులో నిర్వహించిన జనసేన ఐటికోఆర్డినేటర్స్ సమావేశానికి మండలంనుండి పలువురు జనసైనికులు హాజరైనట్టు మండల జనసేనఅధ్యక్షులు సాగినబుజ్జిబాబు ఒకప్రకటనలో తెలిపారు. అతిపెద్దమండలమైన కొయ్యూరునుండి 12మంది సభ్యులతో కూడిన సోషల్‌మీడియావిభాగం ఏర్పాటుచేసినట్టు ఆయన వివరించారు. ఇకపై నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంపూరుగంగలయ్యకు అన్నివిధాలుగా ఈ సభ్యులంతా సహకరించి, పార్టీని మరింత బలోపేతంచేయడానికి కృషిచేయనున్నట్టు వివరించారు. అంతేగాక పలువురికి మండలంనుండి పార్టీకీలకబాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. జనసేనపార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను, మేనిఫెస్టోను ప్రజల్లోనికి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఇంకా ప్రకాష్, కొయ్యంబాలు, సురేష్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సేవలందించడమే గ్లోస్టర్స్ ముఖ్యోద్దేశ్యం

జగదాంబ, జూన్ 2, ప్రభాతవార్త




గ్లోస్టర్స్ సంస్థ ద్వారా ప్రజలకు అత్యంత నాణ్యమైన కేబుల్స్ వైర్లను తక్కువ ధరలకే అందించడమే తమ సంస్థ లక్ష్యమని గ్లోస్టర్స్ సంస్థప్రతినిధులు వినయ్‌రాఠి, ఆశిష్ ప్రమోద్ మోదీ తెలిపారు. డాబాగార్డెన్స్‌లోని ఒక హోటల్లో ప్రజలు, వ్యాపారులకు, డీలర్ల ప్రతినిధులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్లోస్టర్స్ సంస్థ ఉత్పత్తులు వాటి క్వాలిటీ పనితీరుపై అవగాహన కార్యక్రమాన్ని గత ఏడాది హైదరాబాదులో నిర్వహించామని, నేడు విశాఖనగరంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎఫ్‌ఆర్‌ఎల్‌ఎస్‌హెచ్ వైర్ ప్రత్యేకతలను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వినయ్‌రాఠి, మేనేజింగ్ డైరెక్టర్ ఆశిష్ ప్రమోద్‌మోదీలు మాట్లాడుతూ వచ్చే రెండేళ్ళలో వెయ్యికోట్ల రూపాయల టర్నోవర్‌చేయడమే తమ లక్ష్యమన్నారు. తక్కువ ధరలకే నాణ్యమైన వైర్లు దొరకడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు తమ ఇల్లునిర్మాణాలకుతమ ఉత్పత్తులనే వినియోగిస్తున్నారని చెప్పారు.ఈ సమావేశంలో అధ్యక్ష/డు ఎస్‌ఎస్ కాల్య, రిటైల్ మార్కెటింగ్ హెడ్ అర్జిత్, ఎపి బ్రాంచ్ హెడ్ జయకిషోర్‌వేపురి, వైజాగ్ బ్రాంచ్ సీనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ హరీష్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలకు ఆదర్శప్రాయుడు కొణతాల రాజు

జగదాంబ, జూన్ 2, ప్రభాతవార్త



వివిధ రంగాల్లో వివిధ సేవలందిస్తున్న కళాకారుల సంస్థల గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు ఆదర్శప్రాయుడని పలువురు వక్తలు ప్రసంశించారు. ప్రముఖ కళాసంస్థల గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు శుక్రవారం ఉదయం రైల్వేగ్రౌండ్స్‌లో రైల్వే వాకర్స్ మిత్రుల ఆధ్వర్యంలో కొణతాల రాజును ఘనంగా సన్మానించారు. వర్తక సంఘం అధ్యక్షులుగా, వాకర్స్ సంస్థల ప్రతినిధిగా కళాసేవకుడిగా, సంఘసేవకుడిగా సేవలందిస్తున్న కొణతాల రాజును గొప్ప మానవతావాదిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ మిత్రుల ప్రతినిధులు పిఎస్‌ఆర్ మూర్తి, పిజి ప్రసాద్, మట్టా ఆనందరావు, వానపల్లి చలపతిరావు, జి.శ్రీనివాసరెడ్డి, సకీల్, కళాసంస్థల ప్రతినిధులు చెన్నా తిరుమలరావు, జెఎంఆర్ నెహ్రూ, యోగా భాస్కర్, జోషిత, ఎస్.చిన్నరెడ్డి, ఎన్.బంగారాజు తదితరులు పాల్గొని కొణతాలరాజు చేసిన సేవలను కొనియాడారు.

# దుర్గారావు సేవలు మరువలేనివి

జగదాంబ, జూన్ 2, ప్రభాతవార్త



ఉత్సాహవంతమైన కార్యక్రమాలకు చక్కని చిరునామా స్వర్గీయ సోడిశెట్టి దుర్గారావు అని ప్రముఖసంఘ సేవకులు, స్వామి వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ పేర్కొన్నారు. వన్‌టౌన్ శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆవరణలో విజెఎఫ్ కార్యదర్శిగా సేవలందిస్తు అనారోగ్యంతో గతేడాది మరణించిన సోడిశెట్టి దుర్గారావు ప్రధమ వర్థంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మంచి మనసు గల వ్యక్తిగా పేర్కొన్నారు. విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సుమారు రెండున్నర దశాబ్దాలుగా దుర్గారావు ఒక కుటుంబ సభ్యుడిగా మాతో కాలం గడిపాడన్నారు. ఏదైనా కార్యక్రమం చేయాలంటే ఆయనచూపించే ఉత్సాహం, పట్టుదల మమ్మల్ని ఎంతో ప్రోత్సహించేవన్నారు. దుర్గారావు మధురస్మృతులు రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎవరూ మరువలేరని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో విజెఎఫ్ ఉపాధ్యక్షుడు ఆర్.నాగరాజుపట్నాయక్, ప్రతినిధులు ఎమ్మెస్సార్‌ప్రసాద్,ఇరోతి ఈశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు కిల్లిప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గంట్లశ్రీనుబాబు ఆధ్వర్యంలో అనాధలకు దుప్పట్లు, అన్నదానం దుర్గారావు పేరిట నిర్వహించారు.

# ఇది నిర్లక్ష్యమా? లేక గర్వమా..?

## రోడ్డుకుఅడ్డంగా మెటీరియల్‌వేయడంతో నిలిచిన రాకపోకలు

కొయ్యూరు, జూన్2, ప్రభాతవార్త



ఆ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో? లేక ఎవరు అడుగుతారులే అనే గర్వమో? తెలియదుగాని మండలంలోని బూదరాళ్ల పంచాయితీ గరిమండ, కన్నవరం గ్రామాలమధ్య రోడ్డుకు అడ్డంగా రోడ్డునిర్మాణ మెటీరియల్ వేయడంతో సుమారు 20గ్రామాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయి గిరిజనులు గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. మండలంలోని అతిమారుమూల బూదరాళ్లపంచాయితీ పరిధిలోని గరిమండ-కన్నవరం గ్రామాలమధ్య రోడ్డునిర్మాణం చేపడితే సుమారు 20 గ్రామాలకుపైగా గిరిజనులకు రవాణా సౌకర్యం కలుగుతుందని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు గుర్తించి ఈ రోడ్డునిర్మాణపనులకు సంభంధించి నిధులు మంజూరు చేయడంతో సంభంధిత కాంట్రాక్టర్ నిర్మాణానికి సంభంధించిన రాయి తదితర మెటీరియల్‌ను తరలించి రోడ్డుపైనే వేయించడం జరిగింది.



అయితే ప్రస్తుతం రోడ్డునిర్మాణపనులు సాగకపోవడంతో మెటీరియల్ అలాగే రోడ్డుకు అడ్డంగా ఉండిపోవడంతో ఈ రోడ్డుపై ఆధారపడ్డ చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి గిరిజనులు ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్రవాహనాలు తప్పా మిగతా ఫోర్‌వీలర్స్ వచ్చే అవకాశంలేక గిరిజనులు తమ ఇళ్లనిర్మాణాలకు సంభంధించి సామాగ్రి తెచ్చుకోవడానికి, అలాగే కొన్నిప్రభుత్వభవనాలు, పాఠశాలల భవనాల నిర్మాణాలకు సంభంధించి కూడా మెటీరియల్ తరలిలించే వీలుకావడంలేదు. ఇందులోభాగంగా నల్లబిల్లి పాఠశాల భవననిర్మాణపనులు నిలిచిపోవడంతో హెచ్‌ఎం అంబటిరామారావు విచారం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి రోడ్డుపై అడ్డంగావేసిన మెటీరియల్‌ను తొలగించాలని పలువురు గిరిజనులు కోరుతున్నారు.

# కేజీహెచ్‌కు వచ్చే రోగులను ప్రైవేట్ క్లినిక్స్‌కి తరలిస్తే కఠిన చర్యలు

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

కేజీహెచ్‌కు వచ్చే రోగులను ప్రైవేట్ క్లినిక్స్‌కి తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటువంటి క్లినిక్‌ల గుర్తింపు రద్దు చేయడం జరుగుతుందని వైద్యులు సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ మల్లికార్జున హెచ్చరించారు. కేజీహెచ్ సూపరిడెంట్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఆసుపత్రి అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కేజీహెచ్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. దక్షణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ హాజరై హాస్పిటల్ అభివృద్ధికి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా హెచ్ ఒ డీలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. పలు విభాగాధిపతులు తమకు కావలసిన మౌలిక వసతులు మెడికల్ సామాగ్రి వివరాలను ఆయన దృష్టికి తీసుకోచ్చారు. గత సమావేశంలో సూరింటెండెంట్ తీసుకున్న నిర్ణయాలను కమిటీకి వివరించారు. పూర్తిచేసిన పనుల వివరాలు తెలిపారు. ఈ కోత్త కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున 15 పనులు గాక సుమారు 1కోటి 10 లక్షలు వరకు వైద్య పరికరాలు నిమిత్తం 1.00 కోటి ఆమోదించడమైంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగుల అవసరాలను తీర్చే కేజీహెచ్లో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆసుత్రికి వచ్చే రోగులకు మైరుగైన సేవలందించేదుకు వైద్యులు కృషి చేయాలని సత్వర సేవలందించాలని సూచించారు. సమావేశం అనంతరం నర్సింగ్ సిబ్బంది తమకు కల్పించిన సౌకర్యాల పట్ల సంతృప్తి చెంది కలెక్టర్‌కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.రాధకృష్ణ డీఎం హెచ్వో డా.జగదీశ్వరరావు ఏపీ ఎంఎస్‌ఐడీసీ ఈఈ బి. ఎ నాయుడు, కమిటీ సభ్యులు వైద్యాదికారులు, ఇతర ఉద్యోగుల తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు

విశాఖ క్రైమ్, ప్రభాత వార్త




ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నేడు జరుగు గ్రూప్ -1 రాత పరీక్షల నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ డా.సి.యం.త్రివిక్రమ వర్మ అదేశాల మేరకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసారు. నగరంలో ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ, ఎకనామిక్స్ బిల్డింగ్, కామర్స్ బిల్డింగ్ లలో నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు సుమారు 1300 అభ్యర్థులు హాజరుకాబోతున్నారు. ఈ పరీక్షలు ఎటువంటి అవకతవకలూ లేకుండా ప్రశాంతంగా నిర్వహించేలా బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

**అభ్యర్థులు పాటించవలసిన నియమనిబంధనలు**

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందుగా పరీక్షహాలులో హాజరు కావలెను. అభర్థులు హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం జారీచేసిన ఏదైనా ఫోటో గుర్తింపు కార్డును తీసుకురావలెను. పరీక్షా కేంద్రాలకు సంబందించిన ప్రదేశాన్ని ముందుగానే గూగుల్ సెర్చ్ చేసుకొని లేదా ముందుగానే విజిట్ చేసి పూర్తిగా అవగహన చేసుకొని పరీక్షా కేంద్రంకి సకాలంలో చేరవలెను. పరీక్షకు హాజరగు అభ్యర్థులు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్ ఆత్రమే ఉపయోగించవలెను. నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యం అయిన పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడరు. పరీక్షా కేంద్రంలోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరములు (సెల్ ఫోన్ , స్మార్ట్ వాచ్‌లు, బ్యాగ్‌లు, బ్లూటూత్ వంటి పరికరాలు) అనుమతించబడవు. పరీక్షకు హాజరగు అభ్యర్థులు వారివెంట తెచ్చుకొన్న విలువైన సామాన్లు వారే భద్రపరచుకోవలెను. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఎటువంటి లౌడ్ స్పీకర్స్, మైకులు అనుమతించబడవు. పరీక్షా కేంద్రం వద్ద జెరాక్స్ షాపులు, ఫోటోస్టూడియోలు పరాక్ష సమయంలో మూసిఉంచవలెను. పరీక్షా కేంద్రం వద్ద సెక్షన్ 144 సి.ఆర్.పి.సి అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా ఉండకూడదు. బందోబస్తే నిర్వర్తించు సమయంలో పోలీసులకు పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# పోలీసుల అదుపులో హంతకుడు ఎర్రయ్య

## -రౌడీ షీటర్ క్రాంతి హత్య కేసు మిస్టరీ వీడినట్టే...

## -మిగిలిన నేరస్తులను కనిపెట్టే పనిలో పోలీసులు

విశాఖ క్రైమ్ ప్రభాతవార్త



విశాఖ నగరంలో శుక్రవారం జరిగిన రౌడీ షీటర్ వాసుపల్లి లక్ష్మణ్ రావు అలియాస్ క్రాంతి హత్య కేసును దాదాపు పోలీసులు ఛేదించినట్టే... ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు ఎర్రయ్యను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు తెలుస్తుంది. ఎంవీపీ, ఆదర్శనగర్ కు చెందిన వాసుపల్లి లక్ష్మణ్ రావు అలియాస్ క్రాంతిని శుక్రవారం రాత్రి 8.30 గంటల సమయంలో ఉషోదయ జంక్షన్ అనుపమ బార్ సమీపంలో అత్యంత దారుణంగా దుండగులు కత్తులతో హత్య చేసి పరారైన సంగతి తెలిసిందే. ఈ కేసును పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తు చేయగా అనేక విషయాలను తెలుసుకొన్నట్టు సమాచారం. మృతుడు రౌడీ షీటర్ వాసుపల్లి లక్ష్మణ్ రావు అలియాస్ క్రాంతి కొడుకు వాసుపల్లి శ్యాం గత ఏడాది జరిగిన ఓహత్య కేసులో ప్రధాన నిందితుడు.. ఆ కేసులో శ్యామ్‌తో పాటుగా ఎర్రయ్య లనే వ్యక్తి మూడో నేరస్తుడు.. కాగా మృతుడు క్రాంతి తనకొడుకుకు బెయిల్ ఇప్పించి ఎర్రయ్యకు బెయిల్ ఇప్పించలేదు... దీంతో ఎర్రయ్య ఆ కారణంతో రౌడీ షీటర్ క్రాంతిపై కోపం పెంచుకొన్నట్టు తెలుస్తుంది... దానికి తోడు రౌవిడీ షీటర్ క్రాంతిని హత్య చేసినట్టు తెలుస్తుంది. ఈ హత్య ఎర్రయ్య చేశాడా లేదా ఇంకెవరైనా చేసారా.. అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అలాగే ఈ హత్య కేసులో ఎర్రయ్య పాత్ర ఎంత.. మిగిలిన వారి పాత్ర ఎంతనేడి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇసుక కొండపై ఘనంగా పండిత సదస్సు

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త



కేజీహెచ్ సమీపంలోని బాబాజీ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రమాసహిత శ్రీసత్యనారాయణ స్వామి వారి దేవస్థానం వార్షిక కళ్యాణోత్సవాలలో భాగంగా ఇరువది మంది వేద బుత్విక్కులచే పండిత సదస్సు వైభవంగా జరిగింది. చతుర్వేదాలు పారాయణంలో వేద మంత్రాలు శ్రావ్యం గా పఠనం చేయడంతో భక్తులు పరమశించారు. ఈకార్యక్రమంలో దేవాస్ధనం ప్రధాన అర్చకులు పి వి నరసింహ ప్రధాన అర్చకులు పి వి నరసింహామూర్తి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె శిరీషకు వేదాశ్వీరచనం చేశారు. దేవస్థానం కార్యనిర్వహాధికారి బుద్ధ మహాలక్ష్మీ నగేష్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపీ ఫైబర్ నెట్‌లో ఫస్ట్ డే ఫస్ట్ షో లాంచ్ ఈవెంట్

### ముఖ్యఅతిథిగా మంత్రి అమర్నాథ్

5వ పేజీ తరువాయి

ఫైబర్ నెట్ ద్వారా ప్రేక్షకులకు కొత్త సినిమాను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 99 రూపాయలకే ఫస్ట్ షో సినిమాని అందించనున్న ఏపీఎస్ఎఫ్ఎల్. ఫస్ట్ షో నిర్మిత మూవీ ద్వారా లాంచనంగా ప్రారంభించారు. ఈ టీమ్ అంతా కలిసి పనిచేసారు ఏవరికి నష్టం వుండదు థియేటర్ లో చూసిన ఫీలింగ్ కలుగుతుందన్నారు. 24 అనంతరం ఆటోమేటిక్‌గా పోతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పెద్దదే ఫస్ట్ షోని ఏపీ ప్రజలు ముందుకు తీసుకురావాలని ఉద్దేశ్యంతో ప్రారంభమన్నారు. 7 రాష్ట్రాలలో ముఖ్యంగా గ్రామీణప్రాంతంలో గిరిజన ప్రాంతాలలో ఫైబర్ నెట్ అందుబాటులో తీసుకువచ్చాము. దీనికి ఇన్ఫ్రాస్ట్రక్చర్ మొదలు పెట్టినప్పుడు హైదరాబాద్‌లో కర్టెన్ రైజ్ చేశారు కానీ ముందుగా ప్రొడ్యూసర్స్‌తో ఒక మీటింగ్ పెట్టాలని కోరారన్నారు సినీ ఇండస్ట్రీలో 80శాతం రిలీజ్ చేసుకోలేకపోతున్నాయి. 1200 థియేటర్ ఎక్కువ కానీ చిన్న సినిమాలకు అవకాశం వుండటం లేదన్నారు. ఇంతముందులాగ సినిమాలకు 100 డేట్స్ రావటం లేదని తెలిపారు. ఏపీఎస్ఎఫ్ఎల్ ద్వారా చిన్న సినిమాలకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఫైబర్నెట్ చైర్మన్ పూనూరు గౌతమ్‌రెడ్డి, ఏపీ ఫైబర్ నెట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం మధుసూదనరెడ్డి, ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి, సినీ హీరో సాయి రోనక్, సినీ నిర్మాత సి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రపై కోడిగుడ్లు విసిరిన వారిపై చర్యలు తీసుకోవాలి

5వ పేజీ తరువాయి

శాశ్వతం కాదని, వైసీపీ నాయకులు గమనించాలి. పాదయాత్రపైన కోడిగుడ్లు విసిరిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## విశాఖ భూ కుంభకోణాలపై సిట్ నివేదికను బహిర్గతం చేయాలి

### -గవర్నర్‌ను కలిసిన ఎంపీ జీవీఎల్

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం మారుస్తోందని చర్యలు తీసుకోవాలని ఎంపీ జీవీఎల్ ఫిర్యాదు చేశారు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 9ఏళ్లుగా విశాఖపట్నంలో భూకబ్జాలపై పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన బీజేపీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు. విశాఖ భూ కుంభకోణాలపై ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం గత టీడీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రెండు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలను రహస్యంగా ఉంచాయని జీవీఎల్ అన్నారు. గత టీడీపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం 2017లో సిట్‌ను ఏర్పాటు చేసిందని అది 2018లో భారీ నివేదికను సమర్పించిందని ప్రస్తుత వైసీపీప్రభుత్వం కూడా 2019లో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసిందని ఈ సిట్ తన నివేదికను సెప్టెంబర్ 2021లో సమర్పించిందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు గవర్నర్‌కు సమర్పించిన లేఖలో పేర్కొన్నారు. రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలతో విశాఖలో జరిగిన భూకబ్జాలు భూకబ్జాలపై సిట్ లు సమర్పించిన నవరించిన ఓరిజినల్ రెండు నివేదికలను వెంటనే పబ్లిక్ డొమైన్‌లో ఉంచాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది ప్రస్తుత మరియు మునుపటి రాష్ట్ర ప్రభుత్వంలో పారదర్శకత లోపించడం తీవ్రమైన అనుమానాలను దారితీసింది. భూ కబ్జాదారులకు రక్షణ కల్పించేందుకు భూ కబ్జాదారులతో అపవిత్రమైన బంధం నుంచి లబ్ధి పొందేందుకు వరుసగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నివేదికలను ఉపయోగించుకుంటున్నాయని ఎంపీ జీవీఎల్ నరసింహారావు తన లేఖలో ఆరోపించారు. భూ కుంభకోణాలపై రెండు సిట్ నివేదికలను విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని గవర్నర్‌ను అభ్యర్థించారు. విశాఖపట్నంలో జరిగిన అక్రమాలు, వాటిపై తీసుకున్న చర్యలు నివేదికను ప్రజల దృష్టికి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని నుంచి తెప్పించాలని గవర్నర్‌ను కోరారు. ఈ నిర్ణయం ద్వారా పెద్ద ప్రజా ప్రయోజనం చేకూరుతుందని ఎంపీ జీవీఎల్ అభిప్రాయపడ్డారు.సమావేశానంతరం ఎంపీ జీవీఎల్ నరసింహారావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లను మారుస్తోందని ఈ విషయంలో తగిన జోక్యం చేసుకోవాలని కోరినట్లు గవర్నర్ కు తెలియజేసినట్లు తెలిపారు. ఎంపీ జీవీఎల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని మాజీ సైనికుల సంక్షేమానికి సమర్థవంతమైన చర్యలు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర సైనిక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని గవర్నర్‌ను కోరారని ఈ విషయాన్ని పరిశీలిస్తామని గవర్నర్ హామీ ఇచ్చారని తెలిపారు.

## మరణం లేని మణికంఠ

### - తానుజీవం కోల్పోయినా పదిమందిలో జీవించాలన్న

### - మంచి ఉద్దేశ్యంతో అవయవదానం...

### - 5 కిలోమీటర్ల పాదవునా మణికంఠ అంతిమయాత్రలో గ్రామస్తులు

యలమంచిలి, జూన్ 2 ప్రభాతవార్త

తాను మృతి చెందుతున్న సంగతి తెలుసుకున్న మణికంఠ తన శరీర అవయవాలతో మరో పదిమందికి ప్రాణదానం చేశాడు. తన బిడ్డశరీరం కోల్పోతున్నప్పటికీ అతని శరీరఅవయవాలతో మరో పదిమందికి జీవం పోయాలన్న మణికంఠ తల్లిదండ్రులు అవయవాలను దానంచేశారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన మణికంఠ యలమంచిలి పూర్ణప్రసాద్ వివేకానందకళాశాలలో డిగ్రీకెమిస్ట్రీ మూడవ సంవత్సరం చదువుతున్న మళ్ల వెంకటమణికంఠ రోడ్డుప్రమాదంలో తలకు బలమైన గాయం తగలడం వల్ల మతిస్థిమితంలేని స్థితికి వెళ్ళిపోయాడు. కింగ్స్‌ఐడియల్ హాస్పిటల్ (డైరెక్టర్) డాక్టర్లు వైద్యసేవలు అందించినప్పటికీ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న తనకొడుకును చూసిన మణికంఠ తల్లిదండ్రులు ఏమీచేయలేని నిస్సహాయ పరిస్థితులలో ఉండిపోయారు. మృత్యువుతో పోరాడుతున్న మణికంఠ జీవం లేకపోయినప్పటికీ పదిమందికి జీవం పోయాలన్న మంచిసంకల్పంతో మణికంఠ శరీరంలో ముఖ్యమైన అవయవాలను దానం చేసేందుకు మంచి మనస్సుతో మానవత్వం చూపించారు. తనకొడుకు మరణించినా పది మందిలో శరీర అవయవాలరూపంలో జీవించి ఉండాలన్న సదుద్దేశంతో జీవనదాతకు మణికంఠ అవయవాలను డొనేట్ చేశారు. చిన్నవయస్సులోనే మణికంఠ మృతిచెందడంతో తోటిస్నేహితులంతా జీర్ణించుకోలేకపోయారు. స్నేహితుడు బంధువులు గ్రామస్తులంతా శోకసంద్రంలో మునిగిపోయారు. యలమంచిలి పట్టణంలో రూరల్‌స్టేషన్ వద్ద నుంచి జైకర్నూలుకోకొత్తపాలెం గ్రామానికి 5 కిలోమీటర్ల పాదవునా జరిగిన అంతిమయాత్రలో అంతా పాల్గొని మణికంఠకు వీడుకోలుపలికారు. మున్సిపల్ చైర్మన్ పిల్లరమారమేతో పాటు కమిషనర్ తోట కృష్ణవేణి, సీఐ గఫూర్, పిటిలక్ష్మి, వీయల్‌లేనీమా, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లాశ్రీనివాసరావు, టౌన్ ఎస్ఐ పాపినాయుడు, కౌన్సిలర్లు రాపేటినాతోష్, శంకరమణిత్వేకారావు, మిద్దెశ్రీకిరణ్, గిరి వీరంతా మణికంఠ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## గీతం వర్సిటీలో డిఎస్‌టి సాంకేతిక విజ్ఞాన కేంద్రం ప్రారంభం

### -హాజరైన పరిశ్రమల నిపుణులు

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

స్థానిక పరిశ్రమలకు విద్యాలయాలకు మధ్య సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి నిరంతర శిక్షణ కార క్రమాల నిర్వహణ చిన్న మధ్య తరహా పరిశ్రమలతో విద్యాలయాలు అనుసంధానం చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) ప్రాయోజిత చేసిన సాంకేతిక విజ్ఞాన కేంద్రం (జి-టెక్)ను శుక్రవారం విశాఖ ఉక్కు కర్మాగారం చైర్మన్ అతుల్ భట్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్, వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం డిఎస్‌టి శాస్త్ర వేత్త డాక్టర్ పి.కృష్ణకాంత్ అన్నా విశ్వవిద్యాలయం (చెన్నై) ఏపి మెడ్‌టెక్ జోన్ డైరెక్టర్ మృత్యుంజయజాన సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు ఎమ్ఎస్ఎమ్ఇ నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు కర్మాగారం చైర్మన్ అతుల్ భట్ మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమల రంగంలో డిజిటలైజేషన్, ఆటోమేషన్ లకు ఇతర దేశాలపై ప్రధానంగా ఆధారపడుతున్నామని ఈ పరిస్థితి మారి సదేశీ పరిజ్ఞానం అభివృద్ధి చేసుకోవాలని దీనికి గీతంలోని జి-టెక్ తో కలిసి పనిచేయడానికి తాము ఆసక్తితో ఉన్నామని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలు పరిశ్రమల అవసరాలను తీర్చేవిగా ఉండాలని ఆయన సూచించారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయం ద్వారా నాణ్యతతో కూడిన పరిశోధనలు జరిపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని స్థానిక పరిశ్రమల అవసరాలను తీర్చేలా అధ్యయనాలను ఉంటాయన్నారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మాట్లాడుతూ జి-టెక్ విజ్ఞాన కేంద్రంలో వివిధ ప్రాంతాలకు చెందినవ పరిశోధకులు మధ్య బలమైన సంబంధాలను నెలకొల్పేందుకు సదస్సులు వర్క్‌షాప్‌లు చర్చా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టును గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అప్పగించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డిఎస్‌టి శాస్త్రవేత్త డాక్టర్ పి.కృష్ణకాంత్ మాట్లాడుతూ దేశంలోని 22 విశ్వవిద్యాలయాలలో టెక్నాలజీ ఎనేబిలింగ్ కేంద్రాలను భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం ఇప్పటి వరకు ఏర్పాటు చేసిందని ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గీతంలో రూ. 3.28 కోట్లతో ఏర్పాటైన జి-టెక్ విజ్ఞాన కేంద్రంలో గీతంతో పాటు రాష్ట్రంలోని సమ విద్యాసంస్థలను భాగస్వామ్యం చేసేవిధంగా పని చేస్తామని ఆయన తెలిపారు. వివిధ విద్యా సంస్థలలోని పరిశోధకుల నూతన ఆవిష్కరణలు గుర్తించడం వాటికి మార్కెటింగ్ అవకాశాలను తెలియజేయడంతో పాటు స్థానిక పరిశ్రమలు సాంకేతిక అవసరాలను తెలుసుకుని వాటికి అవసరమైన నూతన పరిజ్ఞానాన్ని ప్రయోగశాలలో అభివృద్ధి చేయడంపై జిటెక్ దృష్టి సారిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ రీసెర్చ్ అండ్ డవలప్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, ప్రోవైస్ ఛాన్స్‌లర్లు డీన్‌లు సీనియర్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

## సంత షెడ్లను పరిశీలిస్తున్న నాబార్డు ఏజీఎం సమంత కుమార్



చింతపల్లి, జూన్ 2, ప్రభాతవార్త

మండల కేంద్రంలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న సంతషెడ్లను శుక్రవారం జడ్పిటీసి బాలయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు సంతలో వ్యాపారం చెసుకొవడానికి వీలుగా ఈ షెడ్లను నాబార్డు నిధులు 15 లక్షలు, పంచాయితీ నిధులు ఐదు లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతుందన్నారు ఈ షెడ్లను వేగంగా నిర్మించామని, మిగతా పనులను కూడా త్వరతగతిని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. ఈ షెడ్లను అన్ని విధాల వ్యాపారులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన వికాస్ సంస్థ సీఈవో సత్యనారాయణ, హేమంత్ కాంట్రాక్టర్ జెమిని శీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదును విచారించి పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జూన్ 2,ప్రభాతవార్త

స్పందనలో అందిన ప్రతి ఫిర్యాదును విచారించి పరిష్కరించాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఆదే శించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో కలక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ అందిన ప్రతి ఫిర్యాదు విచారణకు విచారనాధికారిని నియమించాలని విచారణ అనంతరం తగు పరిష్కారం చేయాలని సూచించారు. శుక్రవారం స్పందనకు 96 ఫిర్యాదులు అందాయి. వాటిలో కొయ్యూరు మండలం బూదరాళ్ళ పంచాయతీ గొర్రెల మెట్ట నుండి అన్నవరం గ్రామానికి రోడ్డు నిర్మించాలని ఆ గ్రామ గిరిజనులు కోరారు. తన కుమార్తె మెడిసిన్ చదవటానికి ఆశక్తి ఉన్నప్పటికీ స్థోమత లేనందున విశాఖపట్నం కార్పోరేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివించటానికి ఆర్థికంగా సహాయం చేయాలని పాడేరు మండలం గుత్తుల పుట్ట గ్రామానికి చెందిన కే.రోజారమణి దరఖాస్తు సమర్పించారు. కొయ్యూరు మండలం మటంభీమవరం పంచాయతీ కొమ్మనూరు, ఉడుత గ్రామాలకు చెందినా 35 మంది చిన్నారులు, 12 మంది గర్భిణీలు నివాసం ఉంటున్న తమ గ్రామానికి అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయా గ్రామ ప్రజలు వినతి సమర్పించారు. పాడేరు మండలం వి.కొత్తూరు గ్రామానికి సరైన రహదారి లేక పిల్లలు పాటశాలకు వెళ్ళాలన్న, పంటలు అమ్ముకోవాలన్న, ఆసుపత్రికి వెళ్ళాలన్నా, చివరికి రేషన్ బియ్యం వాహనం రావటానికి కూడా చాలా సమస్యలు ఎదురుకున్తున్నామని, రహదారి నిర్మించాలని వి.కొత్తూరు గ్రామ సమన్వయ సంఘం అభ్యర్థించింది. పాడేరు మండలం గిరిజన రైతు తనకు వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పవర్ వీడర్ సబ్సిడీపై సరఫరా చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. పాడేరు మండలం గొట్టులపుట్టు పంచాయితీ గోపాలపురం గ్రామానికి చెందిన వంతల లక్ష్మణ బాబు తనకు కేటాయించిన అటవీ హక్కు భూమిలో సిల్వర్ ఓక్ చెట్లు, మిరియాలు, కాఫీ సాగు గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేసినందున, బాధ్యులను గుర్తించి శిక్షించాలని, తనకు నష్ట పరిహారం అందజేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు.

### రూ.1.24 కోట్ల బ్యాంకు లింకేజి కల్పన

స్పందన కార్యక్రమంలో భాగంగా కొయ్యూరు మండలం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో కోయ్యురుకు చెందిన 48 మహిళా సంఘాలకు రూ. 1.24 కోట్ల బ్యాంకు లింకేజి చెక్కును జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్, లబ్దిదారులకు అందజేశారు. మహిళా సంఘాలు బ్యాంకు లింకేజిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలక్టర్ కోరారు.

### క్వార్టర్ అద్దె చెల్లించకపోతే పవర్ కట్

ఐటిడిఏ క్వార్టర్లలో నివాసం ఉంటున్న పలువురు అధికారులు, సిబ్బంది గత కొంత కాలంగా క్వార్టర్ అద్దె చెల్లించటం లేదని, కొన్ని నెలలుగా సుమారు రూ. 8.5 లక్షలు బకాయిలు పేరుకుపోయాయని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ తెలిపారు. బకాయిదారులు వెంటనే బకాయి అద్దెలు చెల్లించాలని ఆదేశించారు. కలక్టర్ స్పందిస్తూ అత్యధిక కాలంగా బకాయిలు చెల్లించని వారి క్వార్టర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంయుక్త కలక్టర్ జే.శివశ్రీనివాసు, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, సహాయ కలక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఓ పి.అంబేద్కర్, వివిధ శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలు చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లిన మాజీ మంత్రి కిడారి

### పార్టీ పటిష్టతకు ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్‌కు దిశా నిర్దేశం చేసిన చంద్రబాబు నాయుడు

పాడేరు, జూన్ 2, ప్రభాతవార్త



విజయవాడ మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో శుక్రవారం తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వన్ అండ్ వన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నియోజకవర్గ సమస్యలు పార్టీ పటిష్టత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. దానిపై చంద్రబాబు నాయుడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పటిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలోకి తీసుకువెళ్ళాలని ప్రజా వ్యతిరేక విధానాలను నియోజకవర్గంలో ప్రచారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని 2024లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్‌కి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

## మావోయిస్టు కంచుకోటలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటన

### ప్రజలతో మమేకం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం దిశగా ప్రయాణం.. నిరంతరం ప్రజలతోనే ఉంటూ అలుపెరగకుండా 62 గ్రామా సచివాలయాల్లో ప్రతి గడపకూ సందర్శించిన ఎమ్మెల్యే.. -ప్రజలతో భాగస్వామ్యం చాలా సంతృప్తినిస్తుంది : గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో : ఎమ్మెల్యే



గూడెంకొత్తవీధి, జూన్ 2, ప్రభాతవార్త

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మావోయిస్టు కంచుకోటలుగా పేరుగాంచిన మారుమూల ప్రాంతాలైన గాలికొండ గ్రామ సచివాలయం పరిధిలోని అమ్మవారి దారకొండ, ఏ దారకొండ, చిలకవీధి, నల్లముక్క, ఎస్ కొత్తూరు, సప్పర్ల, పనసల బంధం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 177 గడపలను శాసనసభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా గడపగడపకు సందర్శిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికు మారుమూల గ్రామాలలో ఎదుర్కొంటున్నటువంటి సామాజిక, వ్యక్తిగత సమస్యలను తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా పొందడం అనే దానిపై ప్రతి గడపలోను అవగాహన కల్పించారు. అర్హత ఉండి కూడా ఇప్పటికీ సంక్షేమ పథకాల పొందని వారికి ఆ పథకాల పొందే విధంగా వాలంటీర్లు, గ్రామ సచివాలయ అధికారులు ద్వారా వారికి తెలియజేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడం అనేది వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలోనే సాధ్యమైందని తెలిపారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో సంక్షేమ ఫలాలు చూడని కుటుంబాలు 90 శాతానికి పైనే ఉంటాయని అటువంటి వ్యక్తులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వినూత్న ఆలోచనలతో అవినీతి రహిత పాలనలో సంక్షేమ ఫలాలు పొందుతున్నారని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించిన అద్భుత కార్యక్రమం గడపగడపకు మన ప్రభుత్వం మే 11న 2022న ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో నిత్యం ఉంటు పాడేరు నియోజకవర్గంలో 97 గ్రామ సచివాలయాలకు గానూ 62 గ్రామ సచివాలయాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయగలిగామని నేటితో 160వ రోజు జీకేవీధి మండలంలో పర్యటిస్తూ మారుమూల గ్రామాలకు కూడా వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయడం చారిత్రక అంశమని ఆమె పేర్కొన్నారు. చాలా మారుమూల ప్రాంతాలలో అధికారంలోకి ఏ ప్రభుత్వం ఉందో ముఖ్యమంత్రి ఎవరో తెలియని ప్రాంతాలను సందర్శించడం వల్ల గ్రామాల్లో సమస్యలు వేగులోకి వస్తున్నాయని సమస్యల పరిష్కారం దిశగా మా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. మారుమూల ప్రాంతాలకు సందర్శించినప్పుడు విశేష స్పందన లభిస్తుందని 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో గెలిచిన ప్రభుత్వాలు గాని శాసనసభ్యులు గాని ఎవరు కూడా తమ గ్రామానికి ఇప్పటివరకు రాలేదని తొలిసారిగా మీరు వచ్చి సమస్యలు సమస్యలు తెలుసుకుంటున్నారని ఆ ప్రాంతీయులు చెప్పడం సంతోషంగా ఉందని ఆయా గ్రామాల వారు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సర్పంచు మురళి సత్యవతి గాలికొండ సర్పంచు కాకూరు బుజ్జి బాబు స్థానిక ఎంపిటిసి అంపరంగి బుజ్జిబాబు ఎంపీపీ బోయిన్ కుమారి ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ సర్పంచ్ కుందేరి రామకృష్ణ దారకొండ సర్పంచ్ రాజు వైఎస్ సర్పంచ్ చంటిబాబు సీనియర్ నాయకులు బుజ్జి రామకృష్ణ అరుణ్ కొర్ర సుబ్బారావు కొర్ర బలరాం చిట్టిబాబు గుంట ఆనంద్ పాల్గొన్నారు.

## పద్మనాభం జంక్షన్లో భారీ అన్న సంతర్పణ

పద్మనాభం, జూన్ 2, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో కొలువైయున్న శ్రీ షిరిడి సాయిబాబా శ్రీ పార్వతమ్మ ఆలయాల 19వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయాల ధర్మకర్త జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మొకర అప్పలనాయుడు (అన్నమయ్య) ఆధ్వర్యంలో 5000 మందికి భారీ అన్నసంతర్పణ జరిగినది. ఆలయాల దర్శనానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ తండోపతండాలుగా వచ్చి అమ్మవారి దీవెనలను పొంది భారీ అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భారీ అన్న సంతర్పణ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ అవంతి మహేష్ పద్మనాభం మండల జడ్పిటిసి ఎస్.గిరిబాబు, పద్మనాభం మండల వైసిపి పార్టీ అధ్యక్షులు కే.లక్ష్మణ పద్మనాభ మాజీ ఎంపీటీసీ జి పద్మనాభ స్వామి పాల్గొన్నారు.

## విశాఖ రాజధానితో అభివృద్ధి వేగవంతం

### రాష్ట్ర పరిపాలన వికేంద్రీకరణ జేసీ చైర్మన్ ప్రొఫెసర్ హనుమంతు లజపతి రాయ్



అరకులోయ, జూన్ 2, ప్రభాతవార్త

విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా మారిస్తే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, అన్ని ప్రాంతాల అభివృద్ధితో పాటు, ఉత్తరాంధ్ర శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పరిపాలన వికేంద్రీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ హనుమంతు లజపతి రాయ్ అన్నారు. జై విశాఖ నినాదంతో అరకులోయ కు విచ్చేసిన ఆయన స్థానిక వినియోగదారుల సంఘాలు, గిరిజన విద్యార్థులతో కలిసి విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలని కోరుతూ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లజపతిరాయ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి 3 రాజధానుల ప్రస్తావన తెచ్చారన్నారు. తమ మదలో కూడా అదే ఆలోచన ఉండేదని తెలిపారు. అరకులోయలోని గిరిజన ప్రాంత ప్రజలు కూడా ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఈడిసిఓ చైర్మన్ మద్రి సత్యనారాయణ, జాతీయ వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు సమర్ధి రఘునాథ్, పాంగి శివప్రసాద్, కొర్రా భైరవ మూర్తి సతీష్ కుమారు, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు యలమంచిలి క్రీడాకారులు

యలమంచిలి, జూన్ 2, ప్రభాతవార్త



టైక్వాండో జాతీయ స్థాయి పోటీలకు యలమంచిలి సత్య స్పోర్ట్స్ అకాడమీకి చెందిన ఐదుగురు క్రీడాకారులు ఎంపికైనట్టు అకాడమీ ఫౌండర్ నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. స్కూల్ గేమ్స్ జాతీయ టైక్వాండో పోటీలకు ముగ్గురు, టైక్వాండో ఫెడరేషన్ నిర్వహించే జాతీయ పోటీలకు మరో ఇద్దరూ ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల ఆరో తేదీ నుంచి 12వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టైక్వాండో పోటీలకు యు.జయశ్రీ, రొట్ట పల్లవి, ఎల్.లహరి పాల్గొంటారని తెలిపారు. గత ఏడాది డిసెంబర్ నెలలో కడప జిల్లా రైల్వే కోడూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించిన ఈ ముగ్గురు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు అని తెలిపారు. అదే విధంగా ఈనెల 8 నుంచి 10 వరకు డెహ్రాడూన్ లో టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే సీనియర్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో గొల్లవిల్లి విజయ్ కుమార్, తుంపాల శ్వేత పాల్గొంటారని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి ఈ ఇద్దరు జాతీయ స్థాయికి ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో రాష్ట్రం తరఫున పాల్గొనున్న ఐదుగురు క్రీడాకారులను న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుత రెడ్డి, సహాయ కార్యదర్శి సిహెచ్.వేణుగోపాలరావు, కోశాధికారి బి.అర్జునరావు, ఉపాధ్యక్షులు ములంపాక అచ్చం నాయుడు అకాడమీ ప్రతినిధులు అభినందించారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

చోడవరం, జూన్ 2, ప్రభాతవార్త

చోడవరం శాఖ గ్రంథాలయంలో శుక్రవారం ఉదయం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అలాగే విద్యార్థులకు కథలు చదివించి వారిచే కథల పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు చోడవరం శాఖ గ్రంథాలయ అధికారిని జి.తిరుమల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిరోజూ నిర్వహించే వేసవి శిక్షణ కార్యక్రమాలను చూసి గ్రంథాలయ అధికారానికి ప్రశంసల జల్లు కురిపించారు.

## 4న జంపిన మోదమ్మ పండుగ

మాడుగుల, జూన్ 2, ప్రభాతవార్త

మాడుగుల మండలం జంపిన గ్రామంలో గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ వారి పండగ మహోత్సవం ఈ నెల 4న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా ఆరోజు ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పణ, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలుచోట్ల సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ వారు తెలిపారు. ఈ పండుగను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైకాపాలోకి చేరిన టిడిపి కార్యకర్తలు

మాడుగుల, జూన్ 2, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని వీరవల్లి అగ్రహారం గ్రామానికి చెందిన ఐదుగురు తెలుగుదేశం పార్టీ నాయకులు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సమక్షంలోవైకాపా పార్టీలో చేరారు. శుక్రవారం ఆ గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన మంత్రి ముత్యాల నాయుడు వారికిపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. స్థానిక పార్టీ నాయకుల సమక్షంలో సత్తిబాబు (గురుస్వామి), నాగేశ్వర్ రావు, రాజు, స్వామి నాయుడు పార్టీలో చేరారు.

## తగరపువలసలో ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు

భీమునిపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో కైతపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ధన సహాయంతో ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంక్ శుక్రవారం ప్రారంభించారు. వి.ఎస్.ఆర్. కలెక్షన్స్ దగ్గర కైతపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ ఫుడ్ బ్యాంక్ ఫ్రిడ్జ్‌ను పేద ప్రజల కోసం పూర్తి అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. వివిధ ఫంక్షన్స్‌లో లేదా ఇతర కార్యక్రమాల్లో మిగిలిన ఆహార పదార్థాలను ఇందులో ఉంచడం జరుగుతుందని, అవసరమైన వాళ్ళు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తీసుకోవచ్చునని ఆయన చెప్పారు. ఆహారం విలువైనదని, మన ఇళ్ళలో జరిగే వివిధ కార్యక్రమాల్లో మిగిలిన ఆహారాన్ని ఇక్కడ పెడితే ఎంతో మంది పేదవారికి ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భీమిలి నీడి వెల్ఫేర్ సభ్యులు వెంపాడ శ్రీనివాసరెడ్డి, వాండ్రాసి సతీష్, టి.విజయ్, కె.శ్రీను, ఎస్.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఐశ్వర్యలక్ష్మీ అమ్మవారికి లక్ష్మీ హవనం

భీమునిపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

భీమిలి శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చిన జీయర్ స్వామివారి చేతుల మీదుగా శ్రీ ఐశ్వర్యలక్ష్మీ అమ్మవారికి లక్ష్మీ హవనం అతి వైభవంగా జరిగినది. భక్తులందరికి అనుగ్రహభాషణం చేసి, స్వామి వారి మంగళా శాసనములు అందజేసినారు. ఈ కార్యక్రమం ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కె.ఎస్.ఎన్.మూర్తి, కె.శ్రీనివాసరావు, కె.వి.భానోజీరావు, కె.చంద్రశేఖర్, వి.తాతాజీ, మూర్తి, వారి ఆధ్వర్యంలో జరుగగా, శ్రీమాన్ ముప్పిరాల అనంతాచార్యుల వారు, వారి శిష్యబృందం, ఆలయ అర్చకులు శేషాచార్యులు, మనోజ్, విష్ణు వారి పర్యవేక్షణలో అతి వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో భీమిలి, తగరపువలస ప్రాంతాలకు చెందిన అశేష భక్త జనులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందిరి.

## ఐదు రోడ్ల జంక్షన్ నుంచి వన్వే ట్రాఫిక్

నర్సీపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలో ఐదు రోడ్ల జంక్షన్ నుంచి పూర్తి స్థాయి వన్వే ట్రాఫిక్ అమలు చేస్తున్నామని నర్సీపట్నం టౌన్ పోలీసులు తెలిపారు. గురువారం నుంచి అమలవుతున్న నిబంధనలు ప్రకారం గొలుగొండ మండలం కేడిపేట వైపు నుంచి వచ్చే వాహనాలు ఆటోలు, వ్యాన్లు, లారీలు, బస్సులు ఖచ్చితంగా కృష్ణ బజార్ సెంటర్, అబిడ్ సెంటర్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్కు చేరుకోవాలని సూచించారు. టూ వీలర్స్ వాహనాలకు మినహాయింపు ఉందన్నారు.

## సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలి కలెక్టర్ : దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు, జూన్ 2, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దారేల పంచాయితీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి నాలుగోసారి సమస్యలు తీసుకుని వెళుతున్నానని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. శుక్రవారం పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన స్పందనలో పంచాయితీ సమస్యలపై కలెక్టర్ కు సర్పంచ్ వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ దారేల పంచాయితీలో నెలకొన్న సమస్యలపై అధికారుల దృష్టికి అనేక మార్లు విజ్ఞప్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ క్రింది స్థాయి అధికారులను ఆదేశించినప్పటికీ కనీసం ఎస్టిమేషన్స్ వేయలేని దౌర్భాగ్య స్థితిలో క్రింది స్థాయి ఉన్నతాధికారులు ఉన్నారని ముఖ్యంగా పంచాయతీలో డ్రైనేజీ రోడ్లు సిసి రోడ్లు నత్త నడకన సాగుతున్న సచివాలయ బిల్డింగ్ మెడికల్, అంగన్వాడి సెంటర్ ప్రహరీ గోడ భీమ్ గూడా నుండి పంచవరపు తారు రోడ్డు పెద్ద పేట పెద్దగూడ వరకు తారు రోడ్డు గిరిజన మాలి రైతులు పండించే వ్యవసాయ భూమికి ఫెన్సింగ్ ఇతర సమస్యలతో పాటు మరి ముఖ్యంగా మాలిఫుట్ గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని అనేకమార్లు అధికారులు హామీలు ఇస్తున్న ఆచరణలో సాధ్యం కావడం లేదని శిథిల వ్యవస్థలో ఉన్న మాలిపోటు బ్రిడ్జిలు వెంటనే ఎస్టిమేషన్ ఏసి ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు.



హెటిరో సంస్థ ఒక ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా అన్ని విభాగాలకు నిర్వహించిన వృత్తిపరమైన ప్రగతికి సంబంధించి విజయం సాధించిన విజేతలను అభినందిస్తున్న సంస్థ డైరెక్టర్ ఎం మోహన్ రెడ్డి ఉన్న దృశ్యం..... వీరితోపాటు సంస్థ ప్రతినిధులు ఎం.సుబ్బారెడ్డి, కుల్లయ్య రెడ్డి ఆయా విభాగాలకు సంబంధించిన ఇన్చార్జిలు హెచ్ఓడీలు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## రాష్ట్రంలో 8 జిల్లాలకు కొత్త రిజిస్ట్రార్లు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 8 జిల్లాలకు కొత్త రిజిస్ట్రా ట్రర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయనగరం, మచిలీపట్టణం, తిరుపతి, విశాఖ, వైఎస్సార్ కడప, ప్రకాశం(ఒంగోలు) జిల్లాల రిజిస్ట్రార్లురు, ఇతర జిల్లాలకు బదిలీ చేసారు. రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ హోదాలోని ఇద్దరిని మచిలీపట్టణం(కృష్ణా) విజయనగరం జిల్లా రిజిస్ట్రార్లుగా నియమించారు. విశాఖ డీఆర్ మూర్తికి ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తిరుపతి హథీరాం జీమఠం భూములు రిజిస్ట్రేషన్లల్లో అవకతవకలుజరిగాయన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తిరుపతి డీఆర్ పీవీఎస్ బాబును కడపకు బదిలీ చేసారు. మరో వైపు జోన్-1లో



## మోక్షప్రదాయం గోవిందుని 'దివ్యరథం'

**తిరుపతి, జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే" ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని చాటిచెప్పేలా తిరుపతిలోని గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులు ఉదయం రథంపై అధిరోహించి భక్తకోటిని కటాక్షించారు. భక్తులే అశ్వాలుగా గోవింద నామస్మరణల మధ్య అత్యంత భక్తివిశ్వా సాలతో లాగిన ఈ రథోత్సవం మాఢ వీధుల్లో కన్నులపండువగా సాగింది. టిటిడి ఆధ్వర్యంలోని గోవిందరాజస్వామి ఆలయంలో తొమ్మిదిరోజులపాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు శుక్రవారం ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయం నుంచి భూదేవిశ్రీదేవిసమేత గోవిందరాజస్వామి వెలుపలకు వచ్చి విశేషఅలంకృతులై దివ్యరథంపై కొలువుదీరారు. వేదమంత్రో చ్చరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన మహోన్నరథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు గోవిందరాజా గోవింద నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతు లయ్యారు. మాఢవీధులలో అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు సమర్పించారు. రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధిసారధి, మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంలో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మశరీరం వేరని ,ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఈ రథోత్సవంలో పెద్దజీయర్స్వామి, చిన్న జీయర్స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.



### పద్మావతి చిన్నపిల్లల సూపర్స్పెషాలిటీలో

## డిసెంబర్ నాటికి ఆరురకాల సేవలు

### రాష్ట్రప్రభుత్వ సిజె డాక్టర్ జవహర్రెడ్డి

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం విద్య,వైద్యంకు అందిస్తున్న సేవల్లో భాగంగా తిరుపతిలో దాతల సహకారంతో ఆధునీకంగా నిర్మితమవుతున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్స్పెషాలిటీ ఆస్పత్రిలో స్పెషాలిటీ వైద్యసేవలు డిసెంబర్నాటికి అందుబాటులోకి రావాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ దిశగా పనులు వేగంగా చేపట్టాలని, ప్రణాళికలు సిద్దంచేయాలని సూచించారు. ఇప్పటికే తిరుపతిలో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో పిల్లల గుండె శస్త్రచికిత్సలకోసం దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన పిల్లలకు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి ఉచితంగా అందించడం ఆనందంగా ఉందన్నారు. ఆస్పత్రిలో వైద్యుల పనితీరు, సేవలను డాక్టర్ జవహర్రెడ్డి అభినందించారు. తిరుమల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల సూపర్స్పెషాలిటీ ఆస్పత్రి భవనం నిర్మాణ పనులను సిఎస్ డాక్టర్ జవహర్రెడ్డి పరిశీలించారు. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి ,ఆర్ఎంఒ డాక్టర్ భరత్తో కలసి సిఎస్ ఆస్పత్రిని సందర్శించి పనులను పరిశీలించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి పద్మావతి సూపర్స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆరురకాల సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందించే దిశగా చూడాలన్నారు. అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించుకుని ఆధునిక వైద్యపరికరాలు కొనుగోలుచేయనున్నట్లు తెలిపారు. హృదయాలయంలో జనరల్ వార్డులు, ఆపరేషన్ థియేటర్లు పరిశీలించారు. పద్మావతిలో కార్పొరేట్ స్థాయి కంటే మెరుగ్గా వైద్యసేవలందించడం ఆనందంగా ఉందన్నారు.



## శాస్త్రోక్తంగా గోవిందుని జ్యేష్టాభిషేకం

**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్టమాసంలో జ్యేష్టాపౌర్ణమికి ముగిసేలాగా మూడురోజులపాటు వైఖానస ఆగమోక్తంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని సంపంగి ప్రాకారంలో జరిపించే జ్యేష్టాభిషేక ఉత్సవాలు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా మొదలయ్యాయి. ఏడాదిపాటు ఏడుకొండలవాడి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి అనేక సేవలు, కైంకర్యాలు జరుగుతాయి. ఈ సేవల్లో స్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షించేందుకు జ్యేష్టాభిషేకాలు నిర్వహించడం పరిపాటి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలోపల సంపంగిప్రాకారంలో ఉత్సవమూర్తులను వేంచేపుచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు, వేదపండితులు వేదోక్తంగా శ్రీసూక్తం, భూసూక్తం, పురుషసూక్తం, నీలాసూక్తం, నారాయణసూక్తాలను పఠిస్తూవేదపఠనాలతో బంగారుకవచాలను తొలగించి పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో పవిత్రంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం విశేషపూజాది కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా ఉత్సవమూర్తులకు వజ్రకవచం ధరింపజేశారు. సాయంత్రం సహస్రదీపాలంకారసేవలోనూ శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వజ్రకవచంలోనే వయ్యారంగా ఊయలలూగి ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షణగా ఆలయంలోపలకు చేరుకున్నారు. గృహస్థభక్తులకు స్వామివారి ప్రసాదంగా చిన్నలడ్డూ బహుమానం అందజేశారు. ఈ తొలిరోజు కార్యక్రమాల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, టిటిడి బోర్డుసభ్యుడు మారుతీప్రసాద్, ఆలయప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కిరణ్దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

## విపత్తులు ఎదుర్కొనేలా చర్యలు: జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తులు ఎదురైనపుడు వాటిని ఎదుర్కోనేందుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. విపత్తులు సంభవించినపుడు అనుసరించాల్సిన వ్యూహం, చర్యలు, ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశాలున్న ప్రాంతాల ను గుర్తించాలని చెప్పారు.

## ప్రమాదాల నివారణకు ఆరు చెక్పాయింట్స్

### కాంక్రీట్ రీటైనింగ్ గోడల నిర్మాణం

### వాహనాల ఓవర్టేక్ నియంత్రణకు చర్యలు



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దేశంనలుమూలల నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు గోవిందుని దర్శనానంతరం కూడా సురక్షితంగా తిరుపతికి దిగివెళ్ళేలా ,ప్రమాదాలు జరగకుండా నివారణకు చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. దీనిపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు తిరుమల పోలీసు, విజిలెన్స్, రవాణా, ఆర్టీసి విభాగాలు ప్రణాళికలు రూపొందించుకోవాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. మొదటిఘాట్లో తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన వ్యూహంపై శుక్రవారం టిటిడి ఇఒ ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహాకిశోర్, తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య, ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్యతో కలసి సమీక్షించారు. మొదటిఘాట్లో తిరుమల నుంచి తిరుపతికి వాహనాలు దిగే సమయంలో 1వ మలుపు, 7వమైలు, లింకురోడ్డు, గరుడ ఆకారం, దివ్యారామం ప్రాంతాల్లో చెక్పాయింట్లు ఏర్పాటు, రెండో ఘాట్ తరహాలో కాంక్రీట్ రీటైనింగ్ గోడలు నిర్మాణం, ఘాట్రోడ్డులో వేగనియంత్రణ, వాహనాలు ఓవర్టేక్ తదితర వాటిపై చర్యలు తీసుకునేందుకు చూడాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగి క్షతగాత్రులైతే వారిని తిరుపతిలో స్విమ్స్, బర్డ్ ఆస్పత్రులకు తరలించేలా అంబులెన్స్లు, వైద్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### రైల్వే అవినీతి నిర్మూలన ముఖ్య అధికారి అరవింద్ అల్లేడే..



అవినీతిపై రైల్వేలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న జోనల్ అవినీతి నిర్మూలన ముఖ్య అధికారి అరవింద్ అల్లేడే

**గుంతకల్లు రైల్వే, జూన్ 2 ప్రభాతవార్త:** సమాజంలో దృగ్విషయమైన అవినీతిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దక్షిణ మధ్య రైల్వేజోనల్ అవినీతి నిర్మూలన ముఖ్య అధికారి అరవింద్ అల్లేడే పేర్కొన్నారు. స్థానిక డిఆర్ఎం కారార్యలయంలో గురువారం అవినీతి అంశంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సదస్సులో ఆయన మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంపై, సామాన్య ప్రజలపై, అవినీతి ప్రపంచ వ్యాప్తంగా విస్తృత ప్రభావాన్ని చూపుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలకు పెను సవాలుగా మారిందన్నారు. అవినీతి వృశంఖల మవటానికి మూలకారణాలను గుర్తించి, అవినీతి నిర్మూలన చట్టానికి పక్కాగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సదస్సులో విజిలెన్స్ విభాగానికి చెందిన రైల్వేజోనల్ ఉన్నతాధికారులు, డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు ఎడిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, అక్కిరెడ్డి, ప్రశాంత్కుమార్, శ్రావణ్కుమార్, జయశంకర్ చౌహాన్, ప్రదీప్బాబు, సుదర్శన్రెడ్డి, గంగరాజు, పుష్పరాజ్ మంగాచార్యులు, శీతల్ బన్సల్, శివప్రసాద్ డివిజన్కు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఎస్డిజిఎం అరవింద్ అల్లేడే, డిఆర్ఎం వెంకట రమణారెడ్డి అదనపు డిఆర్ఎంలు, సంబంధిత అధికారులతో కలిసి స్థానిక రైల్వే స్టేషన్, గుత్తి డీజిల్ షెడ్లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.

## రవాణాశాఖలో రోస్టర్ కమ్ మెరిట్లో ప్రమోషన్స్ ఇవ్వాలి

### రాష్ట్ర రెవెన్యూను నష్టపరచిన అధికారులపై చర్యలు తీసుకోండి: దళిత సేనా సమతా సైనికదళ్ డిమాండ్

**విజయవాడ, జూన్ 2, ప్రభాతవార్త :** రవాణాశాఖలో రోస్టర్ కమ్ మెరిట్ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని రాష్ట్ర రెవెన్యూకు నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత జెఎసి నేత సమతా సైనిక దళ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం డిమాండ్ చేశారు. శుక్రవారం గవర్నరుపేటలోని అంబేద్కర్ భవన్లో దళిత జెఎసి ఆధ్వర్యంలో రవాణాశాఖలోని అవకతవకలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖలో రోస్టర్ కమ్ మెరిట్ ప్రాతిపదికన కాకుండా ఉద్యోగులు ప్రమోషన్స్ కేవలం మెరిట్ ప్రాతిపదికన ఇస్తున్నారని మెరిట్కమ్ రోస్టర్ రిజిష్టర్ అనేది ఎస్సీ, ఎస్టీ, బిసి, పిహెచ్లకు కేటాయించిన రోస్టర్ ప్రకారం రిక్రూట్మెంట్లో మెరిట్ ర్యాంక్ డేట్ ఆఫ్ బర్త్ సహాయంతో తయారుచేయబడిన ప్రమోషన్ రిజిష్టర్ అని అన్నారు. ఏపి రాష్ట్ర మరియు సబార్డినేట్ సర్వీస్ రూల్స్1996లోని రూల్ 22 మరియు 22ఎ నిబంధనలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగలు,



సమావేశంలో మాట్లాడుతున్న దళిత జెఎసి నేత సమతా సైనిక దళ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం

వెనుకబడిన కులాలు, మహిళలు, శారీరక వికలాంగులు రోస్టర్ విధానం ప్రకారం చేయాలని, డిటిసి స్థాయి అధికారిని విజయవాడ హెడ్ ఆఫీసుకుపిలిపించి కొన్ని నెలలగా ఉద్యోగం ఇవ్వకుండా, అటెండర్ పనులు చేయిస్తూ మానసికంగావేదిస్తూ ఆనందం పొందే ఎస్సీఉద్యోగిని ఏ రూల్ లేనప్పటికి తనకు వ్యతిరేకంగా ఉన్నవారిని కక్షసాధింపు చర్యగా విజయవాడ నుండి అనంతపురం వేయడం జరిగింది. షెడ్యూలు కులాల ఉద్యోగికి మూడు ఇంక్రిమెంట్లు కట్ చేయడం, లాక్డౌన్లో సస్పెండ్ చేయడం, విజయవాడ నిడమానూరు టయోటా షోరూంలో లైఫ్ టాక్స్ కోట్ల కుంభకోణానికి బాధ్యతలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఎరుకల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మోహన్కుమార్ ధర్మ, ఎస్సీ, ఎస్టీ, బిసి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ స్వరూప్దత్, బహుజన సంఘర్షణ సమితి నాయకులు చర్చిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదుకోవాలంటూ సిఎంను కలిసిన బాధితులు

### తక్షణమే సాయం అందించాలని కలెక్టర్కు ఆదేశం

### గంటల వ్యవధిలోనే చెక్కులు పంపిణీ చేసిన

### గుంటూరు జిల్లా కలెక్టర్

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ యంత్ర సేవా పథకం రెండో విడత ప్రారంభోత్సవానికి శుక్రవారం గుంటూరు సిటీకి విచ్చేసిన సిఎం జగన్ మోహన్రెడ్డిని ప్రాణాం తక జబ్బు సమస్యలతోకలిసి బాధితుల సమస్య లను తెలుసుకుని వారికి 24 గంటల్లోనే సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ను సిఎం ఆదేశించారు. సిఎం జగన్ మోహన్రెడ్డి బాధితులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని విసి హాలులో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జెసి. జి.రాజకుమారి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిఆర్వో కె.చంద్రశేఖరరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, జిడిసిసిబి ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులుతో కలసి అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ ఫరూఖ్ ఆలీ, షేక్ ఖాదర్ బాషాలకు తక్షణసాయం కింద ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కులను అందజేయటం జరిగింది.. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ యంత్రసేవా పథకం రెండో విడత ప్రారంభోత్సవానికి గుంటూరు నగరానికి విచ్చేసిన సిఎంకు అనారోగ్య సమస్యతోగుంటూరు నగరం శ్రీనివాసరావుపేటకు చెందిన 14 సంవత్సరాల వయస్సు ఉన్న సయ్యద్ ఫరూఖ్ ఆలీ, మరియు 15 సంవత్సరాల వయస్సు ఉన్న షేక్ ఖాదర్ బాష తల్లిదండ్రులు సిఎంను కలవటం జరిగిందన్నారు. సిఎం ఇరువురికి తక్షణసాయం కింద చెరో లక్ష అందించాల్సిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశిం చటం జరిగిందన్నారు.. సయ్యద్ ఫరూఖ్ ఆలీ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడని , థైరాయిడ్, లివర్ సమస్యలు కూడ ఉన్నాయని, ప్రభుత్వం నుంచి నెలనెలా తలసేమియా పెన్షన్ రూ. 10 వేలు అందించటం జరుగుతుందన్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు సిఎం కార్యాలయం స్పెషల్ సెక్రటరీ డాక్టర్ హరికృష్ణ బృందంచే వైద్యపరీక్షలు అందించి మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు ప్రభుత్వం కృషిచే స్తుం దని తెలిపారు. అలాగే గుంటూరు నగరం శ్రీనివాసరావుపేటకు చెందిన 15 ఏళ్ల వయసున్న షేక్ ఖాదర్ బాషా పుట్టుకతోనే మానసిక వికలాంగుడని, ఇతనికి వికలాంగుల పెన్షన్ నెలకు మూడువేలు అందించటం జరుగుతుందన్నారు. షేక్ ఖాదర్ బాషాకు మెడికల్ పెన్షన్ పొందటానికి అర్హత పరిశీలించి మెడికల్ పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామనానరు. అలాగే ప్రభుత్వ ఖర్చుతో పూర్తి వైద్యసాయం అందించటం జరుగుతుందన్నారు.



శుక్రవారం గుంటూరులో సిఎం జగన్ను కలిసిన బాధితులకు ఆర్థికసాయం కింద చెక్కులు అందించిన గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్రెడ్డి

## రోహిణి కార్తె విశ్వరూపం: వేకువ జాము నుంచే సెగలు

### తల్లడిల్లుతున్న జనం

**శ్రీకాళహస్తి,జూన్ 2 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రంలోని ప్రజలు ఎండలతో తల్లడిల్లుతున్నారు. రోహిని కార్తె తన విశ్వరూపాన్ని చూపుతుంది. రోహిణిలో రోళ్లు పగులుతాయనే నానుడి ఎందుకు వచ్చిందో ప్రస్తుతం భానుడు చూపుతున్న ప్రతాపాన్ని బట్టి తెలుస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఎండలు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. సూర్యోదయంకన్నా ముందు నుంచే ఎండ వేడిమి సెగలు ప్రారంభమౌతున్నాయి. మరీ మధ్యాహ్నం వేళల్లో ఎసిలు కూడా సరిపోవటం లేదంటే పరిస్థితి అర్థమౌతుంది.

**వాతావరణంలో మార్పు :** ఎండా కాలం. సాధారణంగా ఈ ప్రాంతాల్లో ఎండలు అధికంగా ఉన్నా చుట్టుపక్కల అడవులు. చల్లగా ఉంటుంది. గత కొన్నేళ్ళుగా వర్షాభావంతో నీటి మట్టాలు తగ్గాయి. పచ్చటి పొలాలు కనుమరుగయ్యాయి. అడువులు ఎండి పోయాయి. దీనికి తోడు రహదారులు మన నాగరికతకు నిదర్శనాలంటూ వాడవాడల్లో సిమెంటు రోడ్లు నిర్మించారు. దాంతో చినుకు పడితే పడిన నీరంతా నదుల పాలు, సముద్రం పాలౌతున్నాయి. ఎండలను తట్టుకునే పరిస్థితి లేక ముసలి ముతక ఆకాల మృత్యువు పాలౌతున్నారు. ఆసుపత్రులు నిండా జనం సెలైన్లు పెట్టించుకుంటున్నారు.

**రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు:** ఏరోజు కా రోజూ ఎండలు తగ్గుతాయనే ఆశలు తప్ప రోహిణి కార్తె దడ పుట్టిస్తుంది. గతంలో రోహిణి కార్తెలో రోళ్ళు పగులుతాయనేనానుడి ఉంది. ఈ నేపథ్యంలో ఎండలు దడపుట్టిస్తున్నాయి. కానీ ఉదయం ఆకాశం మేఘావృతమైనా మధ్యాహ్నానికి ఎండ 43-44దాటిన డిగ్రీల సెల్సియస్గా నమోదౌతుంది. ఇక రోడ్ల మీద నడక దుర్లభంగా మారింది. సెగల కారణంగా మధ్యాహ్నం 1 గంటల నుంచి జనం కనబడటం లేదు. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో రోడ్ల మీద నడిచే వారు ఇంటికెళ్ళగానే పడి పోతు న్నారు. గతంలో భూగర్భ జలాలు బాగున్న పుడు ఎండలున్నా చల్లటి గాలులతో ఉపశమ నం పొందుతున్నారు. కానీ నేడు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. శివయ్యకే ధారా పాత్రను ఏర్పాటు చేస్తున్నారంటే పరిస్థితి ఏమిటన్నది అర్థమౌతుంది.



శివయ్యకు ధారా పాత్ర ఏర్పాటు చేసిన దృశ్యం

**రోహిణి ప్రతాపం:** సాధారణంగా ఎండాకాలం లోనికార్తెల్లో రోహిణి' ప్రమాదకరమైనదనే వాదన ఉంది. పూర్వం రోహిణిలో రోళ్ళు పగు లుతాయనే నానుడిఉంది. అయితే ఈ ఏడాది రోహిణి ప్రతాపంచూపుతుంది. ఎండలు దడపు ట్టిస్తున్నాయి. ఎప్పుడు ఏంజరుగుతుందో తెలి యని స్థితిచోటుచేసుకుంది. బాబోయ్ఎండలు ఎప్పుడూ చూడలేదంటూవృద్ధులు వాపోతున్నారు.

## డబ్బు కోసం అత్తమామలపై దాడి మామ మృతి, ఆస్పత్రిపాలైన అత్త

**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 2,ప్రభాతవార్త:** కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో అత్త, మామలపై అల్లుడు దాడి చేసిన సంఘటన జరి గింది. మంగళవారం ఉదయం జరిగిన సంఘటనకు సంబంధించిన వివరా లను పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దొమ్మేరుకు చెందిన నందిగం గోపి అనే వ్యక్తి భార్యతో పాటు అత్తింటిలోనే గత కొంత కాలంగా మకాం ఉంటున్నాడు. పొలం విక్రయించిన సొమ్ము విషయంలో అత్తమా మలతో తగువుకు దిగి చిన్న గ్యాస్ సిలిండర్తో అత్తమామలపై అల్లుడు దాడి చేశారు. దీంతో బలమైన గాయం అయి మామ రాయంకుల శ్రీరామ కృష్ణ (63) సంవత్సరాలు అక్కడికక్కడే మృతిచెందారు. అత్త బేబికి గాయా లు కాగా ఆస్పత్రికి తరలించారు. కొవ్వూరు రూరల్ ఎస్సై జి. సతీష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు

### రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలవారికి అందుతున్నాయని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ ,వెనుకబడినతరగతుల శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. నాలుగేళ్ళలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. చేసిన మంచిపనులే మళ్ళీ వైసిపిని గెలిపిస్తాయని తెలిపారు. శుక్రవారం వేకువ జామున కుటుంబసభ్యులతో కలసి తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు. వేకువజామున గోవిందుని అభిషేకసేవలో పాల్గొన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన డిప్యూటీ ఇఒపి.హరీంద్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంట తిరుపతిజిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి భాస్కర్రెడ్డి ఉన్నారు.

## ప్రజలు ఆనందంగా ఉండాలి

### వెంకన్న అభిషేకసేవలో రాష్ట్ర సిఎస్ డాక్టర్ జవహర్రెడ్డి



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్రెడ్డి తెలిపారు. రాష్ట్రంలలో ప్రజలకు అన్ని విధాలా మంచి జరిగేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సంతోషంగా జీవించాలని ప్రార్థించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్రెడ్డి శుక్రవారం వేకువజామున తిరుమల ఆలయం వద్దకు చేరుకు న్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. వేకువజామున శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన డిప్యూటీఇఒ పి.హరీంద్రనాథ్ తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం

### సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రమణియన్



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసు కుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామ సుబ్రమణియన్ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయం ఆలయం వద్దకు చేరు కున్నారు. వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి విఐపి బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిదర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రిసెప్షన్ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఓఎస్డి రామకృష్ణ న్యాయమూర్తి వెంట ఉన్నారు.



## భక్తుల భద్రతకోసం అలిపిరిలో వాహనాల కండిషన్ తనిఖీలు

**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులు వాహనాలు తిరుమల ఘాట్లో ప్రమాదాలకు గురవుతుండటంతో ఇకనుండి అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాల సామర్థ్యం పరీక్షించిన తరువాత అనుమతించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల పిట్నెస్ తనిఖీ చేసే అధునాతన పరికరాలను అమర్చేందుకు సిద్ధమయ్యారు. భక్తుల భద్రత దృష్ట్యా టిటిడి అనేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో తిరుమలకు వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసేలా అధునాతన యంత్ర పరికరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాల తనిఖీ ఆలస్యం కావడం, యాత్రికులు ఇబ్బందులు పడటం జరుగుతోంది. తనిఖీ కేంద్రంలో విజిలెన్స్, ఎస్పిఎఫ్ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా వాహనాలు డ్రైవర్ల అనుభవంలేక ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇకపై ప్రమాదాలుజరగకుండా వాహనాల కండిషన్ కూడా తనిఖీ చేసేలా చూస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు.



## మొదటిఘాట్లో రైలింగ్ను ఢీకొన్న కారు

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలస్వామి దర్శనానంతరం తిరుమల నుంచి తిరుపతికి కారులో దిగుతున్న తెలంగాణాప్రాంత భక్తుల వాహనం శుక్రవారం మధ్యాహ్నం చివరిమలుపువద్ద అదుపుతప్పి రైలింగ్ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారుముందు భాగం ధ్వంసమైంది, ఎయిర్బ్యాగ్స్ తెరచుకోవడంతో కారులో ఉన్న నలుగురు భక్తులు ప్రమాదం లేకుండా బయటపడ్డారు. డ్రైవర్ కారును నడపడంలో అదుపుతప్పడంతోనే చిన్నపాటి ప్రమాదం జరిగింది. తెలంగాణ భక్తులు కారును తిరుపతికి తరలించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## నర్సాపూర్-యశ్వంతపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జూన్ 2 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్ ముగుస్తున్న తరుణంలో రిటర్న్ జర్నీ చేసే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మ ధ్య రైల్వే, నర్సా పూర్-యశ్వంతపూర్-నర్సా పూర్ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సా పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07687 ప్రత్యేక ఎక్స్ప్రెస్ రైలు ఈనె 04న ఆదివారం మధ్యాహ్నం 3:10 గంటలకు నర్సా పూర్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07688 ప్రత్యేక ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 05న, సోమవారం మధ్యాహ్నం 3:50గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 8:30 గంటలకు నర్సా పూర్ చేరుకుంటుంది. ఈ రైలు మార్గ మధ్యంలో.. పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్స రావుపేట, దొనకొండ, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్, అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, యలహంక, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

03-06Pg7exHMNWJQE:Layout 1 6/3/23 12:01 AM Page 1



# రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టు పాలన సాగిస్తున్న జగన్

## నిరుపేదలను అన్ని రకాలుగా ఆదుకుంటాం

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం

## వివిధ రంగాల మేధావుల ముఖాముఖిలో లోకేష్

**ప్రొద్దుటూరు, జూన్ 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షనిస్టు పాలన కొనగిస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగలం పాదయాత్ర నేపథ్యంలో ప్రొద్దుటూరులో వివిధ రంగాల మేధావులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లేవవెత్తిన సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసి సైబర్ గ్రిడ్డును బలోపేతం చేస్తామన్నారు. అడ్వకేట్ గుమస్తాలలో నిరుపేదలున్నారని వారి కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించి ఇప్పటికే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మహిళా శక్తి అనే పథకాన్ని ప్రకటించిన సంగతి గుర్తు చేశారు. అందులో భాగంగా 19 ఏళ్ల నుండి 59 ఏళ్ల వయసు గల మహిళలకు ప్రతి నెల రూ.1500లు ఆర్థిక సహాయం. దీపం పథకం ద్వారా ప్రతి సంవత్సరం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం తల్లికి వందనం ద్వారా కుటుంబంలోని ప్రతి బిడ్డకు రూ.15వేలు ఆర్థిక సహాయం, అలాగే ఆర్టీసీ బస్సులో జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణం ఇలాంటి పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఊరట కల్పించాలని తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. పేదవారిని గుర్తించి స్వయం ఉపాధి ద్వారా ఐదు సంవత్సరాలలో రెట్టింపు ఆదాయం పెంచే దిశగా టిడిపి బాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ సంక్షేమ పథకాలన్ని ఎలా అమలు చేస్తారన్న వైసిపి నాయకుల వ్యాఖ్యలకు ఆయన సమాధానం ఇస్తూ జగన్ అప్పుల అప్పారావు అయితే చంద్రన్న సంపద సృష్టికర్త అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుబడుల ద్వారా ప్రతి ఒక్కరికి చేతినిండా పని కల్పించడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, ఆగడాలను ప్రశ్నిస్తున్న మీకు కూడా అవమానాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం తరహాలో బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గత చంద్రబాబు పాలనకు నేటి జగన్ పాలన పరిస్థితులు ఎలా ఉన్నాయో గమనించాలని కోరారు. అన్ని రంగాల ప్రజలు వైసిపి ప్రభుత్వానికి బాధితులుగా మిగిలారన్నారు. అలాగే రాష్ట్రంలో పెంచిన కరెంటు చార్జీలు గ్యాస్ ధరలు ఆర్టీసి చార్జీలు అనేక రకాల పన్నుల వల్ల ప్రజలకు మోయలేని భారాన్ని జగన్ ప్రభుత్వం మోపుతోందని విమర్శించారు. ప్రముఖ వ్యాపార సంస్థలు ఇతర రాష్ట్రాలతో పోటీపడే పరిస్థితి నేడు లేదన్నారు. లారీలకు గ్రీన్ టాక్స్ పేరుతో ప్రక్క రాష్ట్రాలలో వందల రూపాయలతో పన్నులు వసూలు చేస్తే మన రాష్ట్రంలో వేలల్లో వసూలు చేయడం బాధాకరమన్నారు. 30 శాతం రోడ్ టాక్స్ పెంచబోతున్నట్లు తెలిపారు. గత చంద్రబాబు పాలనలో 40వేల పరిశ్రమలతో 6 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. కడప జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీలు తెచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ప్రత్యేకంగా యువతపై పవిత్రమైన బాధ్యత ఉందన్నారు. అన్ని రంగాలలో రాష్ట్రం అగ్రభాగన నిలపాలంటే చంద్రబాబుకే సాధ్యమన్నారు. యువతలో చైతన్యం తెచ్చేందుకు 114 రోజులుగా ఇంటి ముఖం చూడక పాదయాత్ర కొనసాగిస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధిపై ఎమ్మెల్యేలను, ఎంపీలలను నిలదీస్తూ సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని యువతకు పిలుపునిచ్చారు. 23 మంది ఎంపిలను ఇచ్చినా ప్రత్యేక హోదా హామీ తుంగలో తొక్కిన వైనాన్ని గుర్తు చేశారు. ఒక్క పరిశ్రమ అయినా తీసుకు రాగలిగారా కోడిగుడ్డు మంత్రి అని ఏద్దేవా చేశారు. ప్రక్క రాష్ట్రాల్లో పరిశ్రమలు పెట్టుబడులు వెల్లువెత్తుతుంటే మన రాష్ట్రంలో దానికి భిన్నంగా దాడులు ఆరాచక పాలన కొనసాగుతుందన్నారు. పొరపాటున 2024లో తిరిగి జగన్ ముఖ్యమంత్రిగా వస్తే భవిష్యత్తులో రాష్ట్రాన్ని కాపాడే వాడే లేరన్నారు. ప్రత్యేకంగా శాంతియుతంగా ఉండాల్సిన ప్రొద్దుటూరు పట్టణం నేటి పరిస్థితులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. తాను చేస్తున్న యువగలం పాదయాత్రకు అడ్డంకులు సృష్టించే దిశగా స్థానిక ఎమ్మెల్యే చంద్రన్నను కించపరిచే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇక్కడి పరిస్థితులను ప్రజలను గమనించాలని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రొద్దుటూరులో పసుపు జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదిన ప్రొద్దుటూరులో బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజేయులు కోరారు. స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీతోనే నడుస్తున్నామని కాని బిసిలకు తగిన ంత అవకాశాలు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు.

దీనిపై స్పందించిన లోకేష్ బిసిలపై చిత్తశుద్ధి టిడిపికి ఉందని ప్రొద్దుటూరు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే బిసి నేత నందం సుబ్బయ్యను హత్య చేస్తే నాడు బిసి సంఘాలు మాట్లాడకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. ఆ కుటుంబాన్ని ఆదుకొని ఇద్దరు పిల్లల చదువుల బాధ్యత టిడిపి తీసుకుందని గుర్తు చేశారు. కాని నాడు నేడు తెలుగుదేశం పార్టీలో బిసిలకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. అయినా ఉమ్మడి కడప జిల్లాలో చట్ట సభలలో ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ భాగస్వామ్యం కల్పించేందుకు తాను బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, టిడిపి ఇన్చార్జి జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, వివిధ రంగాల మేధావులు, ప్రజలు పాల్గొన్నారు.

# అనంతరామన్ కమిషన్ నివేదిక నేటికీ మార్గదర్శకం:కేసన



సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు తదితరులు

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో బిసిలను గుర్తించటానికి మొదటి కమిషన్ చైర్మన్‌గా 1953లో కాకా కాలేల్కర్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించగా, తన నివేదికలో బిసి కులాల జాబితాను ఆయా రాష్ట్రాల్లో రూపొందించుకోవాలని సూచించిందని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు గుర్తుచేశారు..శుక్రవారం ఇక్కడి సంఘం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 1955 నుంచి అమల్లోకి రావాల్సిన బిసి రిజర్వేషన్లు అనేక సుడిగుండాల ద్వారా చరిత్ర సాగిందన్నారు. ఎక్కడికక్కడ ఆయా రాష్ట్రాల బిసిలను గుర్తించటానికి అనేక కమిషన్లు వేయటం జరిగిందన్నారు.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టికల్ 340 అనుసరించి మొదటి కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి మనోహర్ పర్సదను 1968 ఏప్రిల్ 12న నియమించిందన్నారు. ఆ కమిషన్ వ్యక్తిగత కారణంతో 1969 అక్టోబర్‌లో రాజీనామా చేయగా, 1969 అక్టోబర్‌లో బిసి కమిషన్‌కు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కెఎస్ అనంతరామన్‌ను చైర్మన్‌గా నియమింపబడ్డారన్నారు. ఆ కమిషన్ 1970 జూన్‌లో తన నివేదికను అందజేసిందని అన్నారు. మొదటి బిసి కమిషన్ అనంతరామన్ కమిషన్ 92 కులాలు బిసిలుగా గుర్తించి జాబితాను ఎ,బి,సి,డిలుగా వర్గీకరించి తమిళనాడు, కర్ణాటక, బిసి కమిషన్లకు విధివిధానాలు, సిఫార్సులు దేశవ్యాప్తంగా స్ఫూర్తినిచ్చాయన్నారు. జస్టిస్ రోహిణి కమిషన్ దాకా అనంతరామన్‌కమిషన్ సిఫారసులను పరిగణలోకి తీసుకోవటం విదితమే నని అన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో 30శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేయగా, 25శాతం మాత్రమే కుదించి ఎపి ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేసిందన్నారు. ఈ కమిషన్ సిఫారుసులు బిసిల అభివృద్ధికి బాసటగా నిలవటంలో ఒక మైలురాయి అన్నారు. అనంతరామన్‌కమిషన్ జాబితాలో చరణ్ కులాలవారు తమకు ఏ రిజర్వేషన్లు అందటం లేదని, బాధపడుతూ, విజ్ఞాపనలు చేయటం రిజర్వేషన్ శాతం పెంచటం వంటి డిమాండ్లు ముందుకు రావటంతో మురళీధరరావు అధ్యక్షునిగా ఏకసభ్య కమిసన్ నియమించటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, రాష్ట్రయువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, రాష్ట్ర బిసి నాయకుడు ముప్పాన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రకు జన నీరాజనం

## గజమాలలతో స్వాగతం

**చాపాడు, జూన్ 2 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర 114వ రోజు ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి మైదుకూరు నియోజకవర్గంకు చేరుకుంది. ఈ సందర్భంగా మైదుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు జననీరాజనం పలికారు. బొజ్జవారి పల్లి దగ్గర గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలోని ఖాదరపల్లి గ్రామంతో పాటు పల్లవోలు చాపాడు, చియ్యపాడు క్రాస్ వద్ద ప్రజలు వినతుతో పాటు నీరాజనం పలికారు. అనంతరం కేతవరం, భద్రపల్లె గ్రామాల వద్ద పెద్ద ఎత్తున నారా లోకేష్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు. పాదయాత్రలో భాగంగా రాజంపేట టిడిపి ఇన్‌చార్జి బత్యాల చంగల్ రాయులు, జిల్లా ముఖ్య నేతలు ఆర్. రమేష్ కుమార్ రెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇన్‌చార్జి భూపేష్ రెడ్డి, పుత్తా నరసింహారెడ్డి కుమారుడు కృష్ణ చైతన్య రెడ్డి పలువురు పాదయాత్రకు సంఘీభావం తెలిపి ఆయన వెంట నడిచారు.

# ప్యారిస్ నగరం రోడ్ల కంటే విజయవాడ రోడ్లే బాగున్నాయి

## మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 2,ప్రభాతవార్త** ప్యారిస్ నగరం లోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ నగరం లోని రోడ్లే బాగున్నాయని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. గత నెల 25 నుండి 28 వరకు యునైటెట్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం ఫ్రాన్స్ లోని పారిస్ నగరంలో జరిగిందని, నగరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి అంతర్జాతీయ ఫోరం కాన్ఫరెన్స్ మీద ప్రెస్‌మీట్ నిర్వహించారని,హౌసింగ్ పట్టణ వ్యవహారాల శాఖ,భారత ప్రభుత్వ సన్నిహిత సహకారంతో ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్వహించడం,నగరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ప్రక్రియ దేశ వ్యాప్తంగా బలోపేతం చేయడమే ఈ ఫోరం యొక్క ప్రధాన లక్ష్యమని ఆ సదస్సుకు తాను హాజరయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడ,మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్‌కు దేశం నుండి మూడు నగరాలు ప్రాతినిధ్యం వహించాయని, అందులో విజయవాడ నగరం కూడ ఒకటని, ప్లాస్టిక్ నివారణపై సమావేశంలో చర్చ జరిగిందన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ తరపున మున్సిపల్ కమీషనర్‌గా తాను సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విధానాన్ని వివరించడం జరిగిందన్నారు. విజయవాడ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ సుస్థిరమైన,సమ్మిళిత విధానంపై దృష్టి సారించిందని, అందుకరసరమైన చర్యలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని, అందుకు గాను విజయవాడ నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించడంలో,నియంత్రించడంలో ప్రజలకవసరమైన అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయడం జరుగుతుందని తాను వివరించానన్నారు. నగరాలు,రాష్ట్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లికంగ్,పునర్వినియోగాన్ని పర్యవేక్షించడం,వ్యర్థాల నిర్వహణ కోసం జాతీయ స్థాయి మార్గ దర్శకాలను అనుసరించడానికి గాను జాతీయ డిజిటల్ ప్లాట్‌ఫాంరంను ఏర్పాటు చేయాలని ఫోరంలో ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ రీ-సైక్లింగ్ చేయడం ద్వారి ప్లాస్టిక్ వాడకం చాలా వరకు తగ్గుతుందని, ఈపీఆర్ విధానం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టవచ్చన్నారు. ఇందుకోసం నేషనల్ లెవల్ పోర్టల్ ఉండాలని, కాన్ఫరెన్స్ ద్వారా పంచుకున్న ఆలోచనలను నగరంలో అమలు చేస్తామన్నారు. ప్యారిస్‌లో అర్బన్ డెవలప్‌మెంట్‌ను పరిశీలించానని, ఫుట్‌పాత్స్,జీబ్రా క్రాసింగ్స్ వంటివి చాలా బాగున్నాయన్నారు. విజయవాడలో తడి,పొడి చెత్త రీసైక్లింగ్ విధానాన్ని మెచ్చుకున్నారని,ప్యారిస్ నగరం లోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ నగరంలోని రోడ్లే బాగున్నాయని,శానిటేషన్ కూడ నగరంలోనే బాగుందన్నారు. ప్రజలు కూడ విజయవాడ నగర పాలక సంస్థకు సహకరించాలని, చెత్తను బయట పడేయకుండా శానిటరీ సిబ్బందికి ఇవ్వాలని పేర్కొన్నారు.

# టిడిపిది మాయాఫెస్టో, మోసఫెస్టో : ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల కోసం ముందుగా ప్రకటించినది మేనిఫెస్టో కాదని అది మోసఫెస్టో, మాయాఫెస్టో అని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. రుణమాఫీ సంగతి దేవుడెరుగు డ్వాక్రా రుణాల వడ్డీ మాఫీలే ఎగ్గొట్టి, కాల్ మనీ గ్యాంగ్స్‌తో వేధించిన వాళ్ళు, 18 ఏళ్ళు దాటిన మహిళలందరికీ 15 వందల ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు.వైద్య విద్యలో నూతన అధ్యాయం రాష్ట్ర వైద్య విద్యారంగంలో నూతన అధ్యాయం ప్రారంభమైందని, ఈ ఏడాది ఏకంగా 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభం కానున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు మచిలీపట్నం, ఏలూరు, నంద్యాల, రాజమండ్రి, విజయనగరం మెడికల్ కాలేజీలకు ఎంసీఐ అనుమతి లభించిందని చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీలు ప్రారంభంతో రాష్ట్రంలో ఒకేసారి 750 మెడికల్ సీట్లు పెరగనున్నట్లు తెలిపారు. అలేగే రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ రాష్ట్రంలో వైద్యరంగం అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 16 వేల కోట్లు పైగా ఖర్చు చేసిందని విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ యంత్రసేవా పథకంతో రైతులకు మరింత ప్రోత్సాహంవైఎస్సార్ యంత్రసేవా పథకం కింద రూ. 361.29 కోట్లు విలువ గల 2562 ట్రాక్టర్లు, 100 కంబైన్ హార్వెస్టర్లు అందించడంతో రైతులకు మరింత ప్రోత్సాహం లభించిందని అన్నారు. ఈమేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం గుంటూరులో జెండా ఊపి ప్రారంభించారని అన్నారు. అలాగే రూ.125.48 కోట్లు సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు.



విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఐ నేత కె.రామకృష్ణ

# దేశంలో వైఎస్ జగన్‌ను మించిన పెత్తందారీ ఇంకొకరు లేరు

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** భారతదేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మించిన పెత్తందారీ ఇంకొకరు లేరని రాష్ట్రంలో ఆయన చేస్తున్నది వర్గపోరాటం కాదని కుల పోరాటమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం సంజీవరెడ్డి భవన్‌లో శుక్రవారం మీడియాతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల గురించి మాత్రమే కాకుండా తను పేదవారికి ప్రతనిధినని పెత్తందార్లతో పోరాడుతానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో అత్యంత ధనిక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎన్నికల సమయంలో తాను ఎలక్షన్ కమిషన్‌కు ఇచ్చిన ఆస్తుల వివరాలే ఇందుకు నిదర్శనమన్నారు. జగన్ చేస్తున్నది క్లాస్ వార్ కాదని క్యాస్ట్ వార్ అని ఎద్దేవా చేశారు. కేవలం కమ్మ కులానికి టార్గెట్ చేస్తూ ఇతర కులాలను రెచ్చగొట్టి సీఎం జగన్ కుల పోరాటం చేస్తున్నాడని ఉద్ఘాటించారు. అమరావతిరాజధాని అంశంలో కులాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంతటి దౌర్భాగయ స్థితికి పాల్పడుతున్నాడని జగన్‌పై విరుచుకు పడ్డారు. ఈ నాడు, మార్గదర్శి సంస్థలపై ఆర్థిక లావాదేవీలపట్ల ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు లేదని అయతే వైఎస్ జగన్ ఉద్దేశ్య పూర్వకంగానే పోలీసుల ద్వారా వాళ్లను బెదిరిస్తున్నాడని ఏకరువు పెట్టారు. అంతేకాకుండా సీఎం జగన్ తనకు దినపత్రిక, టివి మీడియా సంస్థ లేదని పచ్చి అబద్ధాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మీడియా సంస్థ ఏదో జనానికి తెలుసునని వారు అమాయకులు కాదన్నారు. ప్రజలకు ఏమి తెలియదని తాను ఏమి చెప్పినా వారు నమ్ముతారని సీఎం జగన్ అనుకోవడం తన మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు.

సీఎం జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోబుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయని అదే జరిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ పీడ ముందుగానే విరుగడ అవుతుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్,
జిల్లా కార్యదర్శిజాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కారులో ఇరుక్కున్న మహిళ, కాపాడిన ధర్మకర్తల మండలి చైర్మన్

## - అద్దాలు పగుల గొట్టిన భక్తులు

**శ్రీకాళహస్తి,జూన్ 2 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుడు వాయులింగేశ్వరుని దర్శనానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో అన్నమయ్యజిల్లా రాయచోటి నుంచి ఓ కుటుంబం కారులో శివయ్య దర్శనానికి వచ్చారు. అయితే మతి స్థిమితం సరిగ్గా లేని ఓ మహిళను ఆ కుటుంబం కారులో కూర్చొబెట్టి డోర్ లాక్ చేసి దర్శనానికి వెళ్ళారు. అయితే శుక్రవారం ఆలయంలో రద్దీ అధికంగా ఉంది.కాబట్టి దర్శనం ఆలస్యమైనట్లు ఉంది.తమ కారును సన్నిధివీధిలోని జలవినాయక ఆలయానికి సమీపంలోని కార్‌పార్కింగ్‌లో పార్క్ చేసి వెళ్ళారు. బంధువులు ఓ మహిళను తమ కారులో కూర్చొబెట్టి దర్శనానికి వెళ్లారు. రావటానికి ఆలస్యం కావటంతో ఆమె ఊపిరి ఆడక తల్లడిల్లింది. కారులోంచి



అరుపులు కేకలు. కారు తలుపు అద్దాలకు కాళ్లు అన్చింది. ఈ సంఘటన చూసిన అక్కడ భక్తులకు ముచ్చెమటలు పట్టాయి.లోపల ఉన్న మహిళ సొమ్మసిల్లుతుంటే బయటవారు భయభ్రాంతులయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీపంలోని కార్‌పార్కింగ్ వద్ద జనం గుమి గూడటంతో స్పందించి ఏం జరుగుతుందో అని చూడటానికి వెళ్ళారు.అక్కడ పరిస్తితిని గమనించిన ఆయన కారులోపల మనిషి ప్రాణం కొట్టుమిట్టాడుతుందని గుర్తించి అక్కడ ఉన్న యువకులను కారు తలుపు అద్దాలు పగుల గొట్టమని సూచించారు. అయితే కారు వద్ద ఉన్న మరో మహిళ వారి బంధువులే ఆమెను లోపల కూర్చొబెట్టి వెళ్ళారు. అద్దాలు పగుల గొడితే కోప పడతారని మొండికేసింది. అయితే మనిషి ప్రాణాల కన్నా కారు అద్దాలు గొప్పా అని భావించిన చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు పగుల గొట్టి ఆమెను బయటకు తీసారు. ఆమెకు నీళ్ళు తాగించారు.చైర్మెన్ నిర్ణయం తీసుకోవటంలో ఏ మాత్రం ఆలస్యం చేసి ఉన్నా ఆ మహిళ బతికేది కాదని పలువురు తెలిపారు.ఈ సందర్భంగాచైర్మెన్ కార్‌పార్కింగ్ వద్ద ఉంటున్న సెక్యూరిటి సిబ్బందిని ఎవరైనా కారు పార్కింగ్‌చేసి వెళ్ళే సమయంలో లోపుల ఎవ్వరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.శుక్రవారం ఏదైనా జరిగితే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అయితే సకాలంలో స్పందించిన చైర్మెన్ చొరవను పలువురు ప్రశంసించారు.




మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# ప్రతి ఒక్కరికీ వినోదాన్ని స్ఫూర్తినిచ్చే మంచి సినిమా ఐక్యూ

## - మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** ఐక్యూ సినిమా ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా యువతకు స్ఫూర్తినిచ్చేలా మహిళలను మైమరిపించేలా చూడచక్కని సినిమా అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ఐక్యూ సినిమా విడుదలైన సందర్భంగా శుక్రవారం అనంతపురం నగరంలోని శాంతి థియేటర్‌లో ఐక్యూ సినిమాను తిలకించిన అనంతరం థియేటర్ ఆవరణంలో ఐక్యూ సినిమా యూనిట్ చిత్ర నిర్మాత కాయగూరల లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కలెక్టర్ పాత్ర పోషించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతపురం జిల్లాలో ఐక్యూ సినిమాను చిత్రీకరించడం ఎంతో గర్వకారణమన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో యువతీ యువకులకు స్ఫూర్తినిచ్చే విధంగా కథ సారాంశం ఉందన్నారు. అదే విధంగా మహిళలకు అన్ని వర్గాల వారికి మెప్పించే విధంగా సన్నివేశాలు సమాజానికి ఉపయోగపడే విధంగా సినిమాను చిత్రీకరించిన ఐక్యూ సినిమా బృందాన్ని నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సినిమాలో తనకు కలెక్టర్ పాత్ర ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సినిమా లాగానే భవిష్యత్తులో మరికొన్ని సినిమాలు చేసేందుకు తనకు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ.. అనంతపురంజిల్లాలో ఐక్యూ సినిమా మొత్తం చిత్రీకరణచేయడం ఎంతో సాహసంతో కూడిన విషయమన్నారు. అనంత జిల్లాలో అద్భుతమైన ప్రాంతాలు ఉన్నాయని సినిమా రంగానికి ఈ జిల్లా ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఇక భవిష్యత్‌లో మరెన్నో సినిమాలు ఈ జిల్లాలో చిత్రీకరణ జరగాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐక్యూ సినిమా ఎంతో బాగుందని చాలా ప్రాతాల నుంచి విజయవంతమైనట్టు ప్రేక్షకుల నుంచి తనకు ఫోన్ వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈ చిత్ర నిర్మాత లక్ష్మిపతి, దర్శకుడు ఘట్కచలం, హీరో సాయిచరణ్, హీరోయిన్ పల్లవి, టిడిపి నాయకులు రాయల్ మురళీ, కృష్ణకుమార్, డాక్టర్ హరిప్రసాద్, మణికంఠ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలి

## - అనంతపురంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలోని రాంనగర్‌లో గల సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు,



డాక్యుమెంట్ రైటర్లు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై భైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రిజిస్ట్రేషన్లు జరగకుండా సబ్ రిజిస్ట్రార్.. మిగిలిన సిబ్బందిని కార్యాలయం నుంచి బయటకు రావాలని డిమాండ్ చేశారు. మరోవైపు డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలను కూడా బంద్ చేయించారు. ప్రభుత్వ జీవో ప్రకారం భూములు ధరలు పెంచితే తమకు అభ్యంతరం లేదని కానీ వాస్తవ రూపంలో అధికారులు ఎక్కువ భూముల ధరలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని పలు గ్రామాల్లో వంద శాతం పైగా భూముల ధరలను పెంచారని దీని వల్ల భూములు కొనాలంటే ఎవరైనా వెనకడుగు వేసే పరిస్థితి వస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అధికారులు ఎందుకు ఇలా చేశారని నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని ఉపసంహారించుకోవాలని సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందించారు. స్పందించని పక్షంలో ఆందోళనల్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డు పురస్కారం

## సాధించిన మూడేళ్ల బాలుడు హిమాన్షు




**జగ్గయ్యపేట, జూన్ 2, ప్రభాతవార్త :** పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెత చందాన వయసుతో పనిలేకుండా ప్రతిభ సర్వత్రా వర్ధిల్లుతుందనేందుకు నిదర్శనం ఏమిటంటే మూడేండ్ల బాలుడు అబ్ధుల్ కలాం వరల్డ్ రికార్డులో లెజెండ్ స్థానంతో ఉత్తమ పురస్కారం సాధించాడు. ఇంగ్లీష్ రైమ్ చూడకుండా అతి తక్కువ సమయంలో చెప్పి ఈ బాలుడు తన ప్రతిభతో అబ్బురపర్చాడు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన బండి ఉదయ్-ప్రియాంక దంపతుల మూడేండ్ల కుమార్డు హేమాన్షు ఆన్‌లైన్ ద్వారా అబ్ధుల్ కలాం వరల్డ్ రికార్డు సంస్థ నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నాడు. ఇంగ్లీష్ రైమ్ చూడకుండా అతి తక్కువ సమయంలో చెప్పి సంస్థ ప్రతినిధులను మంత్రముగ్ధుల్నిచేశాడు. బాలుడి ప్రతిభను గుర్తించిన సంస్థ ప్రతినిధులు అబ్ధుల్ కలాం వరల్డ్ రికార్డు లెజెండ్ స్థానం కల్పిస్తూ ఉత్తమ పురస్కారం అందించి బాలుడి తలిదండ్రులను అభినందించారు. ఈసందర్భంగా షేర్‌మహ్మద్‌పేట వాసులతోపాటు నియోజకవర్గ పరిధిలోని పలువురు విద్యావంతులు, మేధావులు బాలుడిని అభినందిస్తూ, తలిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి అడుగు రైతు శ్రేయస్సు కోసం



**పార్వతీపురం, జూన్ 2 ప్రభాతవార్త :** రైతు విత్తనం వేసిన నాటినుండి పంట విక్రయించే వరకు రైతు శ్రేయస్సు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండవ విడత జిల్లాస్థాయి వైయస్సార్ యంత్ర సేవా పథకం మెగా మేళా కింద ట్రాక్టర్లు , కంబైన్డ్ హార్వెస్టర్లు ఇతర వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు అలజంగి జోగారావుతో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి భరోసా కేంద్రాల పరిధిలోని కస్టమ్ హైరింగ్ సెంటర్‌ల రైతు గ్రూపులకు ట్రాక్టర్లు, వరి కోత యంత్రాలను రైతు వాటా కింద 50 శాతం కాగా సబ్సిడీ కింద 50 శాతం బ్యాంకులు అందివ్వనున్నాయని తెలిపారు. సబ్సిడీ సొమ్మును నేరుగా రైతు గ్రూపు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. వైయస్సార్ యాత్ర సేవా పథకం రెండో విడతగా 127 కష్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు బ్యాంక్ ఖాతాలో తెరిపించి లబ్ధిదారులకు పాదర్దర్శకంగా అందిస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్ ముందు ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందని, వైయస్సార్ యాత్ర సేవా పథకం కింద ఆధునిక పనిముట్లను రైతులకు అందుబాటులో ఉంచుతుందన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలోని వ్యవసాయ సలహా మండలి నిర్దేశించిన అద్దే మేరకు యంత్ర పరికరాలను అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వాకడ నాగేశ్వర రావు, ఆత్మా చైర్మన్ ఆంద్రాపు తిరుపతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్, వ్యవసాయ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఒడిశలమడ గిరిజన గ్రామానికి

## రహదారి నిర్మాణం చేపట్టాలి



**పాచిపెంట, జూన్ 2 ప్రభాతవార్త :** మండలంలో ఒడిశల మడ గిరిజన గ్రామానికి రహదారి మంజూరు చేయాలని గిరిజనులు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కుడుమూరు జంక్షన్ నుండే ఒడిసెలమడ గిరిజన గ్రామం వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని దీని కారణంగా చిన్నపాటి జబ్బులకు జ్వరాలకు ప్రాణాపాయం వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గర్భిణీ స్త్రీలను తీసుకువెళ్లడం చాలా కష్టంగా ఉందని కలెక్టర్ ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రహదారి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో ఇతర ఉన్నతాధికారులు అందరికీ కూడా విన్నవించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర శ్రీనివాసరావు లక్ష్మి అమ్మన్న సొయారి దాసు తామల సింహాచలం పాల్గొన్నారు.

## లోకేష్‌పై దాడి అమానుషం : సంధ్యారాణి



**సాలూరు, జూన్ 2 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాధరణ చూసి జగన్ అండ్‌కో తట్టుకోలేక లోకేష్ పై కోడిగుడ్ల దాడి చేసారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మిడి. సంధ్యారాణి ఆవేదన వ్యక్తపరిచారు. శుక్రవారం ఉదయం ఆమె నివాసం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతు వైయస్సార్ పార్టీ నేడు అధికారం ఉందని లోకేష్ పై ప్రొద్దు టూరులో దాడి చేశారుని ఈ అధికారం మీకు శాశ్వతంగా ఉండదని, ఇటు వైపు కూడా అధికారం మారుతుం దని తీరు మారుతుందని అన్నీ గుర్తుపెట్టుకుంటామని వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామన్నారు. అంతేకాకుండా సెక్యూరిటీని తొలగిస్తే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఫినిష్ చేస్తానని స్పీకర్ మాట్లాడి బెదిరించ డం హాస్యాస్పదంగా ఉందన్నారు. లోకేష్ పాదయాత్రపై వైసీపీ దాడిని ప్రజలే తిప్పికొడతారని, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు శక్తి లేనివారు కాదని అది గమనించమని హెచ్చరించారు. కౌన్సిలర్లు వైకుంఠపు హర్షవర్ధన్, తర్లాడ లక్ష్మోజీ, సర్పంచ్ యుగంధర్, మజ్జి చిరంజీవి, మత్స శ్యాం, కొనిసి చిన్ని, పప్పల మోహన్, నెక్కెళ్ళ వెంకట రమణ, అక్యాన కృష్ణ, మద్దిల కృష్ణ, అర్జున్ పాల్గొన్నారు.

## రాజాం నూతన తహశీల్దారుగా కృష్ణంరాజు



**రాజాం, జూన్ 2 ప్రభాతవార్త :** రాజాం మండలం నూతన తహశీల్దార్ బాధ్యతలు స్వీకరించిన కృష్ణంరాజు గతంలో వేపాడ మండల తహశీల్దార్ పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై రావడం జరిగిందని తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ విజయభాస్కరరావు మెరకముడిదాం మండలానికి బదిలీపై వెళ్లారు.

## 5న గ్రామదేవత పండగ ప్రారంభం



**రామభద్రపురం, జూన్ 2 ప్రభాతవార్త :** మండలంలోని తారాపురం గ్రామంలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో గ్రామ దేవత పండగ సందర్భంగా గ్రామంలో బొబ్బిలి రూరల్ సిఐ తిరుమలరావు, ఎస్ఐ సురేంద్ర నాయుడు పర్యటించారు. హైవే రోడ్డుపై సిరిమానోత్సవం తిరిగేటప్పుడు ఎలాంటి అడ్డంకులు తలెత్తకుండా ముందుగానే రూట్ ప్లాన్‌ను వేశారు. ఈవెంట్ జరిగేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాలన్నారు. గ్రామ దేవత పండుగ ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## దీర్ఘకాలిక కరెంట్ సమస్యకు పరిష్కారం



**గజపతినగరం, జూన్ 2 ప్రభాతవార్త :** స్థానిక పురిటి పెంటకాలనీలో దీర్ఘ కాలికంగా ఉన్న కరెంటు సమస్యను ట్రాన్స్‌కో ఏఈ కృష్ణమూర్తి చొరవ చూపి శుక్రవారం పరిష్కరించారు. పురిటిపెంట మామిడిబంద కాలనీ వెనుక భాగంలో గల వాటర్ ట్యాంక్ వద్ద ప్రధాన ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ముళ్ళు కంపలు, చెట్లు ఉండడంతో విద్యుత్ సమస్య నిత్యము తలెత్తుతుంది. ఈదురు గాలులు, వర్షం వచ్చేటప్పుడు కరెంటుకు తీవ్ర అంతరాయం గంటల తరబడి ఏర్పడుతుంది. ఈ సమస్యను కాలనీవాసులు మెట్ట సత్యనారాయణ ఆధ్వర్యంలో పలుమార్లు ఏఈ కృష్ణమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఏఈ కృష్ణమూర్తి తన సిబ్బందితో శుక్రవారం సుమారు 7 గంటల పాటు శ్రమించి ముళ్ళపొదలు, చెట్లు తొలగింపు కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఈ సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. లైన్‌మెన్‌లు తిరుపతిరావు, అప్పారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తాగునీటి కోసం గ్రామ సచివాలయం ముట్టడి



**బలిజిపేట, జూన్ 2 ప్రభాతవార్త :** తాగునీటి కోసం మండలంలోని గంగాడ గ్రామం కొండవీధి, సెగిడి వీధి మహిళలు ఆ గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. సిపిఎం నాయకులు యమ్మల మన్మధరావు ఆధ్వర్యంలో గంగాడ గ్రామానికి చెందిన కొండవీధి, సెగిడి వీధి మహిళలు ఖాళీ బిందెలతో ఆ గ్రామ సచివాలయాన్ని ముట్టడించి తాగునీరు ఇవ్వాలని అధికారులకు కోరారు. తీవ్రమైన మండుటెండలో మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోవడం చాలా దారుణమని, వీధి కొళాయిలు పని చేయడం లేదని బావులలో నీరు అడుగంటి ఉందని వాపోయారు. ఈ విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేదన్నారు. అయితే గ్రా సరపంచ్ సూర్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ త్వరలో ఈ రెండు వీధులకు మంచినీటి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## వేణుగోపాలుని దర్శించుకుని ఆధ్యాత్మికానుభూతిని పొందండి

### త్రిదండి చిన జీయర్‌స్వామి



**గరివిడి, జూన్ 2 ప్రభాతవార్త :** వేణుగోపాలుని అనునిత్యం దర్శించుకుని ఆద్మాత్మికానుభూతిని లోనవ్వాలని భక్తులకు శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్‌స్వామి సూచించారు. గరివిడి ప్రజలకి శుభదినం అని ఆయన పేర్కొంటూ గరివిడిలో వేణుగోపాలుడు ఆలయం ఏర్పాటు కావటం ప్రధానంగా వైష్ణవ భక్తుడు నమ్మాలివారు జన్మదినం కావడం శుభపరిణామమన్నారు. ప్రతీ ఒక్కరూ దైవ దర్శనం చేసకుని గొప్ప అనుభూతికి, ఆద్యాత్మికతకు దగ్గరవాలనపి ఆయన ప్రవచించారు. గరివిడిలో నూతనంగా బమ్మిడి అప్పలస్వామి, కృష్ణమ్మ దంపతులు నిర్మించిన వేణుగోపాలస్వామి ఆలయాన్ని చినజీయర్‌స్వామి సందర్శించారు. యాగశాలను పరిశీలించి నిర్వాహకులను ప్రశంసించారు. వేణుగోపాలుడు ఆలయంలో యంత్రాలను స్థాపన చేశారు. గొప్ప వాస్తుతో ఆలయం నిర్మించడం పట్ల ఆయన అభినందించారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి, విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్‌లకు జీయర్‌స్వామి ఆశీస్సులు అందించారు. అలాగే జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, లావణ్య దంపతులకు వాకాడ జయలక్ష్మి, వలిరెడ్డి లక్ష్మణ నీలాతి సర్యనారాయణ ఎ.సత్యశ్రీనివాస్, ఉప్పుశ్రీను, మీసాల విశ్వేశ్వరరావు, ఎం.జగన్నాథరాజు, రేగుల సూరిబాబు తదితరులు స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. కాగా వేదపండితులు, రుత్విక్‌లు వేదమంత్రోచ్చరణ, వేద ఘోష మార్మోగింది. ఆద్యాత్మిక వనంలా గరివిడి సాక్షాత్కరించింది.

## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

### ఎంఎల్ఏ బడ్డుకొండ, ఎంపీ బెల్లాన, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు



**నెల్లిమర్ల, జూన్ 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో తమ వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నదని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని చంద్రంపేట గ్రామంతో పాటు ఆ పంచాయితీ పరిధిలోని ఎల్ఎన్‌పురం, తాళ్లపూడిపేట గ్రామాల్లో వైసిపి నాయకులు కర్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ, ఎంపి, ఎంఎల్‌సిలతో పాటు అధికారులు, పార్టీ నాయకులు మూడు గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరాలను వెల్లడిస్తూ గుర్తు చేశారు. సిఎం జగన్మోహనరెడ్డి అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబల్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములు నాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్‌ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ , సారికి వైకుంఠంనాయుడు, చంద్రంపేట సర్పంచ్ కర్రోతు అప్పలకొండ, ఎంపీటీసీ వాళ్లె లక్ష్మి, వైసిపి నాయకులు కర్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, తుమ్మలపేట పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, దంతులూరి జోగిజగన్నాధరాజు (గిరిబాబు), పార్టీ నాయకులు బెల్లాన రామారావు, మక్కువ వెంకటరమణ, కర్రోతు రాజినాయుడు, ఎంపీడీఓ జి.గిరిబాల, తహాసీల్దార్ కెవి రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

## బొండపల్లి తహశీల్దార్‌గా ప్రసాద్ రావు

**బొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :** బొండపల్లి మండల తహశీల్దార్‌గా డీ.ఎం జి.ఎన్ ప్రసాద్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కార్యాలయంలో కొత్తవలస మండలానికి బదిలీపై వెళ్ళిన శ్రీనువాస్ మిశ్రా డి.ఎం.జి.ఎన్ ప్రసాద్ రావుకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఎంపిపి చలం నాయుడును ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనతరం తహశీల్దార్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## టీడీపీ మ్యాన్‌పెష్టోతో వైసీపీకి ముచ్చెమటలు

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట, జూన్ 2 ప్రభాతవార్త :** ఇటీవల రాజమండ్రిలో జరిగిన మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యాన్‌ఫెస్టోతో వైసిపి ప్రభుత్వానికి అప్పుడే ముచ్చెటమలు పడుతున్నాయని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. శుక్రవారం మండలంలోని రేవళ్లపాలెం, కొట్టాం గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా రాజమండ్రిలో జరిగిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు మహిళ, ఐటిడిప, టిఎస్ఎస్ఎఫ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. మహిళా శక్తి ఆర్థికంగా ఎదగాలనే ఒక మంచి ఆలోచనతో చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానోఫెస్టోలో మహిళలకు ముఖ్యంగా ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం పని చేసే నాయకుడని కానీ సీఎం జగన్ రాష్టాభివృద్ధి లేకుండా కేవలం సంక్షేమం పేరుతో ప్రజా ధనాన్ని దోచుకుంటున్నాడని ఆమె విమర్శించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ రాష్ట్రంలో అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, కాట్టాంలోని కోటమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లే గొప్ప సేవకులు.. సైనికులు



**దత్తిరాజేరు, జూన్ 2 ప్రభాతవార్త :** ప్రభుత్వానికి వారదలు ప్రజలకు సేవకులు అని ఎంపిపి సింహాద్రప్పల నాయుడు అన్నారు. మండలంలోని శుక్రవారం టిబూర్జువలస, పొరలి సచివాలయ పరిధిలో నిర్వహించిన వాలంటీర్ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు కష్టాలు తెలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే వాలంటీరీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆలోచన కలిగి ఈ రోజు యాభై కుటుంబాలకు ఒక వాలంటీరిని నియమించాలని వారికి గౌరవ వేతనం ఇచ్చి నేరుగా కుటుంబానికి ప్రభుత్వ ప్రభుత్వ పథకాలను అందించినందుకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం రావాలన్నా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలన్నా వాలంటీరీలే కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి కుటుంబానికి వాలంటీరీ పెద్ద కొండకులా ఆ ఇంటికి సేవ చేయాలన్నారు. ఎక్కడ లంచాలకు అవినీతి తోవ లేకుండా ప్రభుత్వం నడిపిస్తున్నారన్నారు. అనంతరం వాలంటీర్లకు సేవామిత్ర అవార్డులు ఇచ్చి అభినందించి పాల్వాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు ఎసిఎస్ కన్వీనర్ మహానేత ఫణీంద్ర, ఎఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, సర్పంచ్ మంత్రి క్రాంతి కుమార్, సాలాపు లక్ష్మి, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం వైసిపి నాయకులు రెడ్డి సింహచలం పాపారవు శంకరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో సమయపాలన పాటించాలి



**వంగర, జూన్ 2 ప్రభాతవార్త :** ఉపాధి హామీ పనులకు వెళ్ళే కూలీలు సమయపాలన పాటించాలని ఎంపిడివో వి.శ్రీనివాసరావు కోరారు. సమయపాలన పాటించిఎం జిఎన్‌ఆర్ఈజీఎస్ పనుల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ పనిచేస్తే వేతనం అందరకూ రూ.272లు వంతున వస్తుందని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. శ్రీహరిపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పనికి వచ్చిన ప్రతీ వ్యక్తి పనిచేస్తే, ఆకస్టానికి తగ్గ గిట్టుబాటు కూలీ వస్తుందన్నారు. అందరూ సమయపాలన పాటించి పని చేయాలన్నారు. ఉపాధి హామీచట్టం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవనోపాధి భద్రతను పెంపొందించడం ద్వారా ఒక ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల వేతన ఉపాధికి హామీ ఇవ్వడం ద్వారా నైపుణ్యం లేని మాన్యువల్ పని చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే గ్రామీణ కుటుంబానికి హామీ ఇస్తుందన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

శనివారం, 03 జూన్ 2023

## రైతును బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### – జెండా ఊపి ట్రాక్టర్లను ప్రారంభించిన మంత్రి బొత్స



**విజయనగరం, జూన్2 (ప్రభాత వార్త) :** రైతు పెట్టేవానిగా ఉండాలని, చేయిచాచే వానిగా ఉండకూడదని భావించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఏ సందర్భంలో కూడా రైతు ఇబ్బంది పడకూడదని రైతుకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. రైతును బలోపేతం చేయడానికి చిత్త శుద్ధితో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కోట కూడలిలో శుక్రవారం యంత్ర సేవా పథకం రెండవ విడత క్రింద రైతులకు యంత్ర పరికరాలను అందజేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ యంత్ర పరికరాల పంపిణీలో ప్రభుత్వం గ్రూప్‌కు 40 శాతం సబ్సిడీని, 50 శాతం బ్యాంకు ఋణంగా అందజేస్తుందని, 10 శాతం మాత్రమే గ్రూప్ సభ్యులు చెల్లిస్తే సరిపోతుందన్నారు. నేడు 2వ విడతలో 184 సి.హెచ్.సిలకు 505 పలు రకాల యంత్ర పరికరాలను అందజేశారు. వీటిలో 123 రైతుకు ఉపయోగపడే 34 రోటావెటర్లు, 16 మల్టీ క్రాప్ త్రేషేర్స్, 22 మైజ్ షెల్లేర్స్, 18 స్ప్రేయర్స్, 48 పవర్ వీడర్స్, 16 పేడి రీపర్స 351 ట్రాక్టర్ డ్రాన్ పరికరాలు ఉన్నాయి. మొత్తం యంత్ర పరికరాల విలువ 15.20 కోట్లు కాగా ఇందులో సబ్సిడీ రూపంలో 4.54 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జెండా ఊపి ట్రాక్టర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డా.భావన, డిసిసిబి చైర్మన్ చిన్న రామునాయుడు, సహాయ కలెక్టర్ త్రివినాగ్, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామరావు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మరిడిమాంబ ఆలయ వార్షికోత్సవం



**లక్కవరపుకోట, జూన్ 2 ప్రభాతవార్త :** మండలంలోని రంగరాయపురం గ్రామంలో వెలసిన శ్రీ మరిడిమాంబ ఆలయ 8వ వార్షికోత్సవం శుక్రవారం మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు ఆధ్వ ర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పురోహితులు రాము వేద మంత్రాలతో ఈశ్వరరావు దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరెడ్ల రామలక్ష్మి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## నెమలాంలో గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే



**తెర్లాం, జూన్ 2 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి సక్రమంగా అందుతున్నాయో లేదా అని బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అడిగారు. శుక్రవారం నెమలాం గ్రామంలో గడపగడప కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు లబ్ది పత్రాలను చదివి ఆ కుటుంబం పొందుతున్న ఫలాలపై వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, నర్సుపల్లి బాబ్జి, జడ్పీటీసీ ప్రతినిధి గర్భాపు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కృత్రిమ గర్భాదారణ లేగదూడలు ప్రదర్శన



**మెంటాడ, జూన్ 2 ప్రభాతవార్త :** మండలంలోని కొంపంగి గ్రామంలో శుక్రవారం జాతీయ కృత్రిమ గర్భధారణ లేగదూడ ప్రదర్శన కార్యక్రమానికి మండల ఎంపిపి రెడ్డి సన్యాసి నాయుడు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో 45 లేగ దూడలు పాల్గొనడం జరిగింది. ప్రదమ బహుమతిగా నెలివాడ తవుడు, ద్వితీయ బుమతిగా బోగిలి అప్పలస్వామి లేగదూడకు, తృతీయ బహుమతిగా సువ్వాడ వెంకటరావు గెలుచుకోవడం జరిగింది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ రైతు లేగదూడకు ప్రోత్సహ బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లెంక రత్నాకర్, సర్పంచ్ రాయపల్లి రాము, ఇవోపిఆర్‌డి డి.ఎ దామోదరరావు, గజపతినగరం ఏడి చంద్ర శేఖర్, పశు వైద్యాధికారి డిఎల్‌డిఎ జగదీష్ చల్లపేట పశువైద్యాధికారి అవినాష్, పెదమానాపురం పశువైద్యాధికారి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ టెండర్లు నిర్వహణ



**సీతంపేట, జూన్ 2 ప్రభాతవార్త :** ఐటిడిఎ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాలకు నిత్యావసర వస్తువుల సరఫరాకు టెండర్లు జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో 52 వస్తువులకు టెండర్లు నిర్వహించారు. ఈసందర్భంగా ఎపిఓ రోసిరెడ్డి మాట్లాడుతూ వస్తువుల సరఫరాలో ఆలస్యం ఉండకూడదని సూచించారు. సరుకుల్లో నాణ్యత లోపించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డిడి నగేష్, డిఎం జీసీసీ సంధ్యారాణి, ఏటిడబ్ల్యుఓలు, హెచ్‌డబ్ల్యుఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లి కూతరుకి పది వేలు వితరణ



**మక్కువ, జూన్ 2 ప్రభాతవార్త :** మక్కువ మండలం వెంకట బైరిపురం గ్రామంలో పేదింటి పెళ్లి కూతరు ఏనుగుల శిరీషకు పెళ్లి కానుకగా పది వేలు రూపాయలు, చీర జాకెట్, పసుపు, కుంకుమ, ఎం.ఎస్.ఆర్.పౌండేషన్ అధ్యక్షులు మరడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మండ వెంకటరత్నం చేతులు మీదుగా ఇచ్చి ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది. వితరణ అందుకున్న పెళ్లికూతురి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## క్రీడాకారులు మరిన్ని పథకాలు సాధించాలి



**కురుపాం, జూన్ 2 ప్రభాతవార్త :** మండలానికి చెందిన కరాటేలో ప్రతిభ చూపిన కరాటే విద్యార్థులకు కురుపాం ఎస్ఐ సి.హెచ్.ప్రసాద్ శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిన్ని పథకాలు సాధించాలన్నారు. విశాఖలో గత నెల 26 నుంచి 28 వరకు 10, 14, 19 విభాగాలకు ఇండో నేపాల్ కరాటే చాంపియన్స్‌షిప్ పోటీలలో ఆడే పది మంది గెలుపొంది పతకాలు సాదించారు. కరాటే విద్యార్థులకు కరాటే డోజో తరపున కోలక నరేష్ వీరికి శిక్షణ ఇచ్చారు. వీరికి పలువురు అభినందించారు.

# మరణించి... నలుగురికి పునర్జన్మ ప్రసాదించిన చంద్రకళ

**- తొలిసారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో అవయవదానం**
**- అనుమతులు పొందిన నెల రోజుల్లోనే అవయవాల సేకరణ**
**- మరో మైలురాయి చేరుకున్న విమ్స్**

ఆరిలోవ, జూన్ 2, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా మధుపం మండలంకు చెందిన పి. చంద్రకళ(32) గత నెల 31వ తేదీన తీవ్ర తలనొప్పితో అపస్మారక స్థితిలోకి విమ్స్‌లో చేర్పించారు. న్యూరో సర్జరీ వైద్యులు ఆమెకు వైద్య పరీక్ష నిర్వహించగా తలలో తీవ్ర రక్తస్రావం జరిగినట్లు గుర్తించి బర్ల్ హేమరేజ్ వ్యాధిగా నిర్ధారించారు. ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో విమ్స్ వైద్యులు బ్రయిన్ డెడ్‌గా ధృవీకరించారు. బ్రెయిన్ డెడ్ విషయం తెలుసుకున్న విమ్స్ డైరెక్టర్, జీవన్‌దాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కె.రాంబాబు మహిళ కుటుంబ సభ్యులతో మాట్లాడి అవయవదానానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహించారు. దీంతో ఆమె నుంచి రెండు కిడ్నీలు, రెండు కళ్ళను సేకరించారు. మరణించిన తరువాత కూడా నలుగురు జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన చంద్రకళ మృతదేహానికి విమ్స్ ఆసుపత్రి సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. ఆమె మృతదేహానికి సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేశారు. అనంతరం డైరెక్టర్



రాంబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు డైరెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందజేశారు. కార్పోరేటర్ ఆసుపత్రులకు ఏ మాత్రం తగ్గకుండా ఎన్నో అత్యాధునిక సర్జరీలు చేసి అనేక మైలురాయులకు కేంద్రమైన విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ మరో మైలి రాయి చేరుకుంది. బ్రెయిన్ డెడ్ అయిన ఓ



మహిళ నుంచి అవయవాలు సేకరించి రాష్ట్రంలోని తొలి ప్రభుత్వ ఆసుపత్రిగా రికార్డ్ నమోదు చేసింది. సాధరణంగా బ్రెయిన్ డెడ్ అయిన కేసులు కార్పొరేట్ ఆసుపత్రిలో మాత్రమే అవయవాలును సేకరించడం జరుగుతుంది. కానీ ఆంధ్ర రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వాసుపత్రి అయిన విమ్స్‌లో బ్రెయిన్ డెడ్ అయిన మహిళ నుంచి అవయవాలను సేకరించారు.

**నలుగురు జీవితాల్లో కొత్త వెలుగులు...**

చంద్రకళ నుంచి సేకరించిన అవయవాలతో నలుగురు జీవితాలలో కొత్త వెలుగులు రానున్నాయి. ఆమె నుంచి సేకరించిన రెండు కిడ్నీల్లో ఒక కిడ్నీ అపోలో ఆసుపత్రికు, మరో కిడ్నీని కేర్ ఆసుపత్రికి కేటాయించగా, రెండు కళ్ళను ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి కేటాయించారు. జీవన్‌దాన్ ప్రోటోకాల్ ప్రకారం ఆ అవయవాలను అవసరమైన రోగులకు కేటాయించారు.

## శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవదాయ ధర్మధాయ శాఖ శ్రీ జగన్నాథస్వామి దేవస్థానం టౌన్ కొత్తరోడ్డు విశాఖ నందు ఈనెల 19 నుంచి 30 వరకు శ్రీజగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగును. ఈ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ రథయాత్ర వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాదికారికి ఎమ్మెల్యే రథయాత్ర ఏర్పాట్లు విషయమై క్యూలైన్లు మెడికల్, వాటర్ సదుపాయాలు కల్పించి భక్తులకు ఎటువంటి అసౌర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా సూచనలు చేస్తూ ఈ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగేందుకు తాముకూడా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహధాకారి రాజగోపాల్ రెడ్డి ఆలయ అర్చకులు జగన్నాధచార్యులు ఆలయ సిబ్బంది, ప్రభు ప్రసాద్, 36వ వార్డులో ఉన్న వార్డు ప్రెసిడెంట్లు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# చినగదిలి వీఆర్వో పై దాడి

**- ఆక్రమణను తొలగిస్తుండగా ఘటన...**
**- రెవెన్యూ ఉద్యోగస్తులు ఆగ్రహం**
**- భూ ఆక్రమణకు పాల్పడ్డ అధికారపార్టీ నేత**
**- దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు**

ఆరిలోవ, జూన్ 2, ప్రభాతవార్త

మేము చెప్పిందే చేయాలి, మేము భూ ఆక్రమణలు చేస్తుంటే మీరు చూస్తూ ఉండాలి తప్ప మాకు అడ్డుపడితే మేము తిరగబడతాం, మీరు పోలీసులకు పిర్యాధి చేసిన మాకు భయం లేదన్నట్లుగా రెవెన్యూ అధికారులపై అధికార పార్టీ నాయకుడు దాడి పాల్పడడం అందరినీ నోట చర్చినీయశనంగా మారింది. వివరాల్లోకి వెళ్తే స్థానిక 12వ వార్డు చినగదిలి మండలం సర్వే నెంబర్ 55 బీటీఆర్ నగర్‌లో అధికార పార్టీ నాయకుడు దర్జాగా కబ్జా చేసి భారీ ప్రొక్లెనర్స్‌తో కొండను పిండి చేసి నిర్మాణ పనులు చేపట్టాడు. దీంతో అప్పటి తహాశీల్ధార్ పాల్‌కిరణ్ భూ ఆక్రమణను అడ్డుకొని ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. దీంతో కొన్నాలుగా పనులు నిలిపివేసి మరల ఆక్రమణకు పాల్పడడంతో స్థానికులు ప్రస్తుత తహాశీల్ధార్ సనపల రమణయ్యకు ఫిర్యాదు చేశారు. దీంతో తహాశీల్ధార్ ఆదేశాలు మేరకు ఆర్.ఐ ప్రవీణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి నిర్మాణం పనులు నిలిపివేయాలని కోరారు. దీంతో అధికార పార్టీ నేత మొల్లి హేమంత్‌కుమార్ ఉద్రేకంతో వీఆర్వో యువరాజ్‌ను కొట్టి దాడికి పాల్పడ్డాడు. మీరు ఏం చేసుకుంటే చేసుకోండి.. మేము నిర్మాణ పనులు నిలిపివేయం అని అధికారులకు హెచ్చరించడం అందరినీ ఆశ్చర్యం కలిగించింది. వెంటనే రెవెన్యూ అధికారులు ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆరిలోవ సీఐ సోమశేఖర్ హేమంత్‌ను అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రెవెన్యూ అధికారులు ఆగ్రహం... ప్రభుత్వ ఉద్యోగులపై దౌర్జన్యం అన్యాయమని, ఆక్రమణలు అడ్డుకుంటే కొడతారా అని ఆరిలోవ పోలీసులు ఎదురు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

తహాశీల్ధార్ సనపల రమణయ్య .. ప్రభుత్వ భూములను కాపాడావల్సిన బాధ్యత మాపై ఉందని, ఆక్రమణ జరుగుతుందని ఫిర్యాదు రావడంతో ఆర్.ఐ ప్రవీణ్‌కుమార్‌తో పాటు కొంతమంది సిబ్బందిని పంపించి పనులు నిలిపివేయమని ఆదేశాలు జారీ చేశామని, ఆక్రమణను అడ్డుకుంటుండగా వీఆర్వో యువరాజ్‌పై చేయి చేసుకోవడం అన్యాయమన్నారు. ఈ దాడి విషయంమై ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు, ప్రభుత్వ ఉద్యోగులపై ఇలాంటి దాడిలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అనాధ శవానికి సేవా స్ఫూర్తి అంత్యక్రియలు

ఆరిలోవ, జూన్ 2, ప్రభాతవార్త



అనాధ శవానికి సేవా స్ఫూర్తి సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా ఓ వృద్ధుడు రవీంధ్రనగర్ బస్ స్టాప్‌లో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ.. నడవలేని స్థితిలో ఉండడం సేవస్ఫూర్తి సభ్యులు రోజు ఆ వృద్ధుడికి మూడు పుట్లా భోజనం ఏర్పాటు చేసి అదుకున్నారు. శుక్రవారం ఉదయం ఆ వృద్ధుడు మృతిచెంది ఉండడంతో సేవ స్ఫూర్తి సభ్యులు ఆరిలోవ పోలీసులకు సమాచారం అందజేసి అంత్యక్రియలు చేశారు. సేవస్ఫూర్తి అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, ఇమంది లక్ష్మణ్, ఎస్ ఆనందరావు, గోపాల్, సి.హెచ్ పద్మాజీ, ఆర్ ఎల్లాజీ, పోలిరాజు, శివ, వాసు, అనిల్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



ఆరిలోవ, జూన్ 2, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డులో నివాసముంటున్న సిరిపురపు శ్యామ్ అరుణ్ కొన్ని నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జు జగ్గుపిల్ల అప్పలరాజు చొరవతో రాజీవ్‌నగర్ అధ్యక్షులు కనకాల కృష్ణ కృషితో 22వ సచివాలయం సిబ్బందిచ వాలంటరీ భావణి ప్రభుత్వంచే పదివేల రూపాయులు మంజూరు చేయించి శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు కంట్రెడ్డి కన్నబాబు, తులసీరామ్, ఎం.రామారావు, లక్ష్మణ్‌రావు, మండపం కుమారి, చార్లెస్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సుప్రీంకోర్టులో జగన్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

**జీవో 115పై హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు**

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

ఢిల్లీ సుప్రీంకోర్టులో జగన్ సర్కార్‌కు ఎదురుదెబ్బ జీవో 115పై హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు వైజాగ్ వ్యాపారవేత్త కాట్రగడ్డ లలితేశ్ కుమార్‌కు మధ్రిపాలెంలో 17135 చదరపు మీటర్ల భూమిని వెనక్కి తీసుకుంటూ జీవో 115ని జారీ చేసిన ఏపీ ప్రభుత్వం జోవో 115ని కొట్టివేస్తు హైకోర్టు సింగిల్ బెంచ్ మొదట తీర్పు సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన సిజైఐ పికె మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం హైకోర్టు తీరు ్పను సుప్రీంలో సవాలు చేసిన ఏపీ ప్రభుత్వం న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం నేడు విచారణ హైకోర్టు తీర్పునే సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం కాట్రగడ్డ లలితేశ్ కుమార్‌కు కేటాయించిన స్థలాన్ని వెనక్కు తీసుకోవాలనుకున్న ఏపీ ప్రభుత్వం నిర్ణయం సరికాదన్న సుప్రీం ధర్మాసనం మీరే స్థలాన్ని కేటాయించి మళ్లీ మీరే వెనక్కి తీసుకుంటారా? అంటూ ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.

## ఇసుకతోటలో అమ్మవారి వార్షిక మహోత్సవ ఆహ్వాన పత్రికను వంశీకృష్ణ యాదవ్‌కి అందజేత



విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

ఈనెల 11 నుంచి ఇసుకతోట గ్రామ పరిధిలో శ్రీ కృష్ణ ఉమా మహేశ్వరసాయి దుర్గ యాదవ్ సేవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గామాంబ నెల్లి పోలమాంబ, శ్రీ ఎర్నిమాంబ వార్షిక పండుగ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్‌కి ఆలయ కమిటీ పెద్దలు శివాజీపాలెం కార్యాలయంలో అందజేశారు. ఈనెల 11 నుంచి 13 వరకు కలశ స్థాపన కుంకుమ పూజ, లలిత సహస్రనామ పారాయణం పంచామృత అభిషేకాలు కుకుమార్చనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ మాట్లాడుతూ అమ్మవారి మహోత్సవం ఘనంగా నిర్వహించుటలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న కమిటీ సభ్యులను అభినందిస్తూ తనవంతు సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని వారికి తెలిపారు. కార్యక్రమంలో కమిటీ పెద్దలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పరిశుద్ధ్యమైన నీటిని అందించండి

**నగర మేయర్ గొలగాని**

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త



ప్రజలకు పరిశుద్ధమైన నీటిని అందించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి జీవీఎంసీ తాగునీటి విభాగపు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె టిఎస్ఆర్ కాంప్లెక్స్ లో ఉన్న తాగునీటి ట్యాంకులను ఆధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల నుంచి టెలికాన్ఫరెన్స్ స్పందనలో తాగునీటి భాగంపై అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా టిఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని



మంచినీటి టా ్యంకులను పరిశీలించామని తెలిపారు. ప్రజలు నుంచి తాగునీటి శుభ్రతపై చాలా ఫిర్యాదులు అందుతున్నాయని ప్రజలకు మెరుగైన తాగునీరు అందించేందుకు ప్రతి ట్యాంకును శుభ్రపరచాలని అధికారులను ఆదేశించామన్నారు. అలాగే మంచినీటి విభాగంలో ప్రజలకు అందించే నీటిని పరిశీలించామని తెలిపారు. చాలా చోట్ల వివిధ రంగులలో తాగునీరు సప్లై అవుతుందని కొన్ని ప్రాంతాలలో నాచు వస్తుందని ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచినందువలన శనివారం తాగునీరు మూడు నాలుగు ఐదు జోన్లలోని కొన్ని ప్రాంతాలలో తాగునీరు సప్లై ఉండదని అందుకు ప్రజలు సహకరిం చాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ పర్యవేక్షణలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్ కార్యనిర్వహక ఇంజనీర్ శేఖర్ సహాయక ఇంజనీరు విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా లింక్డ్ఇన్ ప్రముఖ కంపెనీస్ జాబితాలో నంబర్ 9వ స్థానం

విశాఖపట్నం జూన్ 2, ప్రభాతవార్త

వియాట్రిస్ ఇన్ కా ఒక అంతర్జాతీయ ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేసే కంపెనీ వియాట్రిస్ ఇండియా 2023 లింక్డ్ ఇన్ ప్రముఖ కంపెనీస్ జాబితాలో నంబర్ 9 స్థానంలో పొందిందని ప్రకటించింది. కేరీర్ లో ఎదుగుదల మరియు అభివృద్ధిలను ప్రోత్సహించే చురుకైన మద్దతునిచ్చే కార్యాలయాన్ని తమ ఉద్యోగులకుకేటాయించే స్థానం నిబద్ధత తమ నిపూర్తి సామర్థ్యానికి చేరుకోవడానికి వారికి సాధికారత చేకూర్చడానికి కృషి చేస్తోంది. కంపెనీస్ వార్షిక జాబితా ఎనిమిది స్థంబాలుపై ఆధారపడింది దీనిలో ప్రతి ఒక్కటి కెరీర్ పురోగతిలో ముఖ్యమైన అంశాన్ని వెల్లడిస్తుంది పురోగమించే సామర్థ్యం నైపుణ్యాభివృద్ధి కంపెనీ సిర్థత్వం బయట అవకాశం కంపెనీ అనుబంధం లింగ్ వైవిధ్యత విద్యా నేపథ్యంలో దేశంలో ఉద్యోగి ఉనికి అన్ని స్థంబాలను సంబంధించిన లింక్డ్ ఇన్ డేటా ప్రకారం వియాట్రిస్ ఉద్యోగ కెరీర్ ప్రగతిని ఆరంబించింది. ఉద్బువ్ గంజా హెచ్ఆర్ హెడ్ గ్లోబల్ ఆపరేషన్స్ ఇండియా ఎమర్జింగ్ ఆసియా యాకెసస్ మార్కెట్స్ ఇలా అన్నారు. మేము లింక్డ్ ఇన్ ప్రముఖ కంపెనీస్ చేరింది. మేము మా ఉద్యోగుల కోసం ఖర్చు చేయడాన్ని మరియు తమ కెరీర్స్‌లో వర్ధిల్లడానికి అవసరమైన వనరులు మద్దతు వారికి కేటాయిస్తాము అని అన్నారు.

## స్పీకర్ తమ్మినేని సీతారాంను తక్షణమే 'గవర్నర్ బర్తరఫ్ చేయాలి : బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, జూన్ 2, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు హత్యకు జగన్‌రెడ్డిప్రభుత్వం కుట్రలు పన్నుతుందని దానికి అనుగునంగా రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ తమ్మినేని సీతారాం కమాండో లేకపోతే చంద్రబాబునాయుడు ఫినిష్ చేస్తామని బహిరంగంగా పత్రికా మీడియా ద్వారా ప్రకటనలు చేసిన స్పీకర్ తమ్మినేని సీతారాంను తక్షణమే స్పీకర్ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. చంద్రబాబునాయుడు దయాదాక్షిణ్యాలతో చంద్రబాబు ఫోటోతో రాజకీయ పదవులు అధిరోహించి తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన ఊసరవిల్లి తమ్మినేని సీతారాం అని రాజ్యాంగ పదవిలో ఉండి ఆయన వ్యాఖ్యలు విధ్వంసంగా ఉన్నాయని కక్షపూరితంగా కుట్రపూరితంగా ఉన్నాయన్నారు. ఇటువంటి సంధి ప్రేలాపనలు ఆపడం మంచిదని లేనిఏడల ఎన్నుకున్న ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని బుద్ద నాగజగదీష్ పేర్కొన్నారు. వివాదాస్పదమైన ప్రకటనలు ఇవ్వడం విలువలేని పత్రికప్రకటనలు ఇవ్వడం నేనున్నానని ఉనికి కాపాడుకోవడానికి ఇటువంటి ప్రకటనలు ఇచ్చి స్పీకర్ స్థానానికి మచ్చ తెస్తున్నారని రాజ్యాంగ పదవిని అనుభవిస్తున్న వ్యక్తిగత దూషణలకు పరిమితం అవ్వడం, భారతదేశంలోని ఏ రాష్ట్రంలోని శాసనసభ స్పీకర్లు ఇటువంటి వ్యాఖ్యలు చేయలేదని హుదాతనంతో మెలగాలని నాగజగదీష్ సలహా ఇచ్చారు. చంద్రబాబునాయుడుకు ప్రజల్లో వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఆదిమూలపు సురేష్ పురసాలక శాఖామాత్యులు ప్రకాశం జిల్లాలో వైసిపి గుండాల చేత రాళ్ళు విసిరించి, బట్టలు చించుకుని మంత్రి పదవికి కళంకం తెచ్చారని అనపర్తిలో ఇదేమి ఖర్మ కార్యక్రమానికి రాజమండ్రి నుంచి వెళ్తున్న సందర్భంగా వైసిపి గుండాలు విధ్వంసకారులు, పోలీసులు చంద్రబాబు కాన్వాయ్‌కు అడ్డంగా ఉండిరెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేశారని, పోలీసు ఎదుటే దుర్భాషలాడిన పోలీసులు నిమ్మకునీరెతితనట్టు ఉండడం, అప్పటి నుంచి చంద్రబాబునాయుడిపై కుట్రలు చేస్తున్నట్టుగా అర్థమవుతుందన్నారు. నక్సలైట్ భావజాలంతో తమ్మినేని సీతారాం ప్రసంగాలు చేయడం వామపక్షం వాడినని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని వామపక్ష ప్రజాతంత్ర వాదులు ఇటువంటి ప్రకటనలు ఏనాడు చేయలేదని నాగజగదీస్ అన్నారు. ఇప్పటికైనా గవర్నర్ స్పందించి వారికి ఉన్న విచక్షణ అధికారాలు ఉపయోగించి సీ ్పకర్ పదవి నుండి భర్తరఫ్ చేయాలని బుద్ధ నాగజగదీష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎస్ఐని దర్యాప్తు సంస్థ చేత తమ్మినేని సీతారాం వ్యాఖ్యలపై విచారణ చేపట్టాలని నాగజగదీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ కార్యర్శి బోటి వెంకటరావు కార్యనిర్వాహఖ కార్యదర్శి మళ్ల గణేష్ పాల్గొన్నారు.

## నేడు శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో మన్యుసూక్తహోమం



విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

స్థానిక నగర మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానంలో ఈనెల 3వ తారీఖు శనివారం పౌర్ణమినాడు ఉదయం 9 గంటలకు మన్యుసూక్త హోమం జరుగునని దాని రుసుము రూ. 516 సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిధినాడు జరుగునని ఫలితం నరఘోష, శత్రుఘోష, ఋణబాధ నివారణ గ్రహదోషశాంతి, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ముఖ్యమంత్రి జగన్ వ్యవసాయానికి పెద్దపీట

**- పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్**
**- మెగా మేళాలో 72 ట్రాక్టర్లు, యంత్రపరికరాల అందజేత**
**- 148 సిహెచ్‌గ్రూపులకు రూ.2కోట్ల 61.99 లక్షల రాయితీ**
**: జెండా ఊపి ట్రాక్టర్లను ప్రారంభించిన మంత్రి అమర్‌నాథ్**

అనకాపల్లి, జూన్ 2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెూహన్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారని పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన యంత్ర సేవా పథకం రెండో విడతలో ఆయన రైతులకు ట్రాక్టర్లు,యంత్ర పరికరాలను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ యంత్రపరికరాల పంపిణీలో ప్రభుత్వం గ్రూప్‌కు 40 శాతం సబ్సిడీని, 50 వాతం బ్యాంకు రుణంగా అందచేస్తుందని, పది శాతం మాత్రమే గ్రూప్‌సభ్యులు చెల్లిస్తే సరిపోతుందన్నారు. దళారీ, అవినీతి లేకుండా నేరుగా లబ్దిదారునికి చేరాలని, లబ్దిదారుకు మేలు జరగాలని భావించితక్కవ ధరకే ప్రభుత్వం యంత్రపరికరాలను అందిస్తుందన్నారు. గత ఏడాది మొదటి విడత యంత్రపరికరాల పంపిణీలో 271 గ్రూప్‌లకు, రూ.4.61 కోట్ల పరికరాలను అందచేయడం జరిగిందన్నారు. 2వ విడత లో 148 సిహెచ్‌సిలకు 2 కోట్ల 61 లక్షల 99 వేల విలువతో 72 ట్రాక్టర్లు వివిధ యంత్రపరికరాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో మంత్రి జెండా ఊపి ట్రాక్టర్లను ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. జిల్లాకలెక్టర్ రవి పట్టన్‌శెట్టి మాట్లాడుతూ జిల్లాలో 450 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. రైతులకు సబ్సిడీతో విత్తనాలు ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. రైతులకు ఇంకా ఏమైనా కావాలంటే లేదా వారిసమస్యలను 1902 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్‌చేసి గాని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తెలియచేయవచ్చని చెప్పారు. యంత్రసేవా పథకం ద్వారావచ్చిన ట్రాక్టర్లు ఇతర పరికరాలు ఉపయోగించి వ్యవసాయం చేయడం మూలంగా తమకు కలిగిన లాభాలను గురించి వివిధప్రాంతాల నుంచి వచ్చిన రైతుల సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రావు, జిల్లా ఉద్యావన శాఖ అధికారి ప్రభాకర్‌రావు, ఎంపిపి గొర్లె సూరిబాబు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో బాలబాలికలకు మంచి భవిష్యత్తు

**- విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ**
**- పోలీస్ బ్యారెక్స్‌లో ప్రారంభమైన జిల్లా బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలు**



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

క్రీడల వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరివర్తన వస్తుందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ అన్నారు. విశాఖ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ బ్యారెక్స్ బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న జిల్లా బాలబాలికల బాస్కెట్ బాల్ (సీఎంఆర్ కప్)- 2023 పోటీలకు అయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. శుక్రవారం ప్రారంభమయిన ఈ పోటీలు మూడు రోజుల పాటు జరుగుతాయి. ఈ బాస్కెట్ బాల్ పోటీలలో 12 బాలుర జట్లు, 6 బాలికల జట్లు సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఎంపికైన



జట్లను ఈ నెల 29 నుండి కృష్ణా జిల్లా నూజివీడులో జరిగే అంతర్ జిల్లా పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఈ సందర్భంగా సిపి త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి గుర్తింపుతో పాటు మంచి భవిష్యత్తు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసం వృద్ధిచెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు సి.ఎం.ఆర్.అధినేత మావూరి వెంకటరమణ, టి.ఎస్.ఆర్. ప్రసాద్, రిటైర్డ్ ఆడిషనల్ ఎస్పీ, విశాఖ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ అధ్యక్షులు సునీల్ మహంతి పాల్గొని పోటీలను ప్రారంభించారు. డిస్ట్రిక్ అసోసియేషన్ సెక్రెటరీ పర్యవేక్షకునిగా వ్యవహరించారు, ట్రెజరర్ బి.పనశురాములు, జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ సభ్యులు, నగర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంతూర్ తమ రాయల్ శాండల్ సోప్పు ఆయిల్, అదనపు మాయిశ్చరైజర్లతో చర్మం కోసం తయారైంది

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

ఎఫ్పీజీ కంపెనీలలో ఒకటైన విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ ఫ్లాగ్షిప్ బ్రాండ్ సంతూర్ ద్వారా రాయల్ శాండల్ సోప్పు తిరిగి విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. మృదువైన చర్మానికి అందమైన గ్లోను, సువాసనను అందించే వాగ్దానాన్ని అందిస్తుంది. ఆధునిక అనుభూతిని అందించే రిఫ్రెష్డ్ ప్యాకేజింగ్‌లో వస్తుంది చిక్కని నురగ, గంధం సువాసన కలిగిన సంతూర్ రాయల్ సార్క్ బిజినెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నీరజ్ ఖత్రి మాట్లాడుతూ సంతూర్ మా ఫ్లాగ్షిప్ బ్రాండ్ సంతూర్ రాయల్ శాండల్ మా సంతూరు ఉత్పత్తుల శ్రేణిలో సరికొత్త జోడింపులలో ఒకటి మేము వినియోగ దారులకు వారి ప్రియమైన సంతూర్ సబ్బుల విభిన్న శ్రేణిని అందించాలనుకుంటున్నాము మృదువైన కాంతి వంతమైన చర్మం కోసం ఉత్తమ సంరక్షణకు అంది స్తాయి.


**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

ఎస్.ఎల్.నెం.109/2023/జిఎ/యుఎల్‌సి/తేది.20.05.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీ జి. వంశీకృష్ణ, తండ్రి : చంద్రారావు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 16 | 71/2డి2బి | 444 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## సత్య కళాశాల విద్యార్థికి ఖేలో యూనివర్సిటీ గేమ్స్‌లో కాంస్య పతకం



మాధవధార, జూన్ 2, ప్రభాతవార్త

సత్య కళాశాల విద్యార్థి మిస్టర్ ఎం.మణికంఠ ఖేలో యూనివర్సిటీ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించాడు. స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మిస్టర్ ఎం.మణికంఠ ఇటీవల గౌతమ్ బుద్ధ యూనివర్సిటీ, నోయిడా, ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన ఖేలో యూనివర్సిటీ గేమ్స్‌లో ఆంధ్రా యూనివర్సిటీ తరుపున పాల్గొని 89 కేజీల విభాగంలో, 130 కేజీల స్నాచ్, 154 కేజీల క్లీన్, జర్క్‌లో కాంస్య పథకాన్ని సాధించాడని కోచ్ చల్లా రాము ఫోన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మణికంఠను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.ఝాన్సీలక్ష్మీ, కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి.సాయి దేవమణి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మహేష్, అధ్యాపకులు అభినందించారు. భవిష్యత్తులో మణికంఠ వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## విజయవంతంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

### చోడవరం పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ చేతుల మీదుగా ధృవపత్రాలు అందజేత

చోడవరం, జూన్ 2, ప్రభాతవార్త



చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్ ఉసు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్.బాపిరాజు, జనరల్ సెక్రెటరీ మోహన్ ముత్యాలరావు, ఆదేశాల మేరకు ఉసు మార్షల్ ఆర్ట్స్‌లో వేసవి ఉచిత శిక్షణ శిబిరం గత నెల రోజులుగా నిర్వహించారు. ఈ క్యాంపు ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా చోడవరం సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు అతిథులుగా ప్రేమ సమాజం ప్రసాద్ రాజు ఆర్కు ప్రసాద్ హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 50 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ విశాఖపట్నం కోచ్ ఆర్.వెంకటేష్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చామనీ చెప్పడానికి గడప గడపకు : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



మాడుగుల, జూన్ 2, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చం కాబట్టే ధైర్యంగా ప్రజల ముందుకు వచ్చి చెబుతున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఎంత ధైర్యంగా ప్రజల ముందుకు వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చమని చెప్పలేకపోయిందని అది ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాడుగుల మండలంలోని వీరవల్లి అగ్రహారం గ్రామంలో రెండవ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ విధంగానే ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వీరవిల్లి పంచాయితీ పరిధిలోని 3,596 మంది లబ్దిదారులకు 21 సంక్షేమ పథకాల ద్వారా రూ.8,68,76,317 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. రూ.93.84 లక్షలతో అభివృద్ధి పనుల ఏర్పాటుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. నాడు నేడులో భాగంగా రూ.23 లక్షలతో ఆధునీకరించి నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.21.60 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్నీ, 17.50లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అనంతరం ఏరుకువాడ స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం ఏర్పాటుకు ప్రతిపాదనలను పరిశీలించారు. పిడుగుపాటుకు గురై పూర్తిగా దగ్ధమైన సేనాపతి రమణకు చెందిన గుడిసె పరిసర ప్రాంతాన్ని సందర్శించారు. లక్ష్మీపురం నుండి కె.జె.పురం వెళ్లే మట్టి రోడ్డు ను పరిశీలించారు. గ్రామంలో ఉన్న డ్రైనేజీ, సి.సి రోడ్డు సమస్యలు పరిష్కారానికి స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచన చేసారు. అత్యవసర పనుల నిమిత్తం రూ.20 లక్షలను మంజూరు చేశారు. గ్రామ సందర్శనలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి వారికి అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఆరా తీశారు. చిన్నారులకు అన్నప్రసన చేశారు. అనంతరం గర్భిణులకు ఏర్పాటు చేసిన శ్రీమంతాలలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి.రామధర్మజ, మండల ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసరావు, జడ్పిటిసి కే.రమణమ్మ, సర్పంచి ఈశ్వరరావు, సహకార సంఘ అధ్యక్షుడు చల్లమనాయుడు, మాజీ సర్పంచ్ నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు టివి రాజారాం, సచివాలయ కన్వీనర్ బి.శ్రీనివాసరావు తహశీల్దార్ పీవీరత్నం, ఎండిఓ మీనాకుమారితో పాటు మీది గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జైతవరంలో వాలంటీర్లు సన్మానించిన ఎంపీపీ కురచా

మాడుగుల, జూన్ 2, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం జైతవరం గ్రామంలో, శుక్రవారం సర్పంచ్ కోడూరు సత్యవతి ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కురచ జయమ్మ నారాయణమూర్తి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్లు అందరూ అంకిత భావంతో పనిచేయాలని ప్రభుత్వ పథకాలు తీసుకెళ్లడంలో వాలంటీర్లు పాత్ర ఎంత ముఖ్యమైనదని వాలంటీర్లు వారధి లాంటి వారు అన్నారు. అనంతరం వాలంటీర్లును సన్మానించారు. వాలంటీర్లు అందరూ కలిపి సీఎం జగన్మోహన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వాలంటీర్లు అందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ మండల సచివాలయ కన్వీనర్, ఈర్లీ చైతన్య, పంచాయితీ కార్యదర్శి పట్నాల గోపి, రమేష్, మంచాలు మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ కురచ రామకృష్ణ అధ్యక్షులు రెడ్డి బలరాం, వీఆర్వో గౌరీ శంకర్ సచివాలయ సిబ్బంది గ్రామంలో పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాలుగేళ్ల వైసిపి పాలనలో కళ్యాణ మండపం పూర్తి చేయలేదు : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉత్తరవాహిని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద కోటి రూపాయలతో 80 శాతానికి పైగా కళ్యాణ మండపం పూర్తి చేయడం చేయడం జరిగిందని, కానీ వైసిపి వచ్చిన నాలుగేళ్ల కాలంలో పూర్తి చేయలేదని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. ఈ మేరకు ఆయన పూర్తి కాని కళ్యాణ మండపం వద్ద సెల్ఫీ ఫొటో దిగి పేటిఎం బ్యాచ్ ఇప్పటికైనా కళ్లు తెరవాలంటూ ఎద్దేవా చేశారు.

## దేవీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా నాటు సారా ధ్వంసం చేసిన ఏఎస్పీ జగదీష్ అడహల్లి

దేవీపట్నం, జూన్ 2, ప్రభాతవార్త



దేవపట్నం జూన్ సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ దేవీపట్నం మండలంలో రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహల్లి ఆధ్వర్యంలో శుక్రవారం భారీగా నాటు సారా బీరు బాటిల్స్ ధ్వంసం చేశారు. దేవీపట్నం ఎస్ఐ కెవి నాగార్జున మాట్లాడుతూ 19 కేసుల్లో సుమారు 275 లీటర్ల సారానీ మరో కేసులో ఉన్న బీరు బాటిల్స్‌ని రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహల్లి ఆధ్వర్యంలో ధ్వంసం చేశామని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో నాటు సారా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని నాటు సారా వలన అనేక నిరుపేద కుటుంబాలు వీధిన పడుతున్నాయని యువత ఈ వ్యసనానికి బానిస అయ్యి ప్రాణాలు కోల్పోతున్నారని నాటుసారా విక్రయాదారులు వేరే వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. వీఆర్వో జీ.మోహిని, వీఆర్ఏ విష్ణు, స్టేషన్ సిబ్బంది జీ సత్యనారాయణ, ఎస్‌వీవీ సత్య నారాయణ, ధర్మ రాజు, వెంకట్, సత్తిబాబు, ప్రతిభ భారతి, హెూమ్ గార్డు ప్రభావతి, జగ్గారావు దొర పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



### పి.కొత్తపల్లిలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు

కోటవురట్ల, జూన్ 2, ప్రభాతవార్త

కోటవుట్ల మండలం పి.కొత్తపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు పర్యటించారు. శుక్రవారం కోటవురట్ల మండలం పి.కొత్తపల్లి సచివాలయం పరిధిలో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వాయక్రావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. ఆయన గ్రామంలో పర్యటించి ప్రజలను కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తన వద్దకు తీసుకు వచ్చిన పలు సమస్యలపై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసేందుకే ఈ ప్రభుత్వం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాబులు, మండల అధికారులు, వైఎస్సార్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటింటా జనం కోసం జనసేన



నర్సీపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం గునిపూడి గ్రామంలో నాతవరం మండలం అధ్యక్షులు వెల వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రజలు సమస్యలు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రాజన్న సూర్యచంద్ర ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు కొన్ని సమస్యలు వీరికి తెలిపారు. ముఖ్యంగా మంచినీరు సమస్య మంచినీరు మొత్తం కలుషితం అయిపోయి ప్రజలకు కీళ్ళ నొప్పులు, ఆరోగ్య పరిస్థితి. విషమంగా ఉండడం వల్ల అనారోగ్యానికి గురువుతున్నారు. అంతేకాకుండా ఎక్కడ 30 పడకల ఆసుపత్రి సౌకర్యం ఉన్న ఈ గ్రామంలో లేకపోవడం చాలా వింతగా ఉందని అంతేకాదు ఈ గ్రామంలో ప్రజలకు అనాధ అనారోగ్య పరిస్థితి విషమంగా ఉన్నప్పుడు సుమారు 60 కిలోమీటర్లు దూరం నుంచి నర్సీపట్నం రావలసి ఉంది అలాంటప్పుడు ఇక్కడే 30 పడకల ఆసుపత్రి వసతి కల్పించినట్లయితే ఈ సమస్యను పరిష్కరించవచ్చని ఈ సమస్య పరిష్కరించలేని ఎడల కలెక్టర్ ఆఫీస్ వద్దకు వెళ్తామని సూర్యచంద్ర డిమాండ్ చేశారు. అట్లాగే ఎక్కడ ఎలాంటి ఫ్రీ హౌస్ కూడా ప్రజలకు అందుబాటులో లేవు ఈ నాలుగేళ్లలో ఈ గ్రామంలో మీరు ప్రజలకు ఎన్ని ఇల్లు ఇచ్చారు అనేది ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ మీరు నిరూపించడానికి సిద్ధమా అని సూర్యచంద్ర ఘాటుగా సమాధానం చెప్పారు. అట్లాగే ఇక్కడ పశువులు కూడా సరైన పశువైద్యశాల లేనప్పటికీ కూడా పశువులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలతో ఈ సమస్యలన్నీ కలెక్టర్ ఆఫీస్ దృష్టికి తీసుకెళ్లాలని సూర్యచంద్ర తెలిపారు. అంతేకాదు ఈ నియోజకవర్గంలో శాసనసభ్యులు చేసే ప్రతి కార్యక్రమంలోని పూర్తిగా విఫలమయ్యారు అని రుజువు చేశారు. నాతవరం మండలం యూత్ అధ్యక్షులు బైన మురళి గోల్కొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు సీనియర్ నాయకులు రేగుబాల శివ వేగిశెట్టి శ్రీనువాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పాదయాత్రలో నిర్వాసితులు కదం తొక్కాలి

వి.ఆర్.పురం, జూన్ 2, ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న, నిర్వాసితులను నిర్లక్షం చేయటాన్ని నిరసిస్తూ ఈ నెల 20. నుండి నిర్వహించ తలపెట్టిన, మహా పాదయాత్రలో నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని కదం తొక్కాలని సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుకృవారం జీడిగుప్ప, ములకపల్లి, కోటారు గొమ్ము గ్రామాలలో మహా పాదయాత్ర సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నబాబు, గిరిజన సంఘం జిల్లా నాయకులు కుంజా నాగిరెడ్డిలి మాట్లాడారు. మునిగే ప్రతి గ్రామానికి 41.15 కంటూరు పర్దిలోకి తీసుకొని నష్ట పరిహారం చెల్లించాలన్నారు. పోలవరం ప్రాజక్ట్ ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిని చెప్పుకుంటున్న పాలకులు, ప్రాజక్ట్ కోసం అన్ని త్యాగం చేస్తున్న నిర్వాసితుల సమస్యలను గాలికి వదిలారని ఆరోపించారు. లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేస్తు, సాగునీరు, తాగునీరు అందించే పోలవరం బహుళార్ధక సాధక ప్రాజక్ట్ నిర్వాసితులు, నేడు తమకు హక్కుగా రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం అహర్నిశలు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైన పాలక ప్రభుత్వాలు నిర్వాసి తుల త్యాగాన్ని గుర్తించి, గ్రామాలు ఖాళీ చేసేనాటికే కటాఫ్ డేట్‌గా పరిగణించి, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ప్యాకేజీ, పునరావాసం కల్పించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్లడి రమేశ్, కథల కొండా రెడ్డి, కథల రామిరెడ్డి, వల్లా కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమం : ఎమ్మెల్యే గణేష్



గొలుగొండ, జూన్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అర్హుల వద్దకే సంక్షేమాన్ని చేరుస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు ఏఎల్ పురంలో కొనసాగించారు. అర్హత ఒకటే సంక్షేమం అమలుకు కొలమానంగా ప్రతి గడపకు అందిస్తున్నారని అన్నారు. కాలనీలో సమస్యలపై ఆయన మాట్లాడుతూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి సంక్షేమం అమలు చేస్తూ వస్తుందని తెలియజేశారు. తాగునీటి సమస్యపై స్థానిక మహిళలు వివరించారు. ఈ సమస్యకు తగిన పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అమలు తీరును తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడప గడపకు కార్యక్రమం ద్వారా మీ ముందుకు పంపించారని అన్నారు. స్థానిక నాయకులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత, అధికారులు ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈపిఆర్ డి.రఘురాం, కార్యదర్శి శ్రీనివాస్, వీఆర్వోలు, ఎంపీటీసీలు బుల్లి ప్రసాద్, కృష్ణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటి పరంజిపై నుండి పడి తాపీమేస్త్రి మృతి

కోటవురట్ల, జూన్ 2, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం రాజుపేట గ్రామంలో ఇంటి పరంజిపై నుండి పడి తాపీమేస్త్రి మృతి చెందాడు. స్థానిక ఎస్సై నారాయణరావు తెలిపిన వివరాలు ప్రకారం ఫిర్యాదిధారి అయిన నర్సీపట్నం మున్సిపాలిటీ, బలిగట్టం గ్రామానికి చెందిన యారం అప్పలనర్స వైఫ్ఆఫ్ లేటు నవీన్, 40సం, అను ఆమె తన భర్త యారం నవీన్ సన్ఆఫ్ రాధకృష్ణ, 45సం. అను అతడు తాపీమేస్త్రిగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు అనీ, వారికి ఇద్దరు ఆడ పిల్లలు అనీ, ఎప్పటి వలే తేదీ 1జూన్‌న కోటవురట్ల మండలంలో రాజుపేట గ్రామానికి చెందిన మొల్లేటి వెంకట రమణ తన ఇంటి పని నిమిత్తం ఆమె భర్తను రమ్మనగా, ఆమె భర్త మేస్త్రి పనికి వెళ్ళగా, అదే రోజు సాయంత్రం 5.30గం.కు ఆమె భర్త ఫోన్ నుంచి వెంకట రమణ ఫోన్ చేసి తన భర్త కొత్త ఇంటికి కట్టిన పరంజాపై నుండి పడిపోయి, ఎలక్ట్రికల్ షాక్ కొట్టినదనీ, అంబులెన్స్‌లో హాస్పిటల్‌కి తీసుకొని వెళు న్నామని చెప్పగా, ఆమె నర్సీపట్నం ప్రభుత్వ హాస్పిటల్‌కి వెళ్ళగా, అక్కడ డాక్టర్ ఆమె భర్తను చూసి చనిపోయినట్లు చెప్పారనీ, ఆమె భర్త పరంజా పైనుండి పడిపోవడం వలన అదే సమయంలో ఎలక్ట్రికల్ వైరును పట్టుకోవడం వలన కరెంట్ షాక్ కొట్టి చనిపోయినట్లు రిపోర్ట్ చేసింది. ఫిర్యాదుదారిని రిపోర్ట్‌పై కేసు నమోదు చేయడం జరిగినదని స్థానిక ఎస్ఐ.నారాయణ రావు తెలిపారు.

## గిరిజన మహిళలకు అవగాహన సదస్సులు



రంపచోడవరం జూన్ 2, ప్రభాతవార్త

మహిళల హక్కుల పరిరక్షణ సుస్థిరమైన జీవనోపాధి పరిరక్షణపై స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి, డీకేఎం ఆస్ట్రియా ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్టేట్ సపోర్ట్ ఆఫీసర్ ఎలోంగో తెలిపారు. సాస్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ వై.పద్మలత ఆధ్వర్యంలో 15 గ్రామాల్లో జూన్ ఒకటో తేదీ నుండి 3వ తేదీ వరకు ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా గిరిజన మహిళలకు సామర్థ్య నైపుణ్యాలను పెంపొందించడం ద్వాక్రా మహిళలను బలోపేతం చేయడం ప్రభుత్వ ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను పొందే విధంగా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. స్టేట్ సపోర్ట్ ఆఫీసర్ ఎలొంగో మండలంలోని పలు గ్రామాల్లో సందర్శించి గిరిజన మహిళలతో ప్రాజెక్టు విషయాలు సామాజిక విషయాలు చర్చించడం జరిగిందన్నారు. అనంతరం ప్రాజెక్టు ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బిబి సపురా ప్రాజెక్ట్ మెంబర్లు మంగాదేవి గణేష్ రాజు సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఖదిజ్ఞాసి ఆత్మ సమర్పణ దీక్ష

ఎస్.రాయవరం, జూన్ 2, ప్రభాతవార్త



మండలంలో పెదగుమ్ములూరు పంచాయితీ పరిధిలో శుక్రవారం ఉదయం జై భారత్ బి.సి. పోరాట వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఖదిజ్ఞాసి బి.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యం లో కోన బాబూరావు సహకారంతో దీక్ష స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ దీక్ష కార్యక్రమంకు జై భారత్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి జి.వి.రమణ, జయ జయహెూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూర్తిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జి.వి.రమణ మాట్లాడుతూ జై భారత్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం కుల నిర్ములన అని పేర్కొన్నారు. ముక్తి అంటే ఏమిటి? జీవమ్ముక్తి ఎలా వస్తుంది అనే అంశాలను సభ్యులకు వివరించారు. వైరాగ్యం, విప్లవం రెండు అంచులుగా కలిగిన ఖడ్గమునకి శిరస్సును సమర్పించగలిగిన వారికే జీవ న్ముక్తి లభిస్తుందన్నారు. జీవన్ముక్తిని సాకారం చేసేందుకు ఖదిజ్ఞాసి విప్లవకారులు బాధ్యతతో, నిబద్ధతతో సాగిస్తున్న మహాయజ్ఞమే ఖదిజ్ఞాసి ఆత్మ సమర్పణ దీక్ష అని తెలిపారు. అనంతరం మూర్తి మాట్లాడుతూ జై భారత్ సంస్థలో ఉండే ఖదిజ్ఞాసిలు 12, లక్ష్యాలు ,లక్షణాలతో ఉంటారని అన్నారు. అనంతరం 53 రోజుల దీక్షా కాలంలో పాటించవలసిన 53 నిబంధనలతో కూడిన కరపత్రాలను పుస్తకాలను అందజేశారు. అంతకుముందు దీక్షాగ్ని జ్వలించుమా! చీకట్లను దహించుమా అంటూ దీక్షాగ్నిని వెలిగించి సభ్యులచే ప్రమాణం చేయించారు. మాలలు వేసుకొని జై భారత్ సభ్యులు 26 మంది దీక్ష స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బి.నాగరత్నం, తోట రాజు గరగా సత్తిబాబు, మల్లేష్, సావిత్రి, అనంత, దేవి, నాగు, చంద్రరావు, రాంబాబు, బాబూరావు, టి.బాల, పి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వనుగుమ్మ నుంచి జోడిగుమ్మ వరకూ రహదారి నిర్మాణం చారితాత్మకం

### జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర -రోడ్డు పనులను పరిశీలించిన జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, జూన్ 2, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం రంగబయలు పంచాయితీ వనుగుమ్మ నుంచి జోడిగుమ్మ వరకు నిర్మితమవుతున్న 22 కిలోమీటర్ల తారు రోడ్డు పనులను జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణం పనులపై ఆరా తీశారు. రహదారి నిర్మాణం చేసేటప్పుడు నాణ్యతలో రాజీ పడొద్దు అని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సుభద్ర మీడియాతో మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఇది ఒక చారిత్రాత్మక అంశం అని పేర్కొన్నారు. ఇప్పటివరకు కనీసం మెటల్ రోడ్డు అయినా వేయాలనే ఆలోచన రాని గత పాలకులు, ప్రభుత్వాలు ఇంత గొప్ప స్థాయిలో రహదారులు నిర్మాణం జరుగుతుంటే అవగాహన లేని విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ రోడ్డును ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన పథకం కింద పంచాయితీరాజ్ శాఖ రూ.16.90 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతుందని ఆమె తెలిపారు. సుమారు 22 కిలోమీటర్ల పాటు నిర్మాణం జరుగుతున్న వనుగుమ్మ నుంచి జోడిగుమ్మ వరకు ఈ రహదారి పనులు త్వరలోనే పూర్తికానున్నాయని సుభద్ర వెల్లడించారు. కిలో మీటరన్నర దూరం మాత్రమే పనులు మిగిలి ఉన్నాయని అవి కూడా పూర్తి చేసి రహదారిని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. మండలాన్ని గ్రామాలకు అనుసంధానం చేస్తూ ఆంధ్రప్రదేశ్ చిట్టచివరి పల్లెకు కూడా రోడ్లు నిర్మిస్తుంటే... అవగాహన లేమితో కొందరు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనను విస్మరించిందని వ్యాఖ్యలు చేస్తుండడాన్ని తప్పుబట్టారు. వాస్తవాలను విస్మరించి పెద్ద పెద్ద వేదికలపై గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధిపై అవగాహన లేకుండా పిల్లకాయ వ్యాఖ్య చేస్తున్నారని ఎద్దేవ చేస్తున్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో గత పాలకులు ఎవరూ చేయని ఆలోచనను గిరిజన పక్షపాతిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేశారు కాబట్టే ఈ రోజు వనుగుమ్మ నుంచి జోడి గుమ్మ వరకూ తారురోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. కేంద్రం నిధులతో చేస్తున్న పనులను మీరు చెప్పుకోవడం ఏమిటని మరికొందరు వాఖ్యలు చేయడమూ సరికాదని సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు, కేంద్రం సమాన పాత్ర పోషించాల్సి ఉంటుందన్న ఆ చిన్నపాటి అవగాహన కూడా లేకుండా ఎలా మాట్లాడగలుగుతున్నారని ప్రశ్నించారు. అలాంటి వ్యాఖ్యలు చేసేవారు ముందు రాజ్యంగంలో సమాఖ్య వ్యవస్థ తీరుతెన్నులు గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జయదేవ్, మాకవరం సర్పంచ్ గంగాధర్, భగత్‌రామ్, వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైస్ ఆర్‌సీపీ సీనియర్ నాయకులు అరబీరు జగబంధు, పార్టీ మండలాధ్యక్షులు మల్లిఖార్జున్, నీలకంఠం, జల్లిపల్లి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు భగవద్రామానుజం విగ్ర ఆవిష్కరణ...

### వేంపాడుకు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజం జీయర్ స్వామి రాక.....ఘనంగా ఏర్పాట్లు

నక్కపల్లి, జూన్ 2, ప్రభాతవార్త

వికాస తరంగణి మండలంలోని వేంపాడు శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మంగా నిర్మించిన శ్రీ భగవద్రామానుజం విగ్రహావిష్కరణ శనివారం అంగరంగ వైభవంగా జరగనున్నది. ఈ మేరకు వికాస తరంగణి ఏర్పాట్లను ఘనంగా చేస్తున్నారు. ప్రధానంగా ఈ విగ్రహావిష్కరణను చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు అనంతరం ప్రారంభించనున్నారు. వేంపాడు వెంకటేశ్వర స్వామి ఆలయ ఎదురుగా గల స్థలంలో భగద్ర రామానుజం విగ్రహాన్ని నెలకొల్పారు. ఇంత ప్రతిష్టంగా జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## ఫ్రైడే డ్రై డే కార్యక్రమం



భీమునిపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

ఫ్రైడే డ్రై డే కార్యక్రమం భీమిలి జీవీఎంసీ 3వ వార్డు ఎగువ పేటలో భీమిలి జోనల్ కమిషనర్ బి.రాము, 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు, నూకాలమ్మవారి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు ఆధ్వర్యంలో జరిగింది. జోనల్ కమిషనర్ రాము గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దోమలు నివారణ ఏ విధంగా చేయాలి వాటి వలన మనకు కలిగే నష్టాలు గురించి తెలియజేశారు. అలాగే శుభ్రత పరిశుభ్రత విషయంపై చర్చిస్తూ పొడి చెత్త, తడి చెత్త, ప్రమాదకరమైన చెత్త అని మూడు విధాలుగా విభజించాలని అలాగే ప్రతి ఒక్కరు కూడా రోడ్ల పైన కాలువలు లోన చెత్త వేయకూడదని ఇంటింటికి సిబ్బంది వచ్చి చెత్తను తీసుకొని వెళ్లేటట్లుగా వారికి సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఎగువ పేట గ్రామంలో కాలువలు ఇతర సమస్యలు గురించి పర్యటన చేసి వాటికి తక్షణమే చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి చెప్పడం జరిగింది. జీవీఎంసీ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు మున్సిపల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, ఆర్.పి.లు, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## భీమిలిలో సేవా కార్యక్రమాలు



భీమునిపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, శ్రవణ్ కుమార్ దంపతులు ముద్దుబిడ్డ శివాని పుట్టినరోజు సందర్భంగా భీమిలిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమానికి 4వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, 3వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతులు మీదుగా స్థానిక ఎస్.ఓ.ఎస్. చిల్డ్రన్ హెూంలో కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు, చాక్లెట్లు, స్టేషనరీ, మదర్స్‌కి చీరలు పంపిణీ చేశారు. అనంతరం నేరేళ్ళ వలస వద్ద సాయి సేవా వృద్ధాశ్రమం, తాళ్ళవలస వద్ద మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్ బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు భోజనాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లపిల్లి నర్సింగరావు, కదిరి ఎల్లాజి, వాసుపల్లి కొండబాబు, ఎర్నింటి అచ్చిబాబు, సన్యాసిరావు, ప్రకాష్, కొంకి వెంకటేష్, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా ఉన్న మట్టిరోడ్డు

హుకుంపేట, జూన్ 1, ప్రభాతవార్త



మండలంలోగల బూర్జ పంచాయితీ, మజ్జివలస గ్రామానికి లోపల గవర్నమెంట్ హైస్కూల్ 1 కిలోమీటరు వరకు వెళ్లే ప్రధాన రహదారి మట్టిరోడ్డు అస్తవ్యస్తంగా ఉన్నదినీ అలాగే మజ్జివలస నుండి కొండయిపాడు వరకు 6 కిలోమీటర్లు, బూర్జపంచాయితీ కేంద్రం నుంచి తుంభవలస వరకు 3 కిలోమీటర్ల రోడ్డు మంజూరు చేయాలని దీనిపై పలుమార్లు తారు రోడ్డు మంజూరు చేయమని అధికారులకు వినతిపత్రం అందజేసిన అధికారుల నుండి, ప్రజాప్రతినిధుల నుండి ఎటువంటి స్పందన లేదు. విషయంపై శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్‌కీ జనసేన పార్టీ కార్యకర్తలు ఆర్జీలు సమర్పించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్జ పంచాయితీ సర్పంచ్ బొంజుబాబు, వైస్ సర్పంచ్ పరశురాం, జనసేన పార్టీ మండల నాయకులు, అప్పన్న, బుద్ధ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఇంటా పథకాల పంట : అరుకు ఎమ్మెల్యే



హుకుంపేట, జూన్ 2, ప్రభాతవార్త

రాష్ట్రంతో పాటు ఏజేన్సీలో ప్రతీ పేదవాడి ఇంట జగనన్న పాలనలో పథకాల పంట పండుతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మత్స్యపురం పంచాయితీ కేంద్రంతో పాటు తురకలమెట్ట, కోటగరువు, గున్నమామిడి, గండువా గరువు గ్రామల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యే గ్రామల్లో అడుగు పెట్టగానే పూలమాలతో గిరిజను లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ నేపధ్యంలో ఆయ గ్రామల్లో 165 గడపలకు వెళ్లి ఆప్యాయతంగా పలకరిస్తు సంక్షేమపథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగన్న పాలనలో గ్రామల్లో ఎన్నడు లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుందని, ఆపదలో ఉన్న ప్రతీ పేద కుటుంబానికి పథకాలు అందిస్తు, అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, సొసైటీ బ్యాంకు చైర్మెన్ రామకృష్ణ, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## చింతపల్లి నూతన ఎంపిడిఓగా ఆశాజ్యోతి

చింతపల్లి, జూన్ 2, ప్రభాతవార్త



చింతపల్లి మండలానికి నూతన ఎంపీడీవోగా ఆశాజ్యోతి గత ఎంపిడిఓ లాలము సీతయ్య నుండి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో పరవాడ ఈవోగా పనిచేసి పదోన్నతిపై చింతపల్లి ఎంపీడీవోగా వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఒను చింతపల్లి జడ్పీటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ పుష్పలత మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె మాట్లాడుతూ అందరూ కలిసి మండలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

### జూన్9లోపు బ్రిజ్‌ను అరెస్టుచేయకపోతే

# ఉద్యమం ఉధృతం

## రెజ్లర్ల నిరసనలకు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా అల్టిమేటమ్



**బెంగళూరు, జూన్ 2:** రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఎఫ్ఐఆర్‌నమోదైన బీజేపీ ఎంపి బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌ను ఈనెల 9వ తేదీలోపు అరెస్టుచేయాలని సంయుక్తకిసాన్‌మోర్చా అల్టిమేటమ్ ఇచ్చింది. లేనిపక్షంలో భారీఎత్తున మరో ఉద్యమాన్ని నిర్వహిస్తామని కేంద్రాన్ని హెచ్చరించింది. వెంటనే బ్రిజ్‌భూషణ్‌ను ఇప్పటికైనా అరెస్టుచేయాలని డిమాండ్ చేసారు. బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ ఆరోపణలపై ప్రభుత్వం ఇప్పటికైనా రెజ్లర్ల సమస్యలను పట్టించు కోవాలని, వారి సమస్యను సానుభూతితో అర్థం చేసు కోవాలని సూచించారు. ఈనెల 9వ తేదీ రెజ్లర్లతో కలిసి తాము జంతర్‌మంతర్ వద్దకు వెళతామని, అక్కడే పంచాయతీ నిర్వహిస్తామని, అలాగే దేశవ్యాప్త నిరసనలకూడా నిర్వహించేందుకు తమ మిత్రులకు పర్యాయం అందిస్తామని రైతునేత రాకేష్ తికాయత్ అన్నారు. రైతునేతల జోక్యంతోనే రెజ్లర్లు తమ పతకాలను గంగలో కలిపేయాలన్న నిర్ణయాన్ని విరమించుకున్నారు. హరిద్వార్‌కు చేరుకున్న పతకాలతో పయనం అయిన రెజ్లర్లను రైతునేతలు వారించారు. ఎంతో కఠోరశ్రమకోర్చి సాధించిన పతకాలను ఇలా చేయవద్దని, మీకు అండగా మేమున్నాం అని వారు ముందుకురావడంతో రైతునేతల భరోసాకు రెజ్లర్లు స్పందించారు. అదేవిధంగా రెజ్లర్లకు మద్దతుగా ఎంపి ప్రీతిముండే కూడా ముందుకువచ్చారు. బ్రిజ్ భూషణ్‌పై ఇప్పటికైనా చర్యలుంటాయని భావి స్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నెలరోజులకుపైగా రెజ్లర్లు చేస్తున్న నిరసన దీక్షలు ప్రభుత్వాలకు కనిపించకపోవడం దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. ఏ మహిళ ఫిర్యాదుచేసినా ముందు చర్యలు తీసుకోవాలనిఆమె పేర్కొన్నారు. ఒక బిజెపి ఎంపిగా తాను మాట్లాడటంలేదని, సాటి మహిళగా చెపుతున్నట్లు ఆమె వ్యాఖ్యానించేసారు. రెజ్లర్ల పరంగా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కూడా అసహనం వ్యక్తంచేసిందని ముండే గుర్తుచేసారు. 45 రోజుల్లోగా డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షపదవికి ఎన్నికలు నిర్వహించకపోతే రెజ్లింగ్‌సమాఖ్య గుర్తింపును రద్దుచేస్తామని ఐఒసీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. విచారణకమిటీ వేస్తే అది కేవలం ప్రచారం కోసం చేసినట్లు మాత్రమే ఉంటుందని ముండే అన్నారు. తమ పార్టీకి దేశమే ముఖ్యమని, తర్వాతే పార్టీ ప్రాధాన్యమని, వ్యక్తిగతానికి చివరి ప్రాధాన్యత ఉంటుందని, కానీ ప్రభుత్వంలో అయినా పార్టీలో అయినా ఒక వ్యక్తి ఆలోచనలు కీలకమని, భారీ స్థాయిలో ఆందోళనలు వెలిగేటపుడు గుర్తించకపో వడం సరికాదన్నది అభిప్రాయమన్నారు.



## రెజ్లర్లకు న్యాయం జరగాల్సిందే

### కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, జూన్2:** భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న రెజ్లర్లకు న్యాయం జరగాలని అందరూ కోరుకుంటున్నట్లు కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ చెప్పారు. అయితే న్యాయ ప్రక్రియను అనుసరించి మాత్రమే అది సాధ్యమవుతుందన్నారు. నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని కేంద్రం కోరుకుంటోంది. ఈ కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉన్నందున న్యాయస్థానం తీర్పు కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. న్యాయప్రక్రియను అనుసరించే చర్యలు ఉంటాయి అని ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఠాకూర్ అన్నారు. రెజ్లర్ల ఆరోపణలపై ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికను సమర్పించిన తర్వాత ప్రస్తుతం ఈ కేసును ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ కేసులో పక్షపాత వైఖరికి తావులేదని, పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిగిన తర్వాత చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రెజ్లర్ల ప్రతి డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించిందని, అంతేకాకుండా బ్రిజ్‌భూషణ్‌పై మోపిన ఆరోపణలపై విచారణకు ఓ ప్రత్యేక ప్యానెల్‌ను ఏర్పాటు చేసిందని అనురాగ్ ఠాకూర్ గుర్తు చేశారు. డబ్ల్యుఎఫ్ఐ వ్యవహారాలను నిర్వహించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలని భారత ఒలింపిక్ సంఘాన్ని కోరినట్లు చెప్పారు. అథ్లెట్లయినా, సాధారణ మహిళలైనా వేధింపులు ఎదుర్కొంటే వీలైనంత త్వరగా న్యాయం జరగాలని ఆయన అన్నారు. డబ్ల్యుఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్ తమను లైంగికంగా వేధించారంటూ ఒలింపిక్, వరల్డ్ చాంపియన్‌షిప్‌లలో పతకాలు సాధించిన సాక్షిమాలిక్, వినేశ్ ఫొగాట్, భజరంగ్ పునియా, సంగీత ఫొగట్ రెజ్లర్లు గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే.

## వేదికపైకి వెళుతూ తూలి పడిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్, జూన్2:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కిందపడిపోయారు. కొలరాడోలోని అమెరికా ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిన్న గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో బైడెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేజిపై ఆయన కాలు జారి తూలి పడ్డారు. వెంటనే అప్రమత్తమైన ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఆయనను పైకి లేపారు. ఆ తర్వాత ఆయన తన సీటు వద్దకు వెళ్లి కూర్చున్నారు. ఈ ఘటనలో బైడెన్‌కు ఎలాంటి గాయాలు కాలేదని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు. బైడెన్ కింద పడిపోయిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వయసు సంబంధిత ఆరోగ్య సమస్యలతో బైడెన్ బాధపడుతున్నారని పలువురు నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు బైడెన్ రాజకీయ ప్రత్యర్థి, మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఈ ఘటనపై స్పందించారు. బైడెన్ నిజంగానే పడిపోయారా? అని ప్రశ్నించారు. ఆయన గాయాలు కాలేదు కదా? అని అడిగారు. గతంలోకూడా ఆయన ఒకసారి సైకిల్‌నుంచి కిందపడిన సందర్భం ఉంది. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో మిలిటరీ గ్రాడ్యుయేట్స్ కార్యక్రమం జరిగింది. ఇక్కడకు వచ్చిన బైడెన్ నడుచుకుంటూ వెళుతున్నక్రమంలో ఒక్కసారిగా తుళ్లిముందుకు పడిపోయారు. వెంటనే సిబ్బంది ఆయన్ను పక్కకు తీసుకెళ్లగా అక్కడున్నవారితోకలిసి ఆయనకూడా చిరునవ్వులు చిందించారు. 80ఏళ్ల బైడెన్ క్షేమంగానే ఉన్నట్లు వైట్ హౌస్ కమ్యూనికేషన్ డైరెక్టర్ బెన్‌లాబోల్ట్ ట్వీట్‌చేసారు. శారీరకంగా ఫిట్‌గా ఉన్నారని, నిత్యం వ్యాయామం చేస్తున్నారని ప్రకటించారు. 2020 నవంబరులోకూడా పెంపుడు కుక్కతో ఆడుకుంటూ కిందపడి కాలు విరగ్గొట్టుకున్నారు. అయితే ఆ గాయంనుంచి త్వరగానే కోలుకున్నారు. కాగా బైడెన్ కిందపడిన సంఘటనపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ స్పందించారు. బైడెన్‌కి మానసికంగానే కాదు ఇపుడు నడవడానికికూడా కష్టంగా ఉంది. అమెరికన్ల రక్షణకోసం పార్లమెంటు ఇపుడు అమెరికా రాజ్యాంగంలోని 25వ సవరణను తెరమీదకు తీసుకురావాల్సిన తరుణం వచ్చిందంటూ ట్వీట్‌చేసారు. బైడెన్‌కు ఇది కొత్తకాదంటూ కొందరు సెటైర్లు వేస్తుంటే వయసుపైబడిన వ్యక్తికదా సహజమేనంటూ మరికొందరు ఆయనకు మద్దతుగా ట్వీట్లుచేసారు.



## యుపి స్థానిక సంస్థలకు యోగి బంపర్ ఆఫర్



**లక్నో, జూన్ 2:** యుపిలో వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్న సిఎం యోగీ ఆదిత్యనాథ్, తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వాటి బలోపేతం కోసం కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించాలని తాజాగా ఆదేశాలు కూడా ఇచ్చారు. ఇప్పుడు వారిలో మెరుగైన పరితీరు చూపించే సంస్థలకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ రాష్ట్రంలోని పౌర సంస్థల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు పరస్పర పోటీని ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే మంచి పనితీరు కనబరిచిన పురపాలక సంస్థలకు రివార్డులు ఇస్తామని ప్రకటించారు. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ కౌన్సిల్‌లు, నగర పంచాయతీల చైర్మన్‌లకు జరిగిన ఒకరోజు ఓరియంటేషన్ వర్క్‌షాప్‌లో యోగీ పలు ప్రకటనలు చేశారు. యుపిలో పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు, మంచి రోడ్లు, సురక్షితమైన నగరం, స్వావలంబన అనే ఐదు అంశాల ఆధారంగా పౌర సంస్థల పనితీరును నిర్ణయిస్తామని సిఎం యోగీ ఆదిత్యనాథ్ ప్రకటించారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు వారికి ఇచ్చిన ప్రామాణికాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలిచిన వారికి రివార్డు ఇస్తామని యోగీ వెల్లడించారు. ఈ ఐదు ప్రామాణిక అంశాల ఆధారంగా జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన నగరపంచాయతీకి కోటి రూపాయలు, డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన మున్సిపాలిటీకి రూ.2కోట్లు, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.10 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ అన్నారు.

## అమిత్‌షా హెచ్చరికలతో 150 ఆయుధాల అప్పగింత

**ఇంఫాల్, జూన్ 2:** మిలిటెంట్లు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలోకి రావాల్సిందేనని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాచేసిన హెచ్చరికలకు అనుగుణంగా ఇప్పటివరకూ 140 ఆయుధాలను మణిపూర్ పోలీస్



యంత్రాంగానికి మిలిటెంట్లు అప్పగించారు. ఎవరైతే ఆయుధాగారంనుంచి ఆయుధాలను చోరీచేసుకువెళ్లారో వారిపై కఠిన చర్యలు తప్పవని చేసిన హెచ్చరికలు ఫలితాలనిచ్చాయి. గతనెల మూడునుంచి 29వ తేదీమధ్య సైనిక ఆయుధాగారాలనుంచి తస్కరించుకునిపోయిన ఆయుధాలన్నింటినీ వెంటనే అప్పగించాలని, గాలింపు చర్యలుప్రారంభిస్తామని, ప్రభుత్వ ఆయుధాలు ఎవరివద్దనైనా లభించినట్లయితే వారిపై కఠిన చర్యలు చట్టపక్రారం తప్పవని హెచ్చరించారు. దీనితో ఇప్పటివరకూ 140 ఆయుధాలను అప్పగించినట్లు మణిపూర్ పోలీసులు తెలిపారు. ఆయుధాగారాలపై దాడులు నిర్వహించి 1200కుపైగా ఆయుధాలను చోరీచేసినట్లు ఇప్పటికే కేసులు నమోద య్యాయి. వెయ్యి ఆయు ధాలు, పదివేలకుపైగా ఉన్న ఆయుధసామగ్రిని ఆయుధా గారాలనుంచి తస్కరించారని, మైతీ గ్రూపులకు చెందిన వారే ఈ అకృత్యాలకు పాల్ప డినట్లు అధికారులు ఫిర్యాదులు చేసారు. దీనివల్లనే హింసను కట్టడిచేయడం కష్టం అయిందని ఫలితంగానే భారీ విధ్వంసం చోటు చేసు కుందన్నారు. చుర్ చందాపూర్ జిల్లాలోని పోలీస్ స్టేషన్లనుంచి కుకి మిలిటెంట్లు ఆయుధాలను లూటీచేసారని అధికారులు తెలిపారు. అలాగే మరికొందరు ప్రభుత్వంతో చేసుకున్న ఎస్ఒఒకు విరుద్ధంగా వ్యవహరించారని అధికారులు హోంమంత్రికి తెలిపారు. ఎవ్వరైనా సరే ఈ ఒప్పందంలోని అంశాలను తెలుసుకోవాలని లేనిపక్షంలో ఒప్పం దాన్ని రద్దుచేసి కఠిన చర్యలు అమలుచేస్తామని హెచ్చరించారు. 24 గంటలు గడిచేసరికి మొత్తం 500 వరకూ ఆయుధాలు రికవరీ చేసారు. ఈ వివాదంలో ఒక కులానికి చెందిన పోలీస్ సిబ్బందికూడా ఆందోళనకారులకు సాయం చేసారని నిర్ధారణ అయిందని మణిపూర్‌లో ఉన్న సెక్యూరిటీ ఎస్టాబ్లిష్‌మెంట్ అధికారి స్పష్టంచేసారు. కొందరు మిలిటెంట్లు ఆయుధాల అప్పగింతకు ఇప్పటికీ ముందుకురాలేదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా బలగాల మద్దతుతో వారినుంచి రికవరీ చేయడం మంచిది కాదని అందుకే వెనుకంజ వేస్తున్నట్లు తెలిపారు. రెండుమైటీ గ్రూపులు లరాంబాయ్ టెంగ్గాల్, మైటీ లీపెన్ ఈ గ్రూపలే ఎక్కువగా నాయకత్వం వహిస్తున్నాయి. మైతీ, కుకీ ఘర్షణల్లో ఈరెండుగ్రూపులే కీలకంగా పనిచేసు _న్నాయి. ఈ రెండుగ్రూపులనే కుకీ మిలిటెంట్లు తమను టార్గెట్‌చేస్తున్నాయని కూడా ఆరోపించాయి. కుకీలతో జరిగిన ప్రతిఘర్షణలోను వారి ప్రమేయం ఉందని కుకీలు మైటీలపై ఆరోపణలు చేస్తున్నారు. మణిపూర్‌లోమరిన్న మిలిటెంట్ గ్రూపులు రాకుండా ముందస్తు జాగ్రత్తలుతీసుకోవాల్సి ఉందని ఈ మిలిటరీ అధికారి సైతం వెల్లడించారు. ఉగ్రకార్య కలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలపై దాడులకు తెగబడుతున్న 40 మంది కుకీ ఉగ్రవాదులను హతమార్చినట్లు స్వయంగా సిఎం బీరేన్‌సింగ్‌ప్రకటించారు. అయితే కేవలం కుకీ తెగనుంచే కాకుండా మైటీ కులస్తులనుంచి కూడా తరచూ సాయుధ బలగాలతో ఘర్షణలకు దిగుతున్నారని మిలిటరీ అధికారులు చెపుతున్నారు. కొండప్రాంతంలోని కుకీలు, మైతీ ప్రాబల్యం ఎక్కువ ఉన్న ఇంఫాల్‌లోయ సరిహద్దుల్లోనే ఎక్కువ ఘర్షణలు జరుగుతున్నాయి.

## జూన్12 సమావేశానికి 16 విపక్ష పార్టీల సంసిద్ధత

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ ఐక్యంగా ఒక్కటిచేసి ఒకేవేదికపైకి తీసుకురావడంతోపాటు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించే ఏకైక లక్ష్యంతో ఏర్పాటవుతున్న విపక్ష కూటమి ప్రత్యేక సమావేశానికి హాజరయ్యేందుకు ఆ పార్టీల నాయకులు సుముఖత వ్యక్తంచేసారు. వచ్చేనెల 12వ తేదీ పాట్నాలో జరిగే ఈ కూటమి ప్రత్యేక సమావేశానికి 16 పార్టీలు తాము హాజరవుతామని ధృవీకరించాయి. భావసారూప్యత కలిగిన పార్టీలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడంద్వారా బిజెపిని కట్టడిచేయవచ్చన్నది విపక్షాల భావనగా ఉంది. కీలకప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కూడా తాము సమావేశానికి హాజారవుతామని ప్రకటించింది. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ జూన్12వ తేదీ సమావేశంలో తాము పాల్గొంటున్నామని ఎవరు హాజరవుతారనేది సీనియర్ నేతల అందుబాటులో ఉండటాన్ని బట్టి ఉంటుందన్నారు. మొదటిసారి జరుగుతున్న ఈ సమావేశంలో ఎనికల వ్యూహాన్ని చర్చించేందుకు కేటాయిస్తారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసే వ్యూహంపైనే చర్చిస్తారు.

### తనతో గడిపితే చికిత్సకు సాయంచేస్తానన్నాడు

# బలవంతంగా కౌగలించుకుని వికృత వెకిలిచేష్టలు



### బ్రిజ్ భూషణ్‌పై ఎఫ్ఐఆర్‌లోని వివరాలు బహిర్గతం!

**న్యూఢిల్లీ, జూన్ 2:** లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలంటూ పలువురు దేశ అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలో గత నెల రోజులకు పైగా ఆందోళన చేస్తున్నారు. ఆయనపై చర్యలు తీసుకోకుంటే తమ పతకాలను గంగా నదిలో పడేస్తామని కూడా హెచ్చరించారు. రెజ్లర్ల లైంగిక వేధింపుల ఫిర్యాదుల ఆధారంగా ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసులో నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌ల వివరాలు బయటకు వచ్చాయి. ఎఫ్ఐఆర్‌ల ప్రకారం బ్రిజ్ భూషణ్ లైంగిక ప్రయోజనాలను డిమాండ్ చేశారని, ఆయనపై 10 వేధింపుల ఫిర్యాదులు కూడా నమోదయ్యాయని తెలిపింది. మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం, వారి ఛాతీపై చేయి వేయడం, వారిని వెంబడించడం చేశారని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు రెజ్లర్లు ఏప్రిల్ 21న ఫిర్యాదు చేస్తే, అదే నెల 28న రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. 354, 54(ఎ), 354(డి), 34 సెక్షన్‌ల కింద ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇందులో నేరం రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష పడనుంది. కాగా మొదటి ఎఫ్ఐఆర్‌లో ఆరుగులు ఒలింపియన్ల ఆరోపణలను పేర్కొనగా, మైనర్ రెజ్లర్ తండ్రి చేసిన ఆరోపణల ఆధారంగా రెండో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫోటో దిగుదామనే సాకుతో బ్రిజ్ తనను గట్టిగా పట్టుకున్నాడని మైనర్ తన ఫిర్యాదులో పేర్కొంది. ఆయన భుజాన్ని గట్టిగా నొక్కడంతో పాటు, ఉద్దేశపూర్వకంగా తనను అనుచితంగా తాకాడని ఆమె ఫిర్యాదు చేసింది. తన వెంటపడొద్దని బ్రిజ్ భూషణ్‌కు స్పష్టం చేసినట్లు ఆమె తెలిపింది. బ్రిజ్‌భూషణ్‌కు భయపడి గదుల్లోనుంచి ఎప్పుడు బయటకు వచ్చినా బృందాలుగానే వచ్చేవారమన్నారు. అయినా కూడా మమ్మల్ని వేరుగా తీసుకెళ్లి అసభ్యకరప్రశ్నలువేసేవారని ఒక బాధితురాలు తన ఫిర్యాదులో వెల్లడించింది. బ్రిజ్‌భూషణ్ ఒకరోజు నన్ను పిలిచి నా ఒంటిపై టీషర్ట్ లాగారని, శ్వాసప్రక్రియను గమనిస్తున్నానంటూ నాభాతీ పొట్టను అభ్యంతరకరంగా తాకారని, ఒకసారి నాకు తెలియని ఒక పదార్థం తీసుకొచ్చి తినమని చెప్పారని, దానివల్ల ఫిట్‌గా ఉంటావని ప్రదర్శన బాగా చేయొచ్చని చెప్పేవారని మరొక రెజ్లర్ ఆరోపించింది. కోచ్‌లేని సమయంలో తమవద్దకు వచ్చి ఇదేతీరులో ఉండేవాడని వెల్లడించింది. విదేశాల్లో జరిగిన పోటీల్లో గాయపడ్డానని, అప్పుడు ఆయన నాదగ్గరకు వచ్చి తనతో వస్తే చికిత్సకయ్యే ఖర్చులన్నీ ఫెడరేషన్ భరించేలా చూస్తానని లొంగదీసుకునే ప్రయత్నంచేసారన్నారు. ఫోటో తీసుకుందాం అంటూ తనను బలవంతంగా దగ్గరకు తీసుకుని గట్టిగా కౌగలించుకున్నారని మరో రెజ్లర్ ఆరోపించింది. అలాగే రెజ్లింగ్ సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌పైనా ఒక మహిళా రెజ్లర్ ఆరోపణలుచేసారు. ఢిల్లీలోని డబ్ల్యు ఎఫ్ఐ కార్యాలయానికి వెళితే తోమర్ తనతో అభ్యంతరకరంగా వ్యవహరించాడని, అందరినీ బయటకు పంపించి తనను బలవంతంగా ఆయనవైపు లాక్కున్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకరోజు తాను రెస్టారెంట్‌లో డిన్నర్‌కి వెళుతుంటే నిందితుడు సింగ్ తన డిన్నర్ టేబుల్‌కి పిలిచాడని, నా అనుమతి లేకుండా నాఛాతిపై తన చేతిని ఉంచి గట్టిగా హగ్‌చేసుకున్నాడని, అక్కడితో ఆగకుండా మళ్లీ తన చేతిని నా ఛాతిపైకి కదిలించాడని, ఛాతిపైనుంచి పొట్టవరకూ చేతిని మూడు నాలుగు సార్లు పదేపదే అసభ్యంగా తాకాడని మరో అథ్లెట్ తన ఫిర్యాదులో వెల్లడించింది. తనతో గడిపితే ఒక క్రీడాకారిణిగా అవసరమయ్యే సప్లిమెంట్ కొనుగోలుకు సాయం చేస్తానని ఆఫర్ చేసాడని, తన తల్లితండ్రులతో ఫోన్‌లో మాట్లాడుతుంటే తనను బలవంతంగా కౌగలించుకున్నాడని ఒక అథ్లెట్ ఆరోపించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 267, మృతులు ఇద్దరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,91,143

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 267 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,91,143కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,55,533మంది కోలుకోగా 3736మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,874చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,294కి చేరగా, 80,20,519మంది వరకు కోలుకున్నారు. 1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,255కి చేరింది. అందులో 68,32,657మంది కోలుకున్నారు. 71,930మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,386కి చేరింది. అందులో 40,47,926మంది కోలుకున్నారు. 40,355మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,509కి చేరింది. అందులో 35,72,374మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 68.97 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

### 68.85 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విభిన్న రకాల వేరియంట్లతో ప్రజలు సతమతం అవుతున్నారు. ఇప్పటికీ రోగులు ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారంటే వైరస్ ఉధృతిని అద్దంపడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 68.97 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.85 లక్షలమందిచనిపోయారు. మరో 38,024 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 66.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మ ఒత్తం 24.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.61 లక్షలమందిచనిపోయారు. మరో 5731 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.35 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6199 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.67 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.76కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. మరో 15,334 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. దక్షిణ అమెరికా దేశాల్లో 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,113 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,07,411 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా వైరస్ బాధితులుంటే వారిలో 2,58,777 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,79,515 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లోమొత్తం 1.44కోట్లకుపైగా కేసులునమోదుకాగా 28,276 మందిచనిపోయారు. రికవరీలు 1.42కోట్లకుపైగా నమోదుఅయ్యాయి. మరో 1,45,573 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.



## ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీల అమలుకు కేబినెట్ ఓకే!

### జూన్, జులై నెలలనుంచే హామీల అమలు: సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, జూన్ 2:** ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీలను ఈనెలనుంచే అమలుచేసేందుకువీలుగా కర్ణాటక కేబినెట్ అమోదం తెలిపింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధ్యక్షతన జరిగిన కర్ణాటక కేబినెట్ సమావేశంలో ఎన్నికల హామీలను అమలుచేసేందుకు ఆమోదం లభించింది. వాటిలో మహిళలకు బస్సుల్లో ఉచితప్రయాణం అనేది నారీశక్తిపేరిట అమలవుతున్న ఈపథకం ఈనెల 11వ తేదీనుంచే అమలుచేసేందుకు నిర్ణయించింది. ఉచిత విద్యుత్‌పథకం గృహజ్యోతి ఏడాదిపాటు ఆ ఇంట్లో వినియోగం ఆధారంగా నిర్ణయిస్తారు. నెలకు సగటున వారి బిల్లును లెక్కించి పదిశాతం అదనంగా అందిస్తామని చెప్పారు. తుది సంఖ్య 200 యూనిట్లకు దాటకుండా ఉంటే ఎవ్వరూ బిల్లులు చెల్లించనవసరంలేదని, ఈ పథకం జులై 2నుంచి ప్రారంబిస్తామని అన్నారు. జులై వరకూ చెల్లించకుండా ఉన్నవారు మాత్రం వెంటనే బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇక మహిళలకు ఆర్థికసాయం కింద గృహలక్ష్మిపేరిట ఇస్తునన నెలవారీ రెండువేల రూపాయలు ఆకుటుంబంలో పెద్దగా ఉన్న మహిలకు వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేస్తారు. అయితే వారి బ్యాంకుఖాతాలు ఆధార్‌తో లింక్ అయి ఉండాలి. ఆధార్‌లింకింగ్‌లో సాంకేతిక లోపాలవల్ల కాకుంటే ఈనెల 15నుంచి జులై 15వరకూ తనిఖీ ప్రక్రియ ఉంటుందని ఆగస్టు 15 నాటికి పూర్తిచేస్తారని, వెనువెంటనే చెల్లింపులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ స్కీం కేవలం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి, అంత్యోదయ కార్డుదారులకు అందుతుందని అన్నారు. ఇప్పటికే సామాజికభద్రత పింఛన్లు అందుకుంటున్నవారికి ఈ రెండువేలరూపాయలు కుటుంబ పెద్దకు వెళతాయని చెప్పారు. ఇక అన్నభాగ్య స్కీం కింద ప్రతి నిరుపేదకుటుంబానికి పదికిలోల బియ్యం అందుతాయని, గతంలో మేం ఏడు కిలోలు ఇచ్చామని, బిజెపి ప్రభుత్వంలో ఐదుకిలోలకు తగ్గించారని, ఇపుడు పదికిలోల బియ్యం కుటుంబ పెద్దపేరిట పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. ఈ స్కీం జులై ఒకటవ తేదీనుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఉచితప్రయాణ హామీ కింద ముఖ్యమంత్రిమహిళలు ఉచిత బస్సుప్రయాణం వచ్చేనెల 11వ తేదీనుంచి అమలుచేస్తామని, అయితే కర్ణాటక రాష్ట్రం పరిధిలోమాత్రమే అనుమతులుంటాయని, అంతర్‌రాష్ట్ర సర్వీసుల్లో ఉండదని స్పష్టంచేసారు. ఎసి, లగ్జరీ బస్సుల్లో ఈ ఉచితం అమలుకాదని తెలిపారు. కర్ణాటక రవాణా సంస్థ 50శాతం సీట్లను పురుషులకోసం మరో 50శాతం మహిళలకు రిజర్వుచేస్తుందన్నారు. ఆరునెలలుగా నిరుద్యోగంతో బాదపడుతున్న యువకులకు డిగ్రీ ఉన్నవారు మూడువేల రూపాయలు రెండేళ్లపాటు అంటే 24నెలలపాటు అందుకుంటారని, యువనిధి గ్యారంటీకింద ఈస్కీం అమలుచేస్తామన్నారు. ట్రాన్స్‌జెండర్లకుసైతం ఈ పథకం అమలవుతుందన్నారు. ఇక డిప్లొమా హోల్డర్లకు ఈ స్కీం కింద నెలకు 1500 భృతి రెండేళ్లపాటు అందుతుందని, వారికి ఉపాధి లభించిన వెంటనే ఈస్కీం ఆటోమేటిక్‌గా రద్దవుతుందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెలిపారు.

## బ్రిజ్‌భూషణ్ అయోధ్య ర్యాలీకి అనుమతి నిరాకరణ

**అయోధ్య, జూన్ 2:** బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ నిర్వహించతలపెట్టిన ర్యాలీకి అధికారులు అనుమతినిరాకరించారు. అయోధ్యలో ఈనెల 5వ తేదీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే అయోధ్య సర్కిల్ అధికారి ఎస్‌పి గౌతమ్ మాట్లాడుతూ ఇతర కార్యక్రమాలు ఆరోజు బిజీగా ఉన్నందున బిజెపి కౌన్సిలర్ ఛమేలాదేవి ఇచ్చిన అర్జీని తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. జూన్5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం కూడా ఉందని ఆరోజు అనేక కార్యక్రమాలకు అనుమతించినందున బ్రిజ్‌భూషణ్‌సింగ్ తరపున చేసిన దరఖాస్తును అనుమతించలేమని అన్నారు. అయితే బ్రిజ్‌భూషణ్‌మాత్రం కేసు దర్యాప్తులో ఉందని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నందువల్ల ర్యాలీని రద్దుచేసుకుంటున్నట్లు తెలిపారు. సింగ్‌కనుక ర్యాలీ నిర్వహిస్తే అయోధ్య, కాశీ, మధురా ప్రాంతాలనుంచి సాధువులు కూడా కొందరు వేదికపైకి ఉంటారని అంచనావేసారు.

## దేశద్రోహ చట్టంపై లా కమిషన్ సిఫారసులు

**న్యూఢిల్లీ: జూన్ 2**

బ్రిటిష్ కాలం నాటి రాజద్రోహ చట్టంపై గత ఏడాది సుప్రీంకోర్టు స్టేవిధించిన సంగతి తెలిసిందే. పునఃసమీక్ష పూర్తయ్యేదాకా ఈచట్టం కిందకొత్తగా కేసులు నమోదు చేయవద్దని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది. ఈ క్రమంలో దేద్రోహ చట్టానికి సంబందించి లాకమిషన్ కీలక సిఫారసులుచేసింది. భారతీయ శిక్షాస్మృతిలోని 124ఎ సెక్షన్‌ను సెక్షన్ 124ఎ పునరుద్ధరించాల్సిందేనని స్పష్టంచేసింది.


**CSB Bank** PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 9th June 2023 at 12 noon. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01-06-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAM | BARATHI POLAKI | 7599855 | 1 | 640917.91 | 151.42 |
| 2 | RAJAM | LAVETI RAMBABU | 7589718 | 1 | 311933.04 | 75.53 |
| 3 | RAJAM | PINISETTY RAMU | 7360253 | 1 | 48040.17 | 11.19 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branch.
Authorised Officer
CSB Bank
SRIKAKULAM | 3 June 2023



# మరో రెండు వారాల్లో ప్రేక్షకుల ముందుకు..

ప్రభాస్, కృతిసనన్ ప్రధానతారాగణంగా 'ఆదిపురుష్' సినిమా కోసం దేశవ్యాప్తంగా సినిమా లవర్స్ వెయిట్ చేస్తున్నారు.,. ప్రభాస్ ఫ్యాన్స్ అందరూకూడ విడుదల తేదీకి రోజులు లెక్కపెడుతున్నారు.. జూన్ 16న విడుదల కానుంది.. ఈసినిమాకు ఇంకా రెండు వారాలు మాత్రమే ఉంది.. విడుదల తేదీ దగ్గర పడటంతో సినిమా దర్శక, నిర్మాతలు కొత్త పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు.. ఎంతో కోపంగా చేతిలోగద పట్టుకుని కన్పిస్తున్న హనుమంతుడి పోస్టర్‌ను విడుదల చేశారు.. చూడగానే ఒళ్లు గగుర్పొడిచే ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. టిసిరీస్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుండగా, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 6న తిరుపతిలో భారీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి..

# హల్దీ వేడుకలో శర్వాన్ సందడి



యంగ్ హీరో శర్వానంద్ పెళ్లి పీటల మీదకు ఎక్కబోతున్నారు. ఆయన పెళ్లిసందడి స్టార్ట్ అయ్యింది కూడ. జూన్ 3వ తేదీ రాత్రి 11 గంటలకు ఆయన వివాహం జరగనుంది.. ఇప్పటికే వధూవరులతో సహా వారి బంధువులుఅంతా జైపూర్ చేరుకున్నారు. జైపూర్‌లోని రాయల్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగుతుంది.. కాగా ఇవాళ ఉదయం హల్దీ వేడుక నిర్వహించారు. హల్దీ వేడుకకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.. శర్వానంద్ తెలుపు రంగు కుర్తా ధరించి ఉన్నారు. ఆయన ముఖం మొత్తం పసుపు పూసి ఉంది.. ఆయన బంధువులు, కజిన్స్ అందరూ కలిసి సందడి చేశారు.. ఆ తర్వాత ఒక్కొక్కరిగా అందరినీ స్విమ్మింగ్ ఫూల్‌లో తోసి కేరింతలు కొట్టారు. స్విమ్మింగ్ ఫూల్‌లో ఆయన్ని కజిన్స్ తోయటం విశేషం..అభిమానులు కామెంట్ల రూపంలో శర్వాకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు.

# బిఎన్‌కె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.1 ప్రారంభం

బిఎన్‌కె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్స్ నెం1 చిత్రం తాజాగా ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. మనోజ్ ఎల్లు మహంతి దర్శకత్వంలో రూపుదిద్దు కుంటున్న ఈచిత్రంతో ప్రదీప్‌విరాజ్ హీరోగా పరిచయం అవుతున్నారు.. ఆయన సరసన దివ్య ఖుష్వా హీరోయిన్‌గా నటించనుంది.. లవ్ అండ్ క్రైమ్‌థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రానిన బిఎన్‌కె



(బంగారు నవీన్‌కుమార్) భారీ బడ్జెట్‌తోనిర్మించనున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ చిత్రం పూజా కార్యక్రమాలల్లో తొలి సన్నివేశానికి ప్రముఖ నిర్మాత రాహుల్‌యాదవ్ నక్కా క్లాప్ ఇచ్చారు. సీనియర్ దర్శకుడు వి.సముద్ర కెమెరా స్విచ్చాన్ చేశారు.. బిజినెస్ మ్యాన్ రామ్ ఎర్రమ్ స్క్రిప్టును యూనిట్‌కు అందజేశారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈచిత్రం గురించి నిర్మాత బిఎన్‌కె మాట్లాడారు..దర్శకుడు మనోజ్ చెప్పిన మంచి కథతో ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.. ఆయన కథ చెప్పిన విధానం ఎంతగానో నచ్చిందన్నారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయన్నారు. మా బ్యానర్ నుంచి వస్తున్న తొలిచిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మనోజ్ మాట్లాడుతూ, క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ప్రతి సీన్ ఉత్కంఠను కల్గించేలా ఉంటుందన్నారు.. అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు ధన్యవాదాలు అన్నారు.

# విరాట్ కర్ణ హీరోగా 'పెదకాపు-1'



సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల, ద్వారకా క్రియేషన్స్‌పై బ్లాక్‌బస్టర్ అఖండ చిత్రాన్ని అందించిన నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డితో కలిసి విరాట్ కర్ణను హీరోగా పరిచయం చేస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ను కూడ నిర్మాతలు అనౌన్స్ చేశారు.. దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఈ సినిమా కోసం పవర్‌ఫుల్, మాస్ అప్పీలింగ్ టైటిల్ పెదకాపు-1ని లాక్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విరాట్ కర్ణని ఇంటెన్స్, రగ్డ్‌గా ప్రెజెంట్ చేశారు. భారీ జనసమూహంలో విజయానికి గుర్తుగా అభివాదం చేస్తూ కన్పించారు కర్ణ... మంచి లుక్స్ ఉనన విరాట్ కర్ణ పర్ఫెక్ట్ మెటీరియల్ ఓ సామాన్యుడి సంతకం అనేది సినిమా ట్యాగ్‌లైన్‌గా పెట్టారు. ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది.. మిర్యాల సత్య నారాయణరెడ్డి సమర్పిస్తున్నారు.. ఈచిత్రానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. చోటాకెనాయుడు కెమెరామెన్‌గా పనిచేస్తున్నారు.. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ జరుపుకుంటోంది.



# సింప్లీ సూపర్బ్ అంటూ నెటిజన్ల కామెంట్లు



దక్షిణాదిన అందాల తారల్లో రకుల్‌ప్రీత్ సింగ్ ఒకరు.. ఈ మధ్యకాలంలో అమ్మడు ఫొటో షూట్స్‌తో ఎపుడూ బిజీగా కన్పింస్తోంది..తాజాగా ఈ భామషేర్ చేసిన అందాల ఫొటోలు, వీడియో తెగ వైరల్ అవుతున్నాయి.. అందాల ఆరబోత, స్కిన్‌షోక నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తు న్నారు.. కాగా రకుల్ స్టార్‌డమ్, క్రేజ్ కారణంగా ఈఫొటోలకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. రకుల్ సింప్లీ సూపర్బ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా త్వరలో అమ్మడు ఇతర భాషల్లో కూడ బిజీ కానుందనే టాక్ విన్పిస్తోంది.

# సిద్ధార్థ్ 'టక్కర్' నుంచి మరో పాట

తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' అనే మూవీతో సరికొత్తగా అలరించనున్నారు. ఈచిత్రానికి కార్తీక్ జి. క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది. 2023 జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో భారీస్థాయిలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టక్కర్ మూవీ టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సరికొత్త మేకోవర్‌తో సిద్ధార్థ్ అలరించారు.. ఈ



చిత్రంతో సిద్ధార్థ్ మరో విజయం అందుకోవటం ఖాయమనే అంచనలున్నాయి.. తాజాగా రెయిన్‌బో.. అనే నాలుగో పాటను మేకర్స్ విడుదల చేశారు.. ఈచిత్రానికి నివాస్ కె.ప్రసన్న సంగీతం అందిస్తు న్నారు.. కృష్ణకాంత్ అన్ని పాటలకు సాహిత్యం అందించారు.. కాగా రెయిన్‌బో సాంగ్ కూడ ఫుల్ వీడియోను విడుదల చేశారు. హీరోహీరోయిన్లు కారులో వెళ్తూ, దారిలో కలిసిన వారితో సరదాగా గడుపుతున్నట్టుగా పాట చిత్రీకరణ సాగింది. నివాస్‌కె. ప్రసన్న మరోసారి తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశారు.. సంగీతానికి తగ్గట్టుగా సిద్ధార్థ్ తన ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో ఆకట్టుకున్నాయి.. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకుని ఘనవిజయం సాధిస్తుందని మేకర్స్ ఎంతో నమ్మకంగా ఉన్నారు. అభిమన్యు సింగ్, యోగిబాబు, మునీశ్‌కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు నటిస్తున్నారు.

# 4 దశాబ్దాల 'సాగర సంగమం'

## వెండితెరపై చెరగని కళాత్మక చిత్రం

కె. విశ్వనాథ్, ఏడిద నాగేశ్వరరావు, కమల్‌హాసన్,ఇళయరాజాల కాంబినేషన్‌లో పూర్ణోదయా పతాకంపై నిర్మించిన ప్రతిష్టాత్మక, కళాత్మక చిత్రం 'సాగర సంగమం'.. ఈచిత్రం 1983 జూన్ 3న తెలుగులో సాగర సంగమం, తమిళంలో సలంగై ఒలి, మలయాళంలో సాగర సంగమనం పేర్లతో ఒకే రోజున విడుదల య్యాయి.. అంటే నేటికి సరిగ్గా 40 సంవత్సరాలు పూర్తయా య్యయి.. అన్ని భాషల్లో అఖండ విజయం సాధించింది చిత్రం.. నేటిమేటి దర్శకులెందరికో ఈచిత్రం ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ విషయాన్ని ఆయా డైరెక్టర్లు పలుమార్లు వ్యక్తం చేశారుకూడ... శంకరా భరణం అంతటి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన చిత్రం తర్వాత అదే కాంబినేషన్ అయిన కె.విశ్వనాథ్, ఏడిద





నాగేశ్వరరావు కలయి కలో వచిచన మరో సంచలన కళా ఖండమింది.. భారత చలనచిత్ర 100 సంవత్సరాలు సందర్భంగా సిఎన్‌ఎన్ ఐబిఎన్స్ లిస్ట్ ఆఫ్ ది 100 గ్రేటెస్ట్ ఇండియన్ ఫిల్మ్స్ ఆఫ్ ఆల్ టైమ్‌లో సాగర సంగమం 13వ స్థానం దకి ్కంచు కుంది... అలాగే రష్యన్ భాషలోకి అనువదించి అక్కడి 400 థియేటర్లలో ఒకేసారి విడుదలై అక్కడి వారి అభిమానాన్ని అందు కున్న తొలి తెలుగు చిత్రంగా నిలిచింది.. ఈచిత్రం శతదినోత్సవం తోపాటు ఎన్నోకేంద్రాలో సిల్వర్ జూబ్లీ, గోల్డెన్ జూబ్లీ కూడ జరుపుకుం ది.. బెంగళూరులో 511 రోజులు ఒకే థియేటర్‌లో ప్రదర్శింపబడ్డ చిత్రంగా రికార్డుల కెక్కింది. ఈచిత్రం విడుదల య్యాక చాలా మంది శాస్త్రీయ సంగీతం పట్ల ఆసక్తి చూపారు. అంతేకాదు డ్యాన్స్ క్లాసులకు కూడ వెళ్లటం విశేషం.. కమల్‌హాసన్ తనకు నచ్చిన చిత్రాల్లో సాగరసంగమం పేరు ముందు వరుసలో ఉం టుందికూడ.. విశ్వనాథ్ దర్శక ప్రతిభ ప్రతిసన్ని వేశంలో కన్పి స్తుంది.. ఇక ఇళయరాజా సంగీతం ఈచిత్రానికి హైలెట్‌గా నిలిచింది. ఈ చిత్రంలోని పాటలు ఇప్పటికీ సంగీత ప్రియులను అలరిస్తూనే ఉంటాయి.. బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ చాలా వైవి ధ్యంగా



కుదిరింది.. అప్పటికే ఎన్నో తమిళ చిత్రాలకు సూపర్‌హిట్ మ్యూజిక్‌ను అందించిన ఇళయరాజాకు తొలిసారి ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ బహుమతి ఇచ్చిన చిత్రమిది.. అలాగే ఎస్పీ బాలసు బ్రహ్మణ్యంకు ఉత్తమ గాయకుడిగా జాతీయ అవార్డు, జంధ్యాల మాటలు, వేటూరి పాలటు, నివాస్ ఫొటోగ్రఫీ, తోట తరణి కళా దర్శకత్వం ఇంకా ఎందరో ప్రతిభావంతుల కలయికే ఈచిత్రాన్ని ఆల్‌టైమ్ క్లాసిక్‌గా రూపుదిద్దింది.. ఈచిత్రం శతదినోత్సవానికి హిందీ అగ్రనటులు రాజ్‌కపూర్, సునీల్‌దత్, రాజేంద్రకుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈచిత్రంలో గురించి ఎంతో గొప్పగా విశ్లేషించారు.. కమల్‌హాసన్ నూతిమీద డ్యాన్స్ చేసి 'తకిట తదిమి' పాట జయప్రదతో కలిసి చేసిన 'నాద వినోదము' క్లైమాక్స్ లో వచ్చే వేదం అణువణువున..పాటల్లో కమలహాసన్ చేసిన క్లాసికల్ డ్యాన్సులు ఇప్పటికీ మనకి ఓ కొత్త అనుభతినిస్తాయి.. అలాగే మౌనమేనలోయి... పాటలో జయప్రద చూపిన హావభావాలు, శరత్‌బాబు, ఎస్పీ శైలజ నటన, ఈచిత్రానికి ప్రత్యేకతగా నిలిచాయి.. సిరిసిరి మువ్వ, శంకరా భరణం తర్వాత ఏడిద నాగేశ్వరరావు నిర్మించిన మరో కళాత్మక దృశ్యకావ్యమిది.. కళకు అంతం లేదు అనే భావన కల్గేందుకే ఈచిత్రం చివరల్లో 'నో ఎండ్ ఫర్ ఎనీ ఆర్ట్ ' అని చెప్పటం కూడ జరిగిందనే విషయం తెలిసిందే.



# జిమ్‌లో సామ్ కసరత్తు...

టాలీవుడ్ స్టార్ భామ సమంత రూత్‌ప్రభు.. తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టి దాదాపు దశాబ్ద కాలం పూర్తయింది.. ఇప్పటికీ వరుస ఆఫర్లతో దూసుకుపోతోంది. తాజాగా ఆమె యశోధ చిత్రంతో ప్రేక్షకులముందుకు వచ్చింది.. ఇదిలా ఉంటే, ఆందం విషయంలో ఈ భామ చాలా జాగ్రత్త లు తీసుకుంటున్నా, ఫిట్నెస్ విష యంలో మరింత శ్రద్ధ చూపుతోందని తెలుస్తోంది.. షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా వ్యాయామాన్ని మాత్రం ఏ రోజుకూడ పక్కన పెట్టలేదట.. జిమ్‌లోకసరత్తులు చేయకుండా అస్సలు ఉండే ప్రసక్తే లేదని తెలుస్తోంది. నిత్యం ఆమె వ్యాయా మానికి సంబంధించి ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో అభిమానులకు షేర్ చేస్తుందనే సంగతి తెలిసిందే. కఠినమైన వ్యాయా మాలు చేస్తూ వస్తోంది. తాజాగా ఇందుకు సంబంధించిన ఫొటో ఒక వైరల్‌గా మారింది.. ఆ ఫొటోలో సమంత మరింతగా కండలు పెంచేసిందని తెలుస్తోంది. జిమ్ ట్రైనర్‌తో పాటు ఆమె ఈ ఫొటోకు ఫోజు ఇచ్చింది. ఆమె కండలు మెలితిప్పి ఫొటోకు ఫోజు ఇచ్చినా సామ్ నవ్వుతూ చాలా క్యూట్‌గా కన్పిస్తోంది.. ఈ ఫొటో అభిమానులను విశేషంగా ఆకట్టుకుం టోంది.. కెరీర్ పరంగా చూస్తే సమంత ప్రస్తుతం ఖుషీ మూవీలోపాల్గొంటూ ఉంది. దీనికి సంబంధించి షెడ్యూల్ టర్కీలో జరుగుతోంది.. అక్కడ షూటింగ్ గ్యాప్‌లో విజయ్‌తోకలిసి లంచ్‌కి వెళ్లిన ఫొటోని కూడ ఆమె షేర్ చేసింది. మరోవైపు సిటాడిల్ ఇండియన్ వర్షెన్ వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.

# ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ 'వెడ్డింగ్ డైరీస్'

కామెడీ ఓరియెంటెడ్ లవ్‌స్టోరీస్ ఎపుడూ కూడ ప్రేక్షకాదరణ పొందుతుంటాయి. ఇలాంటి కథా నేపథ్యం ఉన్న సినిమాలకు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. వినోదంతో ప్రేమ కథను మిళితం చేస్తూ వచ్చిన ఎన్నో సినిమాలు సూపర్‌హిట్‌గా నిలిచాయి.. ఇపుడు అదేబాటలో వెడ్డింగ్ డైరీస్ మరోపూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది.. ఈచిత్రంలో సుందరి ఫేమ్ అర్జున్ అంబటి, బుజ్జి ఇలా రా ఫేమ్ చాందిని తమిళరసన్ జంటగా నటిస్తున్నారు.. రీసెట్ అండ రీస్టార్ట్ అనే డిఫరెంట్ ట్యాగ్‌లైన్‌తో ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. పెళ్లి తర్వాత ప్రేమ తగ్గిపోతుందా? అనే కాన్సెప్ట్ ఆధారంగా ఈ బ్యూటిఫుల్ సినిమాను తెరకెక్కిస్తు న్నారు. ఓవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు సినిమాప్రమోషన్స్ షురూ చేసిన యూనిట్ తాజాగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ప్రేమించుకుని ఒక్కటైన జంట మధ్య భావోద్వేగాలను చూపించే సినిమా ఇది అని తెలుస్తోంది. భార్యభర్తలైన ప్రశాంత్, శృతి మధ్య లవ్, రిలేషన్‌షిప్‌లో అప్ అండ్ డౌన్స్.. చివరకు గొడవలతో వారు విడిపోవాలని నిర్ణయించుకోవటం లాంటి కథలో ట్విస్టులతో ఈసినిమాను రూపొందిస్తున్నారు. విడిపోవాలనుకున్న ఈ జంట తిరిగి తమప్రేమను బలపర్చుకుని వైవాహిక బంధాన్ని ఎలా కొనసాగించారు? ఆభార్యా భర్తల సంఘర్షణల నడుమ ఏం జరిగింది? అనేది ఈసినిమాలో మెయిన్ పాయింట్‌గా ఉంటుంది. ఎంవిఆర్ స్టూడియోస్ పతాకంపై వెంకటరమణ మిద్దె స్వయంగా నిర్మిస్తూ ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం కాబోతు న్నారు. డాక్టర్ మిద్దె విజయవాణి సమర్పిస్తున్నారు. ఈచిత్రంలో చమ్మక్ చంద్ర, జయ లలిత, మేక రామకృష్ణ, రవితేజ పైల తదితరులు నటిస్తున్నారు.. మదీన్ ఎస్కె సంగీతం అందిస్తు న్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



# యాక్షన్ థ్రిల్లర్ అడ్వెంచర్ 'ఇండియానా జోన్స్'



భారతదేశం అంతటా ఉన్న సినీ అభిమానులకు ఇది చాలా సంతోషకరమైన వార్త.. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ అడ్వంచర్ ఇండియానా జోన్స్ అండ్ ది డయల్ ఆఫ్ డెస్టినీ' యుఎస్ మార్కెట్ కంటే ఒక రోజు ముందు భారత సినిమా థియేటర్లలో విడుదల కానుంది.. హారిసన్ ఫోర్డ్ లెజండరీ హీరో ఆర్కియాలజిస్ట్‌గా పెద్ద గ్లోబ్, ట్రోటింగ్, రిప్, రోగింగ్ సినిమాటిక్ అడ్వెంచర్‌కు తిరిగి రావటంతో భారతీయ అభిమానులుపెద్ద స్క్రీన్‌పై జీవితకాలపు థ్రిల్‌ను అనుభవించే మొదటి వ్యక్తుల్లో మీరు ఒకరవుతారని మేకర్స్ పేర్కొన్నారు. హారిసన్ ఫోర్డ్‌తోపాటు ఫోబ్, వాలర్-బ్రిడ్జ్, అంటోనియో హాండెరాస్, జాన్ రైస్, డేవిస్, టోబిజోన్స్, బోయ్డ్ హోల్‌బ్రూక్ , మాడ్స్ మిక్కెల్ సీన్ నటించారు.. జేమ్స్ మ్యాంగోల్డ్ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని కాథ్లాన్ కెన్నెడీ, ఫ్రాంక్ మార్షల్, సైమన్ ఇమాన్యుయేల్ నిర్మించారు.. ఇండియానా జోన్స్ అండ్ ది డయల్ ఆఫ్ డెస్టినీ జూన్29న థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది.

# శ్రీలంకను మట్టికరిపించిన అఫ్ఘాన్



**కొలంబో:** మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌లోభాగంగా హంబన్‌తొట్టయిలో జరుగుతున్న తొలివన్డేలో ఆతిథ్య జట్టు శ్రీలంకపై ఆఫ్ఘనిస్తాన్ విజయం సాధించింది. రషీద్‌ఖాన్‌లాంటి స్టార్‌స్పిన్నర్ లేకపోయినా ఆఫ్ఘన్లు లంకేయులకు భారీ షాక్ ఇచ్చారు. యువ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ 98 బంతుల్లో 98 పరుగులుచేసారు. 11 ఫోర్లు, రెండు సిక్స్‌లతో చెలరేగాడు. వన్‌డౌన్ బ్యాటర్ రహ్మాత్‌షా 55 పరుగులు చేసాడు. తమకంటే పటిష్ఠంగా ఉన్న లంకజట్టును ఆరువికెట్ల తేడాతో ఓడించారు.

## ఆరువికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి

ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్ 1:0 ఆధిక్యంలోకి వెళ్లింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక చరిత్ అసలంక 95 బంతుల్లో 91పరుగులుచేసాడు. 12 ఫోర్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ధనుంజయ డిసిల్వా 59 బంతుల్లో 51 పరుగులు చేసి ఐదుఫోర్లు సాధించాడు. అర్ధసెంచరీలతో రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 268 పరుగులుచేసి ఆలౌట్ అయింది. లంక ఇన్నింగ్స్‌లో పథుమ్ నిస్సంక 38, దుషన్ హేమంత 22 ఓమోస్తరుగా ఆడారు. మిగిలిన బ్యాటర్లంతా విఫలం అయ్యారు. ఆఫ్ఘన్ బౌలర్లలో ఫజల్ హక్ ఫారూకీ, ఫరీద్ అహ్మద్ మాలిక్ చెరో రెండు వికెట్లు, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్‌రెహ్మాన్ నూర్ అహ్మద్ మహ్మద్ నబీ తలా వికెట్ తీసాడు. ఒకమోస్తరు లక్ష్యంతో ఆఫ్ఘనిస్తాన్ తొలినుండే అద్భుతంగా ఆడి మరో 19 బంతులుండగానే విజయతీరాలకు చేరింది. ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ 14 విఫలం అయినా ఇబ్రహీం జద్రాన్, రహ్మాత్‌షా రెండో వికెట్‌కు 146 పరుగులుజోడించి ఆఫ్ఘనిస్తాన్ విజయాన్ని ఖరారుచేసారు. చివరిలో కెప్టెన్ హస్మతుల్లా షాహిది 38 మహ్మద్‌నబీ 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. అంతేకాకుండా ఆఫ్ఘన్‌ను గెలిపించారు. ఐపిఎల్‌లో సిఎస్కేకు ఆడిన మతీష పతిరణ ఈ మ్యాచ్‌లో తేలిపోయాడు. ఈమ్యాచ్‌ద్వారానే అంతర్జాతీయ వన్డేక్రికెట్‌లోకి అడుగిడిన పతిరణ 8.5 ఓవర్లలో 66 పరుగులిచ్చి ఒక వికెట్‌మాత్రమే తీసాడు. లంక బౌలర్లలో కసున్‌రజితరెండు లహీరుకుమార ఒక వికెట్ తీసాడు. పతిరణతోపాటు అరంగేట్రంచేసిన స్పిన్నర్ దుషన్ హేమంత కూడా భారీ పరుగులు ఇచ్చాడు. ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్ 46.5 ఓవర్లలోనే 4 వికెట్లనష్టానికి 269 పరుగులుచేసి విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో ఇదే వేదికపైనాలుగున రెండో వన్డే, జూన్ ఏడున మూడోవన్డే జరుగుతుంది.




## స్పిన్నర్ అశ్విన్‌ను ఊరిస్తున్న రికార్డు

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరో ఐదురోజుల్లో ప్రారంభం కానుండగా టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఒక కీలకమైలురాయికి చేరుకున్నాడు. ఫైనల్‌మ్యాచ్‌లో అశ్విన్‌మూడు వికెట్లు తీస్తే రికార్డుసాధిస్తాడు. టీమిండియా తరపున 700 వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలుస్తాడు. భారత్ తరపున అన్ని ఫార్మాట్లలోకలిపి అనిల్‌కుంబ్లే, హర్భజన్‌సింగ్‌లు మాత్రమే 700 పైచిలుకు వికెట్లుతసారు. టీమిండియా తరపున అనిల్‌కుంబ్లే 956 వికెట్లు తీయగా హర్భజన్‌సింగ్ 711 వికెట్లుతీసి రెండో స్థానంలో ఉన్నాడు. 697 వికెట్లతో రవిచంద్రన్ అశ్విన్‌మూడో స్థానంలోనిలిచాడు. కుంబ్లే కేవలం టెస్టులు, వన్డేలు మాత్రమే ఆడాడు. హర్భజన్, రవిచంద్రన్ అశ్విన్‌లు టెస్టు,వన్డే, టి20 ఫార్మాట్లలో ఈవికెట్లుతీసారు. అశ్విన్ ఇప్పటివరకూ భారత్ జట్టులో 270 మ్యాచ్‌లు ఆడాడు. 350 ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేసి 697 వికెట్లు తీసాడు. ఇప్పటివరకూ మొత్తం 92 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 174 ఇన్నింగ్స్‌లో 23.93 సగటుతో 474 వికెట్లుతీసాడు. అయితే ఓవల్ మైదానంఎక్కువగా పేస్‌కు అనుకూలంగా ఉండటంతో అశ్విన్‌కు తుదిజట్టులోఛాన్స్ ఉంటుందా అన్నది చూడాలి.

## యాషెస్‌కంటే టెస్ట్‌ఛాంపియన్ మాకు ముఖ్యం

### స్లెడ్జింగ్ హీరో నాథన్ లైయాన్



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా క్రికెట్‌టీమ్ అంటేనే స్లెడ్జింగ్‌కు మారుపేరుగా చెపుతారు. ప్రతి సిరీస్‌కు ముందు సిరీస్‌లో మ్యాచ్ మధ్యలో మ్యాచ్‌పూర్తయ్యాక కూడా ఆసీస్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడతారని పేరుంది. ప్రత్యర్థి జట్ల ఆటగాళ్ల మానసిక స్థితిని దెబ్బతీసి ఏకాగ్రత కోల్పోయేలాచేయడంలో ఆ జట్టు ఆటగాళ్లు దిట్ట. ఆ జట్టు మాజీలు సైతం ఆసీస్ ఆడబోయే సిరీస్‌లకు ముందు తమదైన శైలిలో కామెంట్లు చేసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టే ప్రయత్నాలుచేస్తారు. మరో ఐదురోజుల్లో భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో భారత శిబిరంపై ఒత్తిడిపెంచేలా ఆ జట్టు ప్రస్తుత ఆటగాళ్లు, మాజీలు కోచింగ్ సిబ్బంది గతంలోనే వ్యాఖ్యలుచేసారు. స్టీవ్‌స్మిత్, ఆసీస్ సహాయకకోచ్ డానియల్ వెటోరీ తదితరులు టీమిండియా తుదిజట్టుపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ సైతం పుజారా విరాట్‌కోహ్లీలతో జాగ్రత్తగా ఉండాలని ఆసీస్ ఆటగాళ్లను హెచ్చరించాడు. ఇదే జాబితాలో ఇపుడు స్పిన్నర్ నాథన్ లైయాన్‌కూడా చేరాడు. ఆసీస్‌సన్నద్ధతపై మాట్లాడిన ఇతడు యాషెస్‌కంటే తమకు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌ఫైనల్ ముఖ్యమని అన్నాడు. ఫైనల్‌ముగిసాకే మేం యాషెస్‌సిరీస్ ఆడతామని, ప్రస్తుతం టెస్టుఛాంపియన్‌షిప్ ముఖ్యమని ఇదే అతిపెద్ద సవాల్ అన్నాడు. మా క్రికెట్‌సీజన్ ఈమ్యాచ్‌నుంచే ప్రారంభం అవుతుందని ఇందుకోసం సిద్ధంగా ఉన్నామని, అన్నాడు. భారత్‌తో జరిగిన గత టెస్టుసిరీస్‌లో ఓడిపోయామని ప్రస్తుతం ఇరుజట్లు నాణ్యమైన ప్లేయర్లతోనే మైదానంలోకి దిగుతున్నాయని ఇది మంచిపోరు అవుతుందన్నాడు. భారత టీమ్‌లో క్లాస్‌ప్లేయర్లున్నారని, మంచి పేస్ దళం కూడా ఉందని, మా జట్టులో కూడా కీలక ప్లేయర్లు ఉన్నారన్నాడు. విజయం సాధించేందుకే మేం యత్నాలుచేస్తామని లైయాన్ అన్నాడు.

## ఎంతకాలం ఈ అవమానం?

### క్రికెట్ ఆస్ట్రేలియాపై వార్నర్ ధ్వజం



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు ముందు ఆస్ట్రేలియా స్టార్‌ఓపెనర్ డేవిడ్ వార్నర్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. క్రికెట్ ఆస్ట్రేలియాపై మరోసారి విరుచుకుపడ్డాడు. తనపట్ల క్రికెట్ ఆస్ట్రేలియా అనుసరిస్తున్న తీరు అవమానకరంగా ఉందని అంతగా క్షమించలేని నేరం ఏంచేసానని ప్రశ్నించాడు. బాల్ ట్యాంపరింగ్ ఉదంతంలో వార్నర్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా రెండేళ్ల నిషేధం విధించి కెప్టెన్సీపై జీవితకాలం నిషేధం విధించింది. బాల్ ట్యాంపరింగ్‌లో వార్నర్‌తోపాటు ఉన్న స్టీవ్‌స్మిత్‌ను మాత్రం క్రికెట్‌ఆస్ట్రేలియా చూసీ చూడనట్లు వదిలేసింది. దాంతో ఆతడు మళ్లీ టీమ్‌వైస్‌కెప్టెన్ అయి ప్యాట్‌కమిన్స్ గైర్హాజరీలో జట్టునుకూడా సారదిగా నడిపించాడు. దీనితో తీవ్ర అసహానానికి గురైన వార్నర్ క్రికెట్ ఆస్ట్రేలియా విధించిన కెప్టెన్సీ బ్యాన్‌పై రివ్యూ పిటిషన్‌ను దాఖలుచేసాడు. ముగ్గురుసభ్యులతోకూడిన ప్యానెల్ కేసును బహిరంగంగా విచారణచేపట్టాలని నిర్ణయించడంతో వర్నార్ ఆపిటిషన్ విత్‌డ్రాచేసాడు. మరిచిపోయే అంశాలను పదేపదే గుర్తుచేసుకోడం తనకు ఇష్టం ఉండదన్నాడు. నావిషయంలో సీఏ తీరు నవ్వులాటగా ఉంది. బోర్డులో ఒక్కరు కూడా పారదర్శకంగా లేరని, ఎవరూ జవాబుదారీగా ఉండకూడదని, ఎవరూ నిర్ణయం తీసుకోకూడదనుకున్నారని సీఏ పాలనలో స్పష్టంగా నాయకత్వ లోపం కనిపించిందని, వదిలేద్దామని అనుకున్న ప్రతిసారీ సీఏ పెద్దలు బయటకు తవ్వుతున్నారని ఆరోపించాడు. ఈవైఖరి నన్ను చికాకుకు గురిచేసాయని,అంతా అగౌరవం,అవమానంగా అనిపించిందన్నాడు. నాబ్యాటింగ్‌సత్తాను దెబ్బతీసిందని, ఆటపై దృష్టిపెట్టలేకపోయానన్నాడు. ఫిబ్రవరిలో మొత్తం డ్రామా ప్రారంభంఅయిందని, ఇప్పటికీ కొనసాగిస్తున్నదని వార్నర్ అసహనం వ్యక్తంచేసాడు.




## టెస్ట్‌ఛాంపియన్ ఫైనల్‌కు కొత్తజెర్సీతో టీమిండియా

**న్యూఢిల్లీ:** టీమిండియా జెర్సీ స్పాన్సర్ మారింది. బైజూస్ కంపెనీ టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఇపుడు గ్లోబల్‌స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్ అడిడాస్ ఆస్థానం భర్తీచేసింది. ఐదేళ్లకాలానికి జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఈ మేకు బిసిసిఐకి రూ.350 కోట్లను అడిడాస్ చెల్లిస్తోంది. టెస్ట్‌మ్యాచ్ జెర్సీలు నీలిరంగు ఫాంట్‌లో కొద్దిగా షేడ్స్‌తో ఉంటాయి. అలాగే వన్డే ఫార్మాట్ జెర్సీ భుజాలపై మూడు తెల్లటిచారలు ఉంటాయి. క్లాసిక్‌బ్లూకలర్‌తో ఈజెర్సీలుంటాయి. ఇక టి20 జెర్సీకి కాలర్‌లేదు. కొద్దిగా డార్క్ బ్లూకలర్‌తో షోల్డర్‌పై అదే తెల్లని చారలతో ఈ జెర్సీ ఉంది. అండర్19నుంచి భారత సీనియర్‌జట్టువరకూ పురుషులు, మహిళాక్రికెటర్లకు అడిడాస్ జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుంది. జెర్సీలను ముంబయిలో ఆవిష్కరించారు. వాంఖడే స్టేడియంలో డ్రోన్లసాయంతో టీమిండియా మూడు పార్మట్లలో ధరించేజెర్సీలను ఎగురవేసారు. ఈ విడియోలు,ఫోటోలు సోషల్‌మీడియాలో చక్కర్లుకొట్టాయి. ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌పోటీల్లో కొత్త జెర్సీతోనే టీమిండియా ఆడుతుంది.

# స్పైస్‌జెట్‌కు హైకోర్టు ఝలక్

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ మాజీ యజమాని, సన్ గ్రూప్‌కు చెందిన కళానిధి మారన్‌కు రూ.380 కోట్లు చెల్లించాలని ఢిల్లీ హైకోర్టు బడ్జెట్ ఎయిర్‌లైన్‌ను ఆదేశించింది. కోర్టు వెలువరించిన తీర్పు అజయ్ సింగ్ నేతృత్వంలోని స్పైస్‌జెట్‌కు పెద్ద ఎదురుదెబ్బని చెప్పాలి. దీంతో పాటు స్పైస్‌జెట్ ఆస్తుల వివరాలను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. అద్దెదారులతో స్పైస్‌జెట్ సమస్యలు కొనసాగుతున్నప్పటికీ, డిసెంబర్ త్రైమాసికంలో ఆదాయం నాలుగు రెట్లు పెరిగి రూ.106.8 కోట్లకు చేరుకుంది. స్పైస్‌జెట్ ప్రస్తుత ప్రమోటర్ అజయ్ సింగ్‌కు, కళానిధి మారన్ కుటుంబానికి మధ్య జరుగుతున్న సుదీర్ఘ కేసులో ఢిల్లీ హైకోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. కళానిధి మారన్, అతని సంస్థ కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు కాంట్రాక్ట్‌గా బకాయిపడిన కన్వర్టిబుల్




వారెంట్‌లు, ప్రాధాన్యత షేర్‌లను జారీచేయడంలో స్పైస్‌జెట్ వైఫల్యం కారణంగా నష్టపోయినట్లు ఆరోపిస్తూ కళానిధి మారన్ 2017లో స్పైస్‌జెట్‌పై దావా వేశారు. అయితే దావా తర్వాత విమానయాన సంస్థ స్పైస్‌జెట్ కళానిధి మారన్, కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు చెల్లించాల్సిన 579.08 కోట్ల రూపాయలు అసలు మొత్తాన్ని చెల్లించింది. అయితే ఈ క్రమంలో చెల్లించాల్సిన వడ్డీ అలాగే మిగిలిపోయింది. అక్టోబరు 2020 నాటికి వడ్డీ బకాయి మొత్తం 242 కోట్ల రూపాయలకు చేరుకుంది. అది కాస్త 2023 ఫిబ్రవరిలో 362 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే ఈ మొత్తాన్ని వెంటనే చెల్లించాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు తాజాగా ఆదేశించింది.

## టాప్‌గేర్‌లో ఈవీ-టూవీలర్ల సేల్స్

**ముంబై, జూన్ 2:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరిగింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్లను వాడ కాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. పలు రాయితీలను కూడా అందించడంతో నెల నెలకు వాటి అమ్మకాలు పెరుగుతున్నాయి. మరో పక్క జూన్ నుంచి వీటి ధరలు పెరగనున్నాయంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో మే నెలలో వీటి అమ్మకాలు బాగా పెరిగాయి. ధరలు పెరగకముందే వాహనాలు కొనేసుకోవాలన్న ఉద్దేశం కస్టమర్లలో ఉండడంతో ముఖ్యంగా టూవీలర్ల అమ్మకాలు జోరందుకున్నాయి. ఈ నేపథ్యంలో మే నెలలో వాటి అమ్మకాలు 57శాతం పెరిగాయి. ఆ ఒక్క నెలలోనే లక్ష ఈ-టూవీలర్లు రిజిస్టర్ అయ్యాయి. జూన్ నెలలో ఎలక్ట్రిక్ టూ వీలర్ల ధరలు 15 నుంచి 20శాతం పెంచాయి. ఏథర్, ఓలా ఎలక్ట్రిక్, ఆంపెర్, టివిఎస్ మోటార్ సహా అన్ని ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు ఈ నెల 1 నుంచే సగటున రూ.15 వేల నుంచి 30వేల వరకు ధరలను పెంచాయి.



ఇన్నాళ్లూ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీదారులకు ఇచ్చిన సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం కోత పెట్టడమే ధరల పెంపునకు కారణమైంది. కేంద్రం ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వెహికిల్స్ (ఫేమ్) 2 పథకంలో ఇపుడు సవరణలు చేసింది. ఈ మార్పులు జూన్ 1 నుంచే అమల్లోకి వచ్చాయి. దాంతో కంపెనీలకు ఇప్పటి వరకూ అందిన రాయితీలు భారీగా తగ్గిపోతుండగా ఆ భారాన్ని ఆయా సంస్థలు వినియోగదారుపైనే మోపనున్నాయి. వేరియంట్‌ను బట్టి టివిఎస్ ఎలక్ట్రిక్ 17-22 వేల రూపాయల మధ్యలో ధరలు పెంచింది.

## అదానీ భారీ డీల్ రద్దు

**ముంబై, జూన్ 2:** చాలా కాలం తర్వాత హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపణల నుంచి అదానీ గ్రూప్ కొంత ఉపశమనం పొందింది. అయితే ఆందోళనలు మాత్రం పూర్తిగా తొలగిపోలేదు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ విభాగమైన అదానీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో మాక్వేరీ ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌కు చెందిన రెండు టోల్ స్ట్రెచ్‌లను వరుసగా రూ.3,110 కోట్లకు కొనుగోలు చేసే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడైంది. దీనికి ముందు 2022 ఆగస్టులో గుజరాత్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ లిమిటెడ్‌ని కొనుగోలు చేయనున్నట్లు అదానీ సంస్థ అప్పట్లో వెల్లడించింది. షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ ప్రకారం




షరతులతో సంతృప్తి చెందని కారణంగా షేర్ కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్లు స్టాక్ ఎక్స్చేంజ్ ఫైలింగ్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ తెలిపింది. హిండెన్‌బర్గ్ నివేదిక వల్ల అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర చుట్టూ ఉన్న ప్రస్తుత అస్థిరత పరిష్కారమయ్యే వరకు కొత్త రోడ్ ప్రాజెక్ట్‌లలో తాజా పెట్టుబడులు పెట్టదని ఫిబ్రవరిలో నివేదిక వెల్లడించిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ ప్రణాళికలో భాగంగానే అదానీ వెనకడుగు వేశారా అని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. చిక్కుల్లో ఉన్న సంస్థ కొత్త ప్రాజెక్టులను తీసుకోవడానికి ముందుగా గంగా ఎక్స్‌ప్రెస్‌తో సహా ఇప్పటికే ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టిపెడుతుందని నివేదిక పేర్కొంది.

## గరిష్టస్థాయికి పాకిస్థాన్ ద్రవ్యోల్బణం

**ఇస్లామాబాద్, జూన్ 2:** ఆర్థిక పతనం అంచుకు చేరుకుని నానా కష్టాలు పడుతున్న పాక్‌లో ఇప్పుడు ద్రవ్యోల్బణం రాకెట్‌లా దూసుకెళుతోంది. మే నెలలో వార్షిక ద్రవ్యోల్బణం ఏకంగా 37.97 శాతానికి ఎగబాకినట్లు అధికారిక డేటా వెల్లడించింది. నిల్వ ఆహారాలు, రవాణా ధరలు మే 2022 కంటే 50శాతానికిపైగా పెరిగాయి. గత 12 నెలల్లో సగటు ద్రవ్యోల్బణం 29.16గా ఉన్నట్లు పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాలు చెబుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల ప్రభావం పేదలు, మధ్యతరగతి కుటుంబాలపై దారుణ ప్రభావం చూపిస్తోందని, వారి ఆదాయం ఆవిరైపోతోందని కరాచీ ఫైనాన్షియర్ మొహమ్మద్ సోహైల్ తెలిపారు. పాకిస్థాన్‌లో యేళ్ల తరబడి జరిగిన ఆర్థిక దుర్వినియోగం ఆ దేశాన్ని ప్రమాదపుటంచుల్లోకి తీసుకెళ్లింది. దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభం దీనికి మరింత ఆజ్యం పోసింది. ప్రతిపక్ష నేత, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను గత నెలలో అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర హింసకు దారితీసింది. కొన్ని రోజుల పాటు మొబైల్ ఇంటర్నెట్‌ను బ్లాక్ చేశారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)తో ఒప్పందం చేసుకున్న 6.5 బిలియన్ డాలర్ల రుణం నెలల తరబడి నిలిచి



పోయింది. మరోవైపు పాకిస్థాన్ విదేశీ మారక నిల్వలు 4.2 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. ఈ సొమ్ము నెల రోజుల దిగుమతులకు కూడా సరిపోదు. ఈ నేపథ్యంలో ఈ సంక్షోభం నుంచి బయటపడే మార్గం తెలియక పాక్ ప్రభుత్వమే కాదు ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. ప్రధాన మంత్రి షెబాజ్ షరీఫ్ ప్రభుత్వం వచ్చే వారం వార్షిక బడ్జెట్ సమర్పించనున్న నేపథ్యంలో జూన్30తో ముగిసే యేడాదికి ఇప్పటికే దాని వృద్ధి అంచనాలను ఐదు శాతం నుంచి 0.3శాతానికి తగ్గించింది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలకు మధ్య మధ్యలో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. చివరికి



సెన్సెక్స్ 118.57 పాయింట్లు పెరిగి 62,547.11 వద్ద నిలవగా, నిఫ్టీ 46.35 పాయింట్లు పెరిగి 18,534.10 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, టిసిఎస్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. తాష్కెంట్, నైరోబీ సహా ఆఫ్రికా, సెంట్రల్ ఏషియాలోని ఆరు కొత్త ప్రాంతాలకు నేరుగా విమానాలను నడపనున్నట్లు ఇండిగో తెలిపింది. ఈ యేడాదిలోనే సేవలు ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది. కంపెనీ షేరు 1.50శాతం పెరిగి రూ.2,379 వద్ద నిలిచింది. హోం రెంటల్ ప్లాట్‌ఫాం నెస్ట్‌అవేను రూ.90 కోట్లకు ఆరమ్ ప్రాప్‌టెక్ పూర్తిగా కొనుగోలు చేయనుంది. శుక్రవారం ఆరమ్ ప్రాప్‌టెక్ షేరు విలువ 7.91శాతం పెరిగి 126.80 రూపాయల వద్ద నిలిచింది.

## హెచ్‌సిఎల్ టెక్‌లో వేతనాల కుదింపు

**ముంబై, జూన్ 2:** ప్రముఖ ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో ఉద్యోగులకు షాక్ తగిలింది. ఉద్యోగులకు యేటా వేతనాలు పెంచడం ఒక ఆనవాయితీ. కానీ ఇక్కడ దీనికి విరుద్ధంగా ఈ యేడాది కొందరు ఉద్యోగులకు సంస్థ వేతనాలు తగ్గించనుంది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో హెచ్‌సిఎల్ టెక్ లాభం 11శాతం పెరగడం విశేషం. కంపెనీ ఆశించిన మేర లాభాలు రాకపోవడమా లేక మరొక కారణామో కానీ వేరియబుల్ పే తగ్గించాలని నిర్ణయించింది. అయినప్పటికీ, సంస్థ నిర్ణయాన్ని సమర్థించే వారు కూడా లేకపోలేదు. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో చాలా టెక్నాలజీ సంస్థలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కానీ హెచ్‌సిఎల్ టెక్నాల.ఈ ఉద్యోగులను తొలగించకుండా, వేతన సవరణతోనే సరిపెడుతోంది. ఇందుకు సంబంధించి సంస్థ నుంచి ఉద్యోగులకు మెయిల్ అందింది. ఎంగేజ్‌మెంట్ ఫర్ ఫార్మెన్స్ బోనస్ (ఇపిబి)ను బెంచ్‌పై ఉన్న ఉద్యోగులకు ఇవ్వడం లేదని తెలిపింది. కరోనా సంక్షోభ సమయంలో అర్హులైన ఉద్యోగులకు 100 శాతం ఇపిబిని చెల్లించామని, కరోనా వైరస్ సమసి పోవడంతో ఈ విధానంలో మార్పులు చేసినట్లు సంస్థ స్పష్టం చేసింది. దీంతో కొందరు ఉద్యోగులకు వేతనాలు తగ్గనున్నాయి.



## వాటాదారులకు ఇన్ఫోసిస్ డివిడెండ్

**ముంబై, జూన్ 2:** మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాలను వెలువరించిన ఇన్ఫోసిస్ తన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.17.50 ఫైనల్ డివిడెండ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం అర్హత కలిగిన వాటాదారులకు కంపెనీ బోర్డు జూన్ 2, 2023న రికార్డు డేట్‌గా నిర్ణయించింది. షేర్ హోల్డర్ల ఖాతాల్లో జులై 3, 2023న డివిడెండ్ జమ అవుతుంది. కంపెనీ తీసుకున్న తాజా నిర్ణయం బ్రిటన్ ప్రధాని భార్యగా ఉన్న అక్షతా మూర్తికి భారీ మొత్తాన్ని అందించనుంది. రికార్డు తేదీలో కంపెనీ షేర్లను కలిగి ఉన్నవారు లిస్టెడ్ ఎంటిటి ప్రకటించిన డివిడెండ్ చెల్లింపుకు అర్హులు. అందువల్ల కంపెనీలో 1.07 శాతం వాటాలను కలిగి ఉన్న అక్షతా మూర్తి వద్ద 3,89,57,096 ఇన్ఫోసిస్ షేర్లు ఉన్నాయి. ఇవి ఆమెకు దాదాపు రూ.68,17,49,180 లేదా రూ.68కోట్లను డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. 2023లో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు రూ.34 డివిడెండ్ చెల్లించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.